ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

3-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 334, పేజీలు : 12 వెల : 6.50


12న యువశక్తి బహిరంగసభ: పవన్ 6లో

కెసిఆర్ పార్టీ ఆంధ్రలోకి వస్తే అభాసుపాలు: పేర్ని నాని 7లో



# పెద్ద నోట్ల రద్దుపై సుప్రీం వి'భిన్న' తీర్పు

## సబబే.. కాదు!

### బెంచిలోని నలుగురు జడ్జిలు సమర్థించగా, సరికాదన్న ఒక్కరు



### నిర్ణయంలో చట్టపరమైన, రాజ్యాంగ పరమైన లోపాల్లేవు: ధర్మాసనం

### ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ దాఖలైన 58 పిటిషన్లు

### గెజిట్ నోటిఫికేషన్‌తో నోట్ల రద్దు న్యాయం కాదన్న జస్టిస్ నాగరత్న

**న్యూఢిల్లీ, జనవరి 2:** 2016 నవంబరు 8న పెద్దనోట్లను రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ నిర్ణయం చెల్లుతుందని ఐదుగురుసభ్యుల సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సోమవారం ప్రకటించింది. ఇక ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలో నలుగురు న్యాయమూర్తులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తే బెంచ్‌పై ఏకైక మహిళా న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న విభేదించారు. డీమోనిటైజేషన్ నిర్ణయంలో ఎలాంటి చట్టపరమైన, రాజ్యాంగ పరమైన లోపాలు లేవని ధర్మాసనం పేర్కొంది. కాకపోతే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లు మార్పిడి చేసుకునేందుకు కల్పించిన 53 రోజుల విండో సహేతుకంగా లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. 1978 డీమోనిటైజేషన్ సమయంలో రద్దు చేసిన నోట్ల మార్పిడికి 3 రోజుల సమయం ఇచ్చిన, దాన్ని మరో 5 ≫2

# ప్రత్యామ్నాయ స్థలాల్లో ఇళ్లు

### కోర్టు వివాదాలతో ఇళ్ల నిర్మాణం జరగని వారికోసం చర్యలు

### గృహ నిర్మాణానికి రూ.6,543 కోట్లు

### నాణ్యతపై ల్యాబ్‌లలో పరీక్షలు

### సమీక్ష జరిపిన సిఎం జగన్



**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కోర్టు వివిధ వలన నిలిచి పోయిన నిర్మాణం ఆగిన ఇళ్ళకు తక్షణం ప్రతా ్యమ్నయాలను వెంటనే చూడాలని ఏపీ సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.ఆ ప్రాంతాల్లో ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.రాష్ట్రంలో ఇప్పటి వరకు నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో టిడ్కో ఇళ్ళు కాకుండా గృహనిర్మాణం కోసం రూ.6,543కోట్లు వ్యయం చేసినట్లు ఆయన అధికారుల నివేదికను అనుసరించి వెల్లడించారు.జగనన్న ఇళ్ళకు కీలకంగా విద్యుత్తు,మంచినీటి సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ కచ్చితంగా అందుబాటులో ఉండాలన్నారు.ఈ మూడు సదుపాయాలతో పాటు గృహాలను నిర్మించే ఆవాసిత ప్రాంతాల్లో ఒక ఊర్లో ఉండే అన్ని సదుపాయాలుం డాలన్నారు. గృహ నిర్మాణ శాఖపై సీఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.టిడ్కో ఇళ్ళ నిర్మాణం గురించి ఆయన అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో జగనన్న ఇళ్ళ నిర్మాణం మరింత వేగవంతగా, మంచి నాణ్యతతో జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇళ్ళ నిర్మాణ సందర్భంలో లబ్ది దారులతో అధికారులు అందుబాటులో ఉంటూ గృహం నిర్దిష్ట దశకు రాగానే విద్యుత్తును అందివ్వాలన్నారు.మనం ఇస్తామన్న నిర్దిష్ట వ్యవధిలో లబ్దిదారులకు ఇళ్ళను అందించాలన్నారు.ఇళ్ళులేని వారందరికి ఇళ్ళు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో మనం అనుకున్నట్లుగానే మొదటి ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణను నిర్వహించాలన్నారు.లేఅవుట్లల్లో పర్యటన సందర్భంగా వెళ్ళిన అధికారులు ఇళ్ళ నిర్మాణంపై ప్రగతిని సమీక్షించాలన్నారు.ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని సీఎం జగన్ అభిప్రాయపడ్డారు.ఇళ్ళ నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేస్తేనే లబ్దిదారులకు మనమీద నమ్మకం కలుగుతుందన్నారు.ప్రతి ఇంటికి మంచి నీటి సదుపాయం,విద్యుత్తు.మురుగునీటి పారుదల అనుకూలత ఉండాలన్నారు.ఆప్షన్-3ని ఎంపిక చేసుకున్న లబ్దిదారులు ఇళ్ళ నిర్మాణంపై దృష్టి పెట్టాలన్నారు. వారికి లేఅవుట్లు వారిగా ప్రాధాన్యత పరంగా పనులు గుర్తించి. అనుకున్న సమయానికి ఆ పని పూర్తయ్యేలా చూడాలన్నారు. దీని వల్ల ఇళ్ళ నిర్మాణంలో చెప్పుకోగదగ్గ ప్రగతి కనిపిస్తోందన్నారు.ఇళ్ళ నిర్మాణం నాణ్యతలో ఎలాంటి రాజీవద్దు అన్నారు.ప్రతి దశలోను నాణ్యతా నిర్దారణ పరీక్షలు జరగాలన్నారు. ఇళ్ళ నిర్మాణంలో క్వాలిటీని నిరంతరం పాటించడానికి ఎస్ఎస్‌పీలను అందుబాటులో ఉంచాలన్నారు.గ్రామ సచివాలయాల్లో ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్ సేవలను విస్తృతంగా వాడుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణంలో క్వాలిటీ ప్రమాణాలు పాటించే విషయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. ఇళ్ళు పూర్తయ్యే సరికి మూడు రకాల మౌలిక సదుపాయాలు ఉండాలన్నారు. విద్యుత్తు, మంచినీరు, డ్రైనేజీ సదుపాయాలు తప్పని సరిగా ఉండాలన్నారు.మిగిలిన మౌలిక సదుపాయాలను వృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఈ పనులకు సంబంధించి ఇప్పటికే డీపీఆర్‌ల సిద్ధం అయ్యాయని సమావేశంల అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళు అప్పగిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.ఇప్పటికే 40,576 మంది లబ్దిదారులకు టిడ్కో ఇళ్ళను అప్పగించినట్లు వివరించారు.వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్ళను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు. మొదటి విడుతలో ఇళ్ళను అందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు.పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్ళను అందించాలని,రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి.అవకతవకలకు తావు లేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ళ నిర్వహణ బాగుండాలన్నారు.టిడ్కో ఇళ్ళను పట్టించుకోకపోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు. అందువలన ఏ రకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు.అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లా డుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లేఅవు ట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్తమవుతు న్నట్లు వివరించారు.విశాఖలో ఇచ్చిన 1.24లక్షలఇళ్ళ నిర్మాణం ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు ≫2

## ఎయిర్‌పోర్టుల్లో నిలిచిన కార్గో సేవలు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖ, రాజమహేంద్రవరం సహా దేశంలోని 20 విమా నాశ్రయాల్లో సరకురవాణా సేవలు జనవరి1 నుంచి నిలిచిపోయాయి. అనుమతులను పునరుద్ధరించుకోవాలంటూ బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ ఆరునెలలు కిందట సూచించినప్పటికీ సంబంధిత అధికారులు తగిన రీతిలో స్పందించలేదు. దీంతో బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సరకు రవాణా సేవలను ఆపేస్తున్నట్లు ప్రకటించింది.దీంతోసరకురవాణాకు తీవ్ర విఘాతం ≫2

# బిఆర్‌ఎస్‌లోకి మరికొందరు!



బిఆర్‌ఎస్‌లోకి రావెల కిశోర్‌బాబును ఆహ్వానిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

### రైతులకు ఉచిత విద్యుత్, దేశమంతా దళితబంధు

### అధికారంలోకి వస్తే రెండేళ్లలో వెలుగు, జిలుగుల భారత్

### విశాఖ ఉక్కును కేంద్రం అమ్మితే బిఆర్‌ఎస్ తిరిగి తీసుకొస్తుంది

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి2:** బిఆర్‌ఎస్ అంటే తమాషా కోసమో,దేశంలో ఒక మూల కోసమో,ఒక రాష్ట్రం కోసమో కాదని, బిఆర్‌ఎస్ ఈజ్ ఫర్ ఇండియా అని ఆ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. కచ్చితంగా లక్ష కి.మీ. ప్రయాణమైనా తొలి అడుగుతోనే ప్రారంభమవుతుందని, లక్ష్య శుద్ధి,సంకల్ప శుద్ధి ఉంటే సాధించలేనిదంటూ ఏమీ ఉండదని పేర్కొన్నారు. ప్రపంచంలో మానవ జీవితంలో అనేక పర్యాలయాఉ ఆ ఆవిషయాలు రుజువయ్యాయని వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఏపికి చెందిన మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు,మాజీ ఐఎఎస్ తోట చంద్రశేఖర్, మాజీ ఐఆర్‌ఎస్ చింతల పార్థసారథితో పాటు పలువురు బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా సిఎం కెసిఆర్ ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపిపై తీవ్రమైన విమర్శలు సంధించారు. ఇదే సమయంలో ఏపీ రాజకీయాలపై ప్రస్తావన చేశారు. మీది ప్రైవేటైజేషన్ విధానమైతే, మాది నేషనలైజేషన్ విధానమని అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తే తాము అధికారంలోకి వచ్చాక మళ్లీ నేషనలైజ్ చేసి ప్రజలకు అందిస్తామన్నారు. బిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రెండేళ్లలో 24గంటల విద్యుత్‌ను ఇచ్చి వెలుగు జిలుగుల భారత్ చేస్తామన్నారు. దేశమంతా రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, బిఆర్‌ఎస్ అధికార మిస్తే దేశ మంతా దళిత బంధు అమలు చేస్తామని పేర్కొన్నారు,, దేశం మొత్తం రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం అసాధ్యమేమీ కాదని, 1.45లక్షల కోట్లతో దేశమంతా రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొచ్చని తెలిపారు.దేశంలో ఏటా 25లక్షల మందిక చొప్పున దళితబంధు ఇస్తామని, దేశంలో ఉన్న ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ≫7



తోట చంద్రశేఖర్‌ను బిఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

## బిఆర్‌ఎస్ ఎపి సారథి తోట చంద్రశేఖర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి2:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిఆర్‌ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్‌ను నియమిస్తూ బిఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటన చేశారు. రావెల కిశోర్ జాతీయ స్థాయిలో పని చేయాల్సిన వ్యక్తి అని తెలిపారు. పార్థసారథి సేవలు కూడా ఉపయోగించుకుంటామని తెలిపారు. బిఆర్‌ఎస్ విస్తరణ కోసం మంచి వజ్రాలు దొరికాయని భావిస్తున్నామని, వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంచి పనిని చేసుకుంటున్నామని తెలిపారు. ఏపీలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా బిఆర్‌ఎస్‌లో చేరేందుకు ≫2



## వైకుంఠ ఏకాదశి వేళ....

# స్వర్ణరథంపై శ్రీనివాసుడు

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి సోమవారం ఉదయం బంగారురథంపై ఉభయదేవేరులతో కలసి ఊరేగారు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువే శ్రీనివాసుడుగా తిరుమలకొండపై ఆవిర్భవించాడనే పురాణాల కథనంతో స్వర్ణాభూషితఅలంకృతుడై ధగధగమె రిసే ఆభరణాలతో ఉదయం వేళ బంగారురథంపై భక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు భక్తుల గోవిందనామస్మరణల నడుమ స్వర్ణమయమైన రథం ఆలయం వద్దనుంచి బయలుదేరింది. భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ, పుష్ప, పలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన రథమెక్కి విహరించాడు.దారుకుడు ఆయన సారథి. ఈ రథంమీద పయమినిస్తూన్న శ్రీమలయప్ప స్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు.

స్వర్ణరథాన్ని మహిళాభక్తులు లాగారు. ఈ స్వర్ణరథంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్ స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇన్‌ఛార్జి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డుసభ్యులు,ఇన్‌ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం, జెఇఓ సదాభార్గవి, సివిఎస్‌ఓ నరసింహకిశోర్, మహిళాభక్తులు పాల్గొన్నారు. నేటి ఉదయం వైకుంఠద్వాదశి పర్వదినాన స్వామివారి పుష్కరిణిలో చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు.



## జోగయ్య దీక్ష విరమణ

### పవన్ అభ్యర్థనను ఆమోదించిన జోగయ్య


**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు రిజర్వేషన్లు సాదన కోసం దీక్షకు దిగిన మాజీ మంత్రి చేగోండి హరిరామ జోగయ్యకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఫోన్ చేసారు.ఆయన పక్కనే ఉన్న వైద్యులకు హరిరామ జోగయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.కాపు రిజర్వేషన్ల కోసం 85 ళ్ళ వయస్సులో జోగయ్య దీక్ష చేస్తున్నారని,ఆయన ఆమరణ దీక్షపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ ≫2

# రాష్ట్రమంతా 'ముక్కోటి' సందడి

**విజయవాడ, జనవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్వామివారిని దర్శించుకోవడానికి తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు బారులు తీరారు.వేకువ జామునే శ్రీమన్నారాయున్ని ఉత్తరద్వార దర్శనం చేసుకోవడానికి భక్తులు తహ,తహలాడారు.ఆ వివిధ రూపాల్లో శేషశయున్ని సందర్శించి ఆధ్యాత్మికంగా తన్మయం చెందారు.అనంతానంత అలౌకికాను భూతిని పొందారు.ఇహలోకంలో ఇంతకన్నా గొప్ప భాగ్యమేముంటుందంటూ మురిసిపోయారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పలు దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దీంతో భక్తులు వైష్ణవాలయాలకు పోటెత్తారు. వేకువ జామునుంచే ఆలయాల వద్ద భారీగా వరుసలు కట్టారు.ఎక్కడెక్కడో కొండలపైన,చాటున వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి. శ్రీనరసింహ స్వామిని భక్తులు సందర్శించుకున్నారు,ఎక్కడ ఏ రూపంలో నారాయణుడు అవతరించాడో,అక్కడ భక్తులు స్వామి అనుగ్రహం కోసం ఎదురుతెన్నులు కాచారు.ఆ ఆలయాల్లో స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం నిమిత్తం వేంచేయింపచేయించిన తరువాత ఆయనను దర్శించుకున్నారు.కృష్ణా జిల్లాల్లోని తిరుమలగిరి,వేద్రాద్రి,మంటాడ, విజయవాడ లబ్బీపేట, నందిగామ, పల్లగిరి, గుడివాడ, జగ్గయ్యపేటలో శ్రీవెంకటేశ్వరుని ఆలయాలు,చన్నకేశవ స్వామి ఆలయాల్లో భక్త జనసందోహంతో కలకలలాడాయి. గుంటూరు జిల్లాల్లోని చన్నకేశవస్వామి ఆలయాలు, సీతానగరం, మంగళగిరి ప్రాంతా ≫2



ఏకాదశి పర్వదినాన స్వామివారి ఉత్తరద్వార దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం



## ఎపిలో బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే

# పోలవరం పూర్తిచేస్తాం

### తిరుమలలో సంచలనవ్యాఖ్యలు చేసిన తెలంగాణ మంత్రి మల్లారెడ్డి



**తిరుమల, జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించలేదని, పోలవరం పూర్తికాలేదని అయితే ఆంధ్రలో బిఆర్‌ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణలో కాళేశ్వరం తరహాలో పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని తెలంగాణ మంత్రి మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్‌ఎస్ పార్టీకి దేశవ్యాప్తంగా మంచిస్పందనలభిస్తోందన్నారు. ఎనిమిది సంవత్సరాల కాలంలో తెలంగాణలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు బిఆర్‌ఎస్‌పార్టీని ఆదరిస్తున్నారని, 2024లో ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్‌ఎస్ నుంచి 175నియోజకవర్గాలలో పోటీ చేయడం ఖాయమన్నారు. అంతేగాక విజయం సాధించడం కూడా ఖాయమనే నమ్మకాన్ని వ్యక్తంచేశారు మంత్రి మల్లారెడ్డి. ఆంధ్రప్రదేశ్‌లో బిఆర్‌ఎస్ విస్తరణపై బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ గురిపెట్టారని, ఇవాళ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు, మాజీమంత్రి రావెల కిశోర్‌బాబుతోబాటు విశ్రాంత ఐఎఎస్ తోట చంద్రశేఖర్ తెలంగాణ భవన్‌లో కెసిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ కండువాలు కప్పుకున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశం ఇప్పటికీ రాజకీయ పార్టీలకు అస్తవ్యస్తంగా ఉందని, అయితే ఏపికి ప్రత్యేకహోదా ఇచ్చేదిలేదని పలు సందర్భాల్లో పార్లమెంట్ వేదికగా కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం స్పష్టంచేసిందన్నారు. అయితే తాము అధికారంలోకి వస్తే ఏపికి ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం పూర్తిచేస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందన్నారు. అయితే పోలవరం ప్రాజెక్టు పూర్తి బిఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని మంత్రి మల్లారెడ్డి తిరుమలలో సోమవారం ఉదయం మీడియాతో సంచలన వ్యాఖ్యలు చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలేశుని వైకుంఠద్వార దర్శనం చేసుకున్న మంత్రి ఆలయం వెలుపల సంచలన వ్యాఖ్యలు చేయడం రాష్ట్రఅధికార, ప్రతిపక్షపార్టీల్లో కలవర పెట్టేలా మారింది.



నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రిని అభినందించిన మంత్రులు బొత్స,రోజా,జోగి,ఆదిమూలపు

# సబబే.. కాదు!

>> రోజులకు పెంచినట్లు పేర్కొంది. నోట్ల రద్దుకు సవాలు చేస్తూ 58 వ్యాజ్యాలు దాఖలు కావడం విశేషం. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదంటూ దీన్ని కొట్టివేయాలని పిటిషనర్లు కోరారు. ఇది జరిగిపోయిన నిర్ణయం కనుక, ఈ విషయంలో స్పష్టమైన ఉపశమనం ఇవ్వలేనప్పుడు కోర్టు ఈ వ్యవహారంపై నిర్ణయం తీసుకోరాదని ప్రభుత్వం వాదించింది. గడియారాన్ని వెనక్కి తిప్పడం లేదా పగలగొట్టిన గుడ్డును తిరిగి పూర్వపు స్థితికి తీసుకురావడంలా ఉందని పేర్కొంది. జస్టిస్ ఎస్ ఏ నజీర్ ఆధ్వర్యంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం డిసెంబరు 7న వాదనలు పూర్తి చేయగా, శీతాకాల సెలవుల విరామం తర్వాత తీర్పు ప్రకటించింది. విమర్శకులు డీమోనిటైజేషన్ పెద్దగా సక్సెస్ కాలేదని పేర్కొంటున్నారు. కానీ ఇది చక్కని నిర్ణయమని, నల్లధనం, ఉగ్రవాదులకు నిధులుఅందడం, నల్లధనం, పన్నుల ఎగవేతను నిరోధించడం ఈ నిర్ణయం వెనుక ప్రధానలక్ష్యాలని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం నల్లధనాన్ని నియంత్రిం చేందుకు ప్రత్యామ్నాయాలను పరిశీలించలేదని కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం పేర్కొన్నారు ఆర్థిక విధానరమైన నిర్ణయాలపై న్యాయవ్యవస్థ సమీక్షను అమలు చేయరాదన్న అభిప్రాయాన్ని ఆర్‌బిఐ తరపు న్యాయవాది కోర్టు ముందు వాదనలు వినిపించారు.

దీనికి కోర్టు స్పందిస్తూ, ఆర్థిక నిర్ణయం అని చెప్పి న్యాయవ్యవస్థ తన చేతులు కట్టుకుని కూర్చోదన్నారు. పార్లమెంటులో ప్లీనరీ బిల్లు ఆమోదించిన తర్వాత చేయాల్సిందిపోయి ఒక గజిట్‌నోటిఫికేషన్‌తో పెద్దనోట్లరద్దును అమలుకు తెచ్చారని జస్టిస్ నాగరత్న పేర్కొ న్నారు. 86శాతం చెలామణిలో ఉన్న కరెన్సీ నోట్లు 500, వెయ్యిరూపాయల నోట్లను రద్దుచేయడం విచక్షణతో కూడినదని భావించడంలేదన్నారు. దీనివల్లనే సామాజిక ఆర్థిక పరంగా కొన్ని వర్గాలకు తీరని విఘాతం కలిగిందని ఆమె వాదించారు. ఇక నలుగురు న్యాయమూర్తులు తరపున జస్టిస్ బిఆర్‌గవాయి తీర్పునుచదివారు. బెంచ్‌పై ఇతర న్యాయ మూర్తులు ఎస్ అబ్దుల్ నజీర్, ఎఎస్ బోపన్న, వి.రామసుబ్రహ్మణి యన్‌లు ఆర్థిక విదివిధానాలపై న్యాయ పరంగా పరిమితమైన సమీక్ష మాత్రమే ఉంటుందని చెప్పారు. నిపుణుల అభిప్రాయాలను కొట్టివేయలేదమని, రికార్డులప్రకారంచూస్తే ఎలాంటి తప్పులు లోపాలు కనిపించడంలేదని, ఆర్‌బిఐని ఆరునెలలముందే సంప్రదించిన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించారని ధర్మాసనం వాదించింది. ఆర్‌బిఐ చట్టంప్రకారం ప్రభుత్వానికి అన్ని సిరీస్‌ల నోట్లు రద్దుచేసే అధికారాలుం టాయని, కేవలం ఒక్కసిరీస్‌ను రద్దుచేసేందుకు మాత్రమే కాదని బెంచ్ వెల్లడించింది. అయితే ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ విడుదలచేసిన తర్వాత మాత్రమే 2016లో పెద్దనోట్లరద్దుచేసిందన్నారు. ఆర్థిక విధివిధానాల్లో కోర్టు పరిధి పరిమితమే అయినప్పటికీ ఈ విధానం సవ్యదిశలో వెళుతుందా లేదా అనేది పరిశీలించే బాధ్యత న్యాయవ్యవస్థదేనని జస్టిస్ నాగరత్న అన్నారు. ప్రభుత్వనుంచి కాకుండా ఆర్‌బిఐ సెంట్రల్‌బోర్డునుంచి ఈ పెద్దనోట్ల రద్దువిధానం అమలుకావాలని ఆమె సూచించారు. పార్లమెంటులో బిల్లు ఆమోదం లేకుండానోట్ల రద్దు ఎలా చేస్తారని, పార్లమెంటు అంంటేనే ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమని జస్టిస్ నాగరత్న అన్నారు. పెద్దనోట్లరద్దులో కేంద్ర బ్యాంకు స్వతంత్ర విధానంతో లేదని ఆమె పేర్కొన్నారు. 86శాతం చెలామణిలో ఉన్న నోట్లను రద్దుచేయడంవల్ల ఆర్థిక సంక్షోభాన్ని తీసుకువచ్చిందని, నోట్ల కొరత తీవ్రంగా ఎదురయింద న్నారు. ఆర్‌బిఐ చట్టం కూడా ,చెలామణిలోని అన్నిసిరీస్‌ల నోట్లను రద్దుచేయవచ్చని ఎక్కడా చెప్పలేదన్నారు. అయితే పెద్దనోట్ల రద్దును తాము ప్రశ్నించడంలేదని, అందుకు చేపట్టిన విధానమే లోపభూయిష్టంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# సీఎం కార్యాలయంలో మంత్రుల సందడి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ కార్యాలయంలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది.నిన్న వివిధ కారణాల వలన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపని మంత్రులు ఈ రోజు సీఎం జగన్‌ను కలుసుకుని అభినందనలు తెలిపారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు,మిఠాయిలు, జ్ఞాపికలు అందించారు.మం త్రులు బొత్స సత్యనారాయణ, ఆర్కే రోజా, జోగి రమేష్, ఆదిమూలపు సురేష్‌లు సీఎం జగన్‌ను కలుసుకున్నారు.ఈ నూతన సంవత్సరం మన ప్రభుత్వంపై ఆనే కీలక బాధ్యతలను ఇంపుతుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.పెన్షన్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటుగా,గడప,గడపకు కార్యక్ర మాలను బాధ్యతగా పూర్తి చేయాలన్నారు. విపత్తునేత నిర్లక్ష్యం వలన చోటు చేసుకుంటున్న దురదృష్టకర సంఘటనల్లో బాధితులుగా ఉన్నవారిని మనం రాజకీయాలతీతంగా ఆదుకోవా లన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులతో మానిటరింగ్ చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి,ప్రస్తుతం ముఖ్యమంత్రికి కార్యనిర్వాహ ణాధికారిగా ఉన్న సమీర్‌శర్మ సీఎం జగన్‌ను కలుసుకుని అభినందించారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించారు.

# ప్రత్యామ్నాయ స్థలాల్లో ఇళ్లు

>> సీఎం జగన్‌కు తెలిపారు.అధికారులు త్వరలో నిర్మాణాలను ముందుగా చెప్పినట్లు అధికారులు ప్రారంభించి పూర్తి చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.ఆంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అవినీతికి,అవకతవ కలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించిన డేటా భద్ర తపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు,సంస్థలతో మాట్లాడాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సమగ్ర భూసర్వే కోసం ఆత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపా యాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం.అందుబాటులో విద్యా,వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు.జియోట్యాగ్ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 30,691కోట్లను వ్యయమవుతుందన్నారు, ఇందుకు అను గుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు. మొత్తంకాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ(అం డర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను,అంతర్గత దారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారి శుద్ధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని . సీఎం జగన్ అన్నారు.ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు, కాలనీ లంటే ఇళ్ళ సముహరం ఉండటం కాదన్నారు, అవసరాన్ని బట్టి వీటిని ఊళ్లుగా అభివృద్ధి చేయా లన్నారు.ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాల న్నారు. ఇవి మున్ముందు గ్రామాలు,నగరపంచా యతీలుగా అభివృద్ధి చెందే దిశలో ఉన్నాయన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ,విలేజ్ క్లినిక్, బస్‌టేలు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు.మార్కెట్ నిర్మాణం ఉండా ల్నారు.ఈ కాలనీలో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి వివరాల్లో చెత్త,పాడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పుర పాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి వై.శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ఎస్‌సీఎస్ జి.సాయిప్రసాద్,ఇంధనశాఖ ఎస్‌సీఎస్ కె.విజయానంద్, ఏపీ టీడ్కో ఎండీసిహెచ్ శ్రీధర్. సీసీఎల్ఏ కార్యదర్శి ఇంతియాజ్, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ జీ,లక్ష్మిషా, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎండి దీవాన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి అవార్డులు గెలుచుకున్న విద్యుత్తు సంస్థల అధికారులను అభినందిస్తున్న సీఎం జగన్

# జాతీయ స్థాయి అవార్డులు అభినందనీయం: సీఎం జగన్

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విద్యుత్తును సమర్ధవంతంగా వినియోగిస్తున్న ఇంధనశాఖాధికారులను ఏపీ సీఎం వైఎస్ జగన్ అభినందించారు. విద్యుత్తు సమర్ధవినియోగంలో ఇంధన శాఖ మూడు జాతీయ స్థాయి అవార్డులను గెలుచుకుంది.డిల్లీలో తాజాగా జరిగిన 15వ ఎనర్షియా అవార్డుల ప్రధానోత్సవంలో ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలప్‌మెంట్ విషయంలో ఏపీ దేశంలోనే అత్యుత్త_మ రాష్ట్రంగా నిలిచినందుకు పురస్కారాన్ని అందుకుంది.దేశంలోనే అత్యుత్తమ ట్రాన్స్‌మిషన్ యుటిలిటీగా ఏపీ ట్రాన్స్‌కో ఎంపికైంది. న్యూ, రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఉత్తమ పునరుత్పాదక అవార్డును గెలుచుకుంది.ఈ మూడు అవార్డులను ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ బి.శ్రీధర్, ఎన్ఆర్ఈడీసీఏపీ వీసీ,ఎండీ ఎస్.రమణారెడ్డి, ట్రాన్స్‌కో జెఎండీ(హెచ్ఆర్‌డి), ఐ,పృధ్వితే, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పద్మాజనార్దన్ రెడ్డి తదితరులు సీఎం జగన్ చూపించారు.ఈ సందర్భంగా అధికారుల అసాధారణ ప్రతిభకు అవార్డులు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,ఏపీ ట్రాన్స్‌కో జేఎ ండీ విజిలెన్స్ బి.మల్లారెడ్డి ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎయిర్‌పోర్టుల్లో నిలిచిన కార్గో సేవలు

>> కలుగుతోంది. విశాఖ,విజయవాడల్లోని ఆస్పత్రులకు వచ్చే అత్యవసర మందులు ఆగిపోయి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.తక్షణం కార్గోసేవలు పునరుద్ధరణ చేయాలని ఆయా ఫార్మసీ విభాగాలు అడుగుతున్నాయి.క్యాన్సర్ తదితర వ్యాధులకు కార్గో ద్వారా మందులు వస్తుంటాయి.ఈ పరిస్థితులు దృష్ట్యా బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ సరకు రవాణా సేవలను కొనసాగింపచేయాలని కోరుతున్నారు.

# బిఆర్‌ఎస్ ఎపి సారధి తోట చంద్రశేఖర్

>> సిద్దంగా ఉన్నారని కెసిఆర్ తెలిపారు. వీరి చేరికల సందర్భంగా సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో ప్రసంగించారు. తోట చంద్రశేఖర్ వారి కర్తవ్య నిర్వహణలో పూర్తిగా విజయం సాధించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. వారు విజయం సాధిస్తారని, నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉందని తెలిపారు. సంక్రాంతి మరునాడు నుంచి తట్టుకోలేనంత ఒత్తిడి వస్తుందని,వండర్‌ఫుల్‌గా మనం పురోగమించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆశ్చర్యపరిచే చేరికలు త్వరలోనే ఉంటాయని, ఆదివారంనాడు చాలా సేపు మాట్లాడి ఒక పంథా వేసుకున్నామని, ఆ దిశగా పురోగమించేందుకు జాతీయ స్థాయిలో రావెల కిశోర్ పనిచేస్తారని తెలిపారు. చాలా గొప్పవారు కూడా ఫోన్లు చేశారని, ఏపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఫోన్లు చేస్తున్నారని, మీరు సిట్టింగ్ కదా అని అడిగితే మేం ఫిట్టింగ్ లేమని చెబుతున్నారని పేర్కొన్నారు. ఏపీలో పార్టీ బరువు,బాధ్యత చంద్రశేఖర్‌పై ఉంటుందని, వారికి పరిపాలన అనుభవం ఉందని, అవకాశం కలిగిందన్నారు. ఇక తడాఖా చూపించడమే తరువాయి అని కెసిఆర్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**3-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ

ద్వాదశి రా.10-40; కృత్తిక సా.05-49

శేష వర్జ్యం ఉ.07-00

రా.కా. మ.3-00 ల 4-30 వ

యమగండం ఉ.9-00 ల 10-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

రా.10-48 - 11-36

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:02/01/23

| DAY - SINGAM SERIES Dr No:168 | DAY - KUIL SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 372633 | 1st Prize Rs.100000/- 829250 |
| 2nd Prize Rs.7000/- 45170 | 2nd Prize Rs.7000/- 41395 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00111 04339 20110 25650 43376 | 10749 34572 37057 43543 43905 |
| 43378 43917 52650 66927 90321 | 44709 46534 62778 79574 84654 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1425 1525 1536 2078 4085 7148 7471 | 0582 1728 3752 4842 5487 5859 6987 |
| 7594 7793 8930 | 6994 8521 8986 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0437 1954 2221 2895 3814 4329 4552 | 1140 1336 1820 5015 5502 5686 5697 |
| 5269 5665 8866 | 5917 6340 9840 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 2022 3200 4809 6269 7470 9442 | 0013 0975 2352 3290 4684 6674 8634 |
| 0567 2087 3407 5041 6345 7562 9513 | 0046 1065 2414 3319 4791 6737 8746 |
| 0602 2147 3419 5274 6377 7720 9610 | 0063 1078 2605 3385 4811 6844 8866 |
| 0624 2163 3450 5292 6439 7726 9675 | 0174 1271 2683 3387 4874 6947 8874 |
| 0796 2475 3521 5295 6502 7851 9734 | 0283 1276 2746 3455 5115 7279 8910 |
| 1059 2506 3655 5408 6649 7888 9822 | 0290 1473 2789 3531 5213 7307 8925 |
| 1343 2512 3822 5518 6731 8014 9843 | 0291 1474 2796 3554 5453 7340 9067 |
| 1432 2542 3842 5670 6805 8170 9899 | 0363 1796 2850 3982 5700 7452 9456 |
| 1442 2594 3859 5683 6852 8193 9954 | 0445 1829 2880 4067 5835 7579 9546 |
| 1551 2691 3965 5695 7031 8375 9964 | 0535 1897 3004 4070 5903 7682 9748 |
| 1648 2716 3971 5744 7054 8684 | 0614 2018 3026 4205 6008 7735 |
| 1703 2771 4110 5746 7080 9120 | 0817 2143 3069 4320 6049 7853 |
| 1714 2981 4240 5945 7377 9220 | 0871 2230 3070 4499 6461 7879 |
| 1798 3028 4455 6191 7389 9289 | 0921 2278 3114 4537 6566 8088 |
| 1799 3032 4766 6261 7401 9314 | 0936 2291 3276 4583 6629 8347 |

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:02/01/23

| DAY - ROSA SERIES Dr No:168 | DAY - DEER SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.100000/- 281112 | 1st Prize Rs.100000/- 916720 |
| 2nd Prize Rs.7000/- 25000 | 2nd Prize Rs.7000/- 04465 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02237 04846 14216 37716 37911 | 00133 07886 10911 18595 29938 |
| 39708 44307 74690 80697 95862 | 36901 46229 71824 83215 87736 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1215 1696 4511 5101 5621 6020 6472 | 0295 0792 0954 2774 3323 7721 7923 |
| 7713 8731 9481 | 8699 9016 9842 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1051 1584 1921 3777 4890 5485 5695 | 1563 2113 3196 3367 3865 4006 5766 |
| 5717 8158 9730 | 6360 7654 8560 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0211 1923 3463 4695 5797 7389 8903 | 0054 1422 2738 4941 6136 7827 8956 |
| 0286 1933 3667 4807 5939 7396 8960 | 0082 1570 2872 4966 6157 7993 9001 |
| 0523 1940 3714 4850 5996 7475 8994 | 0198 1626 3177 5137 6271 8129 9155 |
| 0539 2078 3870 4873 6015 7916 9172 | 0449 1729 3419 5167 6318 8148 9248 |
| 0661 2248 3943 4915 6283 7949 9331 | 0471 1746 3474 5225 6374 8238 9421 |
| 0688 2413 4074 5056 6284 8106 9448 | 0796 1782 3582 5229 6389 8322 9439 |
| 0720 2414 4081 5148 6600 8192 9453 | 0808 1916 3973 5288 6424 8472 9481 |
| 1152 2431 4108 5291 6674 8387 9743 | 0927 1942 4148 5443 6775 8530 9516 |
| 1174 2496 4332 5302 6695 8582 9808 | 0971 1945 4190 5630 6891 8539 9585 |
| 1512 2511 4404 5469 6721 8672 9914 | 0997 2000 4340 5697 6984 8549 9665 |
| 1528 2603 4501 5533 6908 8708 | 1076 2042 4490 5714 7306 8551 |
| 1563 2661 4531 5535 6986 8821 | 1298 2060 4496 5892 7342 8569 |
| 1572 3019 4563 5624 7280 8832 | 1323 2379 4646 5895 7354 8713 |
| 1759 3036 4664 5647 7329 8863 | 1359 2471 4856 6004 7591 8778 |
| 1814 3369 4675 5765 7353 8864 | 1417 2495 4931 6121 7667 8937 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:02/01/23

| DAY - THANGAM SERIES Dr No:168 | DAY - VAIRAM SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.100000/- 156167 | 1st Prize Rs.50000/- 523425 |
| 2nd Prize Rs.7000/- 25343 | 2nd Prize Rs.7000/- 01758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05639 29354 38624 40776 49767 | 13258 14704 17849 18218 22513 |
| 68301 76809 89379 89830 97770 | 37503 55966 66573 77410 97237 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0715 2892 3626 3953 4751 6001 6756 | 2599 3703 4629 4636 6922 7040 8364 |
| 7066 8102 9439 | 8698 9074 9637 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0659 0689 1653 1983 2216 3435 3636 | 0368 0703 3194 5248 6562 6587 7540 |
| 5905 7721 9855 | 7603 9050 9271 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 1763 3061 4762 5921 7274 9255 | 0034 1375 3458 4683 5958 7463 9170 |
| 0213 1989 3200 4764 5974 7530 9358 | 0094 1412 3490 4702 5960 7555 9183 |
| 0495 2063 3462 4851 5975 7552 9368 | 0174 1837 3506 4730 6009 7557 9219 |
| 0571 2131 3468 4915 6030 8036 9406 | 0211 2072 3513 4848 6022 7728 9258 |
| 0744 2187 3603 5152 6114 8213 9429 | 0412 2091 3540 4925 6107 7746 9312 |
| 0767 2198 3638 5173 6224 8242 9535 | 0414 2346 3581 5029 6150 7814 9354 |
| 1123 2315 3641 5228 6229 8294 9576 | 0463 2400 3593 5053 6406 7869 9373 |
| 1156 2440 3671 5398 6358 8312 9589 | 0729 2577 3653 5148 6451 7924 9439 |
| 1158 2480 3690 5447 6536 8402 9639 | 0835 2664 3826 5229 6565 7938 9641 |
| 1185 2517 3943 5498 6587 8668 9752 | 0889 2723 4171 5326 6640 8052 9736 |
| 1340 2567 4245 5563 6619 8815 | 0993 2755 4222 5343 6733 8189 |
| 1392 2579 4268 5576 6654 9177 | 1025 2967 4364 5370 6767 8266 |
| 1622 2623 4597 5656 6723 9178 | 1167 2980 4418 5449 6862 8575 |
| 1644 2844 4609 5708 6982 9228 | 1311 3088 4425 5628 7036 8790 |
| 1749 2851 4659 5804 7259 9229 | 1333 3184 4545 5703 7255 8996 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:02/01/23

| DAY - NALLANERAM SERIES Dr No:168 | DAY - MANI SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 276245 | 1st Prize Rs.50000/- 341985 |
| 2nd Prize Rs.7000/- 38076 | 2nd Prize Rs.7000/- 30327 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21904 33013 51699 59172 59244 | 00480 06609 33808 48226 52017 |
| 59710 60737 64154 65184 84599 | 55331 78011 78618 79380 92458 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1615 1998 2347 2408 2944 4250 4503 | 0412 2028 3387 5362 5470 5948 6056 |
| 5075 8462 8772 | 6305 8054 9082 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1914 3909 4707 7703 8089 8139 8617 | 0209 3501 4006 6668 6930 7792 8052 |
| 9066 9075 9672 | 8587 9716 9814 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1842 3419 4417 5394 7625 9207 | 0100 1896 3717 4478 5824 7178 8912 |
| 0030 1951 3428 4460 5457 7802 9411 | 0142 1915 3809 4499 5940 7380 8949 |
| 0038 2258 3586 4479 5638 7835 9469 | 0457 1950 3923 4512 6113 7402 9138 |
| 0049 2259 3625 4491 5806 7853 9556 | 0788 2365 3977 4660 6157 7562 9419 |
| 0086 2702 3765 4497 5845 7941 9587 | 0856 2408 3985 4778 6311 7642 9441 |
| 0349 2712 3810 4509 6155 8013 9601 | 0885 2410 3986 4893 6477 7770 9470 |
| 0357 2787 3820 4727 6465 8077 9805 | 1082 2597 4013 4920 6485 7771 9481 |
| 0739 2870 3854 4756 6644 8186 9853 | 1126 2768 4040 5090 6515 7876 9514 |
| 0755 2896 4027 4769 6817 8369 9900 | 1400 2791 4188 5118 6682 7931 9591 |
| 0876 2910 4040 4804 7056 8417 9996 | 1414 2854 4201 5190 6685 8024 9908 |
| 0900 2940 4078 4807 7113 8463 | 1690 3046 4316 5203 6757 8370 |
| 0949 3039 4118 4906 7145 8580 | 1706 3125 4392 5236 6809 8396 |
| 0986 3082 4155 4915 7149 8680 | 1722 3166 4415 5322 6864 8817 |
| 1420 3165 4233 5042 7187 8962 | 1725 3270 4458 5347 7058 8823 |
| 1831 3324 4370 5218 7377 9194 | 1763 3397 4461 5563 7069 8873 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:02/01/23

| DAY - KUMARAN SERIES Dr No:168 | DAY - VISHNU SERIES Dr No:168 |
|---|---|
| 1st Prize Rs.50000/- 435707 | 1st Prize Rs.50000/- 665389 |
| 2nd Prize Rs.7000/- 28219 | 2nd Prize Rs.7000/- 53147 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09720 26395 28618 42867 50465 | 11469 12084 22962 26482 43060 |
| 53724 54790 62984 63044 94949 | 50658 56669 64687 81275 93422 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1553 1587 2827 4720 4886 5801 6327 | 0608 0773 3740 4989 5390 5818 6929 |
| 7127 7834 9808 | 7180 7632 8846 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0268 0432 2134 3216 5319 5901 6304 | 0441 1188 1599 1811 2512 4164 5731 |
| 7614 8876 9268 | 5893 8432 8852 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1421 3456 5265 6619 7818 9356 | 0066 1060 2414 3977 5737 7013 8783 |
| 0227 1639 3765 5417 6669 7850 9444 | 0123 1103 2799 4111 5753 7226 8844 |
| 0313 1699 3771 5431 6724 7866 9540 | 0138 1131 2813 4306 5761 7229 8984 |
| 0323 1746 3831 5477 6816 7895 9655 | 0196 1242 2837 4360 5966 7476 9125 |
| 0384 1963 3852 5730 6923 7899 9668 | 0442 1370 2931 4517 5975 7564 9290 |
| 0424 1988 3967 5841 6975 8031 9779 | 0492 1433 2941 4542 6111 7690 9452 |
| 0551 2108 4277 5866 7221 8205 9858 | 0523 1580 3002 4583 6312 7765 9527 |
| 0852 2512 4376 5910 7339 8433 9888 | 0633 1677 3061 4717 6486 8057 9540 |
| 0954 2531 4491 5930 7449 8578 9933 | 0636 1815 3069 4822 6581 8216 9559 |
| 1155 2721 4605 5971 7451 8585 9984 | 0654 1863 3079 4900 6692 8314 9849 |
| 1210 2903 4727 6090 7629 8694 | 0673 1956 3180 5054 6777 8341 |
| 1246 3020 4731 6108 7678 8762 | 0692 1978 3347 5136 6895 8553 |
| 1270 3222 4835 6262 7741 9045 | 0729 2073 3435 5234 6909 8574 |
| 1341 3293 5092 6437 7752 9066 | 0733 2193 3702 5396 6939 8603 |
| 1411 3404 5194 6508 7781 9169 | 0787 2282 3773 5433 6994 8630 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:02/01/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:168 | DAY - LION SERIES Dr No:27 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564218 | 1st Prize Rs.50000/- 952240 |
| 2nd Prize Rs.7000/- 75341 | 2nd Prize Rs.7000/- 17129 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18200 29254 31363 42662 53452 | 17646 28927 39354 41664 52334 |
| 53568 64715 75803 86715 97304 | 63150 63590 74311 85471 96558 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0896 1234 2354 3176 5788 6479 6644 | 0627 1074 2633 3294 3520 5061 6398 |
| 6937 7619 8154 | 7885 8275 8625 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0939 2938 3868 4676 5188 5858 6926 | 2631 4347 4682 4736 4778 5222 5990 |
| 7156 7502 9099 | 5995 6016 8757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1643 3428 5081 6224 7606 9131 | 0353 1520 3342 5271 6836 7970 8987 |
| 0051 2012 3539 5118 6397 7800 9162 | 0453 1541 3393 5481 7007 7977 9110 |
| 0195 2053 3690 5166 6474 7838 9287 | 0714 1647 3418 5698 7029 8017 9115 |
| 0211 2167 3691 5192 6615 8060 9302 | 0719 1699 3803 5848 7108 8174 9391 |
| 0317 2431 3722 5298 6654 8140 9424 | 0744 2216 3942 5887 7151 8210 9528 |
| 0342 2489 3741 5367 6790 8213 9440 | 0778 2289 4115 5931 7174 8256 9570 |
| 0357 2520 3861 5372 6960 8221 9739 | 0823 2481 4276 6092 7241 8334 9580 |
| 0385 2580 3927 5396 7007 8449 9742 | 1135 2490 4358 6302 7308 8510 9766 |
| 0545 2890 4166 5699 7120 8525 9935 | 1163 2579 4373 6333 7422 8556 9953 |
| 0667 3093 4349 5740 7264 8528 9961 | 1272 2637 4389 6342 7458 8663 9954 |
| 0834 3214 4371 5785 7347 8714 | 1291 2882 4421 6441 7482 8673 |
| 1094 3282 4391 5795 7363 8990 | 1367 2908 4512 6675 7549 8765 |
| 1119 3327 4449 5915 7421 9008 | 1389 3023 4693 6682 7561 8836 |
| 1202 3371 4459 6128 7428 9089 | 1398 3028 4856 6731 7756 8884 |
| 1337 3407 4630 6203 7586 9116 | 1471 3122 4925 6766 7874 8892 |

# చిరిగిన చొక్కాతో టిడిపి కేంద్రానికి దెందులూరు మాజీ ఎంఎల్ఎ చింతమనేని

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** దెందులూరు మాజీ ఎంఎల్ఏ చింతమనేని ప్రభాకర్ నాటకీయ పరిణామాల నడుమ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు.తనపై పోలీసులు నిర్దాక్షిణ్యంగా దాడి చేసారని. ఇందుకు భారీ రిటర్న్ గిఫ్ట్ ఉంటుందని హెచ్చరించారు.చింతమనేని పుట్టిన రోజు మంగళవారం జరుగుతుంది. ఈ సందర్భంగా బ్లడ్ శాంపిల్స్ ఇచ్చేందుకు భారీగా తన అనుచరులతో ఏలూరు ఆస్పత్రికి వచ్చారు.అయితే అప్పటికే కాపునేత చేగొండి హరిరామ జోగయ్య ఆ ఆస్పత్రిలోకి చికిత్స నిమిత్తం పోలీసులు చేర్పించారు.చింతమనేని తన అనుచరులతో లోనికి తీసుకుని వెళ్తుండగా పోలీసులు కొద్ది సేపు ఆగాలని కోరారు.అయితే చింతమనేని వారి వాగ్వాదానికి దిగి లోపలకు అనుచరులతో దూసుకుని వెళ్ళేందుకు సిద్ధపడటంతో తోపులాట జరిగింది.దీంతో ఆయన చొకా ్క చిరిగింది.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చింతమనేని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఆయన కొద్ది సేపు పోలీసు స్టేషన్‌కు తరలించారు.అక్కడ కొద్ది సేపు ఉంచి వదిలేసారు.స్టేషన్ నుంచి చింతమనేని విజయవాడ శివారుల్లోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరుకుని మీడియాతో మాట్లాడారు.తనపై దాడికి జగన్‌రెడ్డి కళ్ళలో ఆనంద చూడటానికి పోలీసులు పాల్పడ్డారన్నారు. పోలీసులు గుర్తు పెట్టుకోవాలని వారికి ఇంతకింత బదులిస్తానన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే చింతమనేనికి పట్టిన గతిపడుతుందనే అంశాన్ని ఉదాహారణగా చూపాలని పోలీసులు ప్రయత్నించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి నూకలు చెల్లాయని హెచ్చరించారు.

# జోగయ్య దీక్ష విరమణ

>> చేసారు.ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అందువలన జోగయ్యతో ప్రభుత్వం చర్చలు చేపట్టాలని సూచించారు.అప్పటికి పాలకొల్లులో జోగయ్య దీక్షను పోలీసులు భగ్నం చేసి ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.అయితే జోగయ్య వైద్యులకు సహకరించలేదు.ఆయనకు బలవంతంగా ద్రవాహారం ఇచ్చేందుకు వైద్యులు చేసిన ప్రయత్నాలకు సహకారం లభించలేదు.ఈ పరిణామాల తరువాత పవన్ ఫోన్లో ఇచ్చిన సలహాను అనుసరించి దీక్ష విరమించినట్లు సమాచారం.అయితే ఆయన ఆరోగ్య స్థితి సరిగ్గా లేకపోవడంతో పోలీసుల సమక్షంలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# రాష్ట్రమంతా 'ముక్కోటి' సందడి

>> ల్లోని వైష్ణవాలయాల్లోను,వెంకటేశ్వరస్వామి,చెన్నకేశవస్వామి ఆలయాల్లోను భక్తులు వేకువ జాము నుంచే స్వామివారిని దర్శించుకున్నారు.తిరుమలేశుని తొలిగడప దేవుని కడప ఆలయానికి భక్తులు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజాము నుంచే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. వైకుంఠ ద్వారం వద్ద గరుడ వాహనంపై శ్రీవారు భక్తులను కటాక్షించారు. కోవిడ్ కొత్త వేరియంట్ వస్తుందనే సమాచారం నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ద్వారక తిరుమలలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తర ద్వారం వైపు నుండి లభించిన స్వామి,అమ్మవార్లు ప్రత్యేక పూలంకృత శేషసయనులై భక్తులుకు దర్శనమిచ్చినట్లు తెలియవచ్చింది.ఈ సమాచారాన్ని అనుసరించిస్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భక్తులు భారీగా దర్శించుకుంటున్నారు. క్యాలైన్లన్ని గోవింద నామ స్మరణలతో మారుమోగుతున్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. అర్ధరాత్రి దాటిన తర్వాత అర్చకులు శాస్రోక్తంగా వైకుంఠ ద్వారాన్ని తెరిచియుంచారు. సోమవారం తొలి గంటల నుంచి ప్రముఖుల దర్శనాలు ప్రారంభమయ్యాయి. లభించిన సమాచారాన్ని అనుసరించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే,ఏపీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఆర్కె రోజా,ఉషశ్రీ,మేరుగ నాగార్జున, తెలంగాణా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్, గంగుల కమాలకర్,శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తు జస్టిస్ రవీంద్రబాబు, జస్టిస్ రవినాధ్ తిల్హారి కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి దర్శనం చేసుకున్నారు. 3 వేల మంది ప్రముఖులు వైకుంఠ ద్వార దర్శనానికి హాజరైనట్లు తితిదే చైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు. ఉత్తర ద్వార దర్శనానికి ఉదయం 4 గంటల నుంచి సాధారణ భక్తులకు టోకెన్లు జారీ చేశారు. ముక్కోటి ఏకాదశి నేపథ్యంలో తిరుమలలో స్వర్ణరథోత్సవంతో సహా అనేక సంప్రదాయక ఉత్సవాలు చోటు చేసుకున్నాయి. అన్నవరంలోని సత్యనారాయణస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సత్యనారాయణ స్వామిని ఉత్తరద్వారం దిశగా భక్తులు దర్శించుకుంటున్నారు శేషపానుపుపై సత్యనారాయణస్వాఇ అనంతలక్ష్మి సత్యవతి అమ్మవార్లు ఉత్తర ముఖంగా భక్తులకు దర్శనం ఇస్తున్నారు. ఈ సందర్భంగా విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తర పీఠాదిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి ఉత్తర ద్వారం గుండా అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. సింహాచల వరాహ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సిద్ధమైంది. పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. కోవిడ్ నియమాలు అనుసరించి భక్తులు దర్శనం చేసుకునేలా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవస్థాన చైర్మన్ సంచయిత గజపతి, ట్రస్ట్ బోర్డ్ సభ్యులతో పాటు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడుతోంది. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆలయ అధికారులు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఉదయం 3.30 గంటల నుంచే భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దరి ్శంచుకున్నారు. కోవిడ్ కారణంగా అధికారులు ఆలయంలో శంఖుతీర్థం నిలిపివేశారు. 60 సంవత్సరాల వృద్దులు, 10 సంవత్సరాల లోపు పిల్లలను గుడిలోకి అనుతించలేదు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. లబ్బీపేట వెంకటేశ్వరస్వామి, జిల్లాల్లోని ముఖ్య ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా స్వామి వార్లను భక్తులు దర్శించుకుని తరిస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాల్లోని ద్వారక తిరుమల,కాళ్ళ,భీమవరంతో సమా వివిధ ప్రాంతాల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు భారీగా చేరుకున్నారు.మొత్తమ్మీద రాష్ట్రంలోని వైష్ణవాలయాలన్నింట భక్తుల రాకతో సందడి వాతావరణం నెలకొంది.

## వార్తాఫలం

**మేషం:** విదేశీ ప్రయాణ సూచనలున్నాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. మొండి బకాయిలు వసూలవుతాయి.

**సింహం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు. గృహ యోగం.

**కన్య:** ఆలోచనలు ఫలిస్తాయి. ఆకస్మిక ధన యోగం. ప్రముఖులతో పరిచయం.

**తుల:** ప్రారంభించిన పనులు వాయిదా. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.


**ధనుస్సు:** విద్యార్థులకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. శత్రువులు మిత్రులవుతారు. ఖర్చులధికం.

**కుంభం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**మీనం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.53 కోట్లు

మరణాలు-66.98 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 173

మరణాలు - 2

**తెలంగాణలో**

తాజా కేసులు- 14

మృతులు -0



# పరమపవిత్రం..వైకుంఠద్వార దర్శనం!

## తెల్లవారుజామున 2.15గంటలకే ప్రముఖులకు 'వైకుంఠ'దర్శన భాగ్యం

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలు రాజ్యాంగహోదాలోని పలువురు ప్రముఖులు, సినీ, రాజకీయ, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకోవడంతో సోమవారం వేకువజామున 2.15గంటలకే పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం కల్పించారు. అదేసంఖ్యలో సామాన్యభక్తులు భారీగా కొండకు రావడంతో అందరికీ సమయం ప్రకారం, సాఫీగా మోక్షమార్గంలో శ్రీవారిమూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా చక్కటి ఏర్పాట్లు చేపట్టడంతో తొలిరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినం ప్రశాంతంగా ముగిసింది. సోమవారం వేకువజామున 1.05గంటలకు ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలు, ప్రత్యేక నివేదనలు ఏకాంతంగా ముగించిన ఆలయ అర్చకులు అనంతరం వేద మంత్రోచ్ఛరణ నడుమ వైకుంఠద్వారాలను తెరచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత రాజ్యాంగహోదాలోని సుప్రీం కోర్టు, రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులు, పలు రాష్ట్రాల గవర్నర్లు, ఎంపిలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సినీ ప్రముఖులు ఇలా సుమారుగా 4వేలమందికిపైగా ప్రముఖులు బంగారువాకిలి ముందు రాములవారి మేడ వరకు లఘువిధానంలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇన్ఛార్జి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, ఇన్ ఛార్జి అదనపు ఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ అధికారులు ఆలయంలోపల ఉండి ప్రముఖులందరికీ, సామాన్యభక్తులకు జయవిజయుల వరకు అనుమతించి మహాలఘువు సంతృప్తికర దర్శనాలు చేయించారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి అర్ధరాత్రి 12.30గంటలు వరకు నిరంతరాయంగా సామాన్యభక్తులకు వైకుంఠద్వార దర్శనాలు చేయించారు. ఒక్కరోజే 65వేలమంది వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకోగలిగారు.

**పవిత్రమార్గంలో భక్తితో పరవశించిన ప్రముఖులు:** పవిత్ర మైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల సందర్భంగా సోమవారం వేకువజామున 2.15గంటల నుంచి ఉదయం 6గంటల వరకు కలియుగవైకుంఠం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలను ప్రముఖులకు కల్పించారు. తెల్లవారుజామున 1.50గంటలకు బంగారువా కిలి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరిచారు. అనంతరం తెల్లవారు జామున 2.15గంటల నుంచి తిరుమలకు చేరుకున్న న్యాయమూర్తులు, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హోదా లేని మహిళ ఘుదర్శనం కల్పించారు. నూతన సంవత్సరం ఆరంభమైన కొన్ని గంటల్లోనే సోమవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం రావడంతోవెంకన్న భక్తులు భక్తిభావంతో పవిత్రంగా దర్శనం చేసుకున్నారు.మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీచరణ్, తెలంగాణ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు,ఎంపి రాజ్యసభ రవిచంద్ర, రాజ్యసభ సభ్యుడు బీదమస్తాన్ రావు, తెలంగాణ బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, సినీనటుడు రాజేంద్రప్రసాద్,మాజీప్రధాని దేవేగౌడ కుమారుడు రేవణ్ణగౌడ్ తదితరులు వైకుంఠద్వార దర్శనంతో పులకించారు.

**చక్కటి ఏర్పాట్లతో అందరికీ ఆనందం:** తిరుమలలో వైకుంఠ ఏకాదశి.ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని ప్రముఖులు, సామాన్యభక్తులకు కల్పించిన సౌకర్యాలపై సోమవారం టిటిడి అధికారులు వైకుంఠం-1,2, క్యూకాంప్లెక్సులు, ఆలయంలోపల క్యూలైన్లు పరిశీలించారు. భక్తులకు స్పష్టంగా ఎవరిని ఎక్కడ నుంచి అనుమతిస్తున్నామనే సూచిక బోర్డులు ఏర్పాటుతో మరింత ప్రశాంతంగా సాగింది. భక్తుల తాకిడి ఉన్న ప్రాంతాల్లో కోవిడ్ నిబంధనలు అమలుచేయాలని, అన్నప్రసాదం, ఉద్యా వితరణ శాలల్లో భక్తుల భౌతిక దూరం పాటించేలా చూడాలని ఈఓ అధికారులకు ఆదేశించారు. ఆయా రోజుల్లో దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు సమయానికి తిరుమలకు చేరుకుని దర్శనం చేసుకోవాలని కోరారు.

# ఆలయాలలో 'ముక్కోటి'కాంతులు

## భక్తులు, అతిధులతో శ్రీకాళవాస్తి కిటకిట

**శ్రీకాళవాస్తి,జవవరి 2 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిట కిట లాడింది. అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, హరియాదవ్ వెంకటమునిలు చక్కగా పర్యవేక్షించారు. విశేష సంఖ్యలో శాసనసభ్యులు, జ్యూడిషియల్ శాఖకు చెందిన సుమారు 70 మంది జడ్జిలు వచ్చినట్లు సమాచారం. వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు.వార్త దిన పత్రిక ఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితునితో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఎన్ఆర్ఐ కమిటి ఎపి సలహాదారు నాగార్జున్ రెడ్డి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి స్వాగతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. కాగా హైదరాబాదుకు చెందిన మల్లారెడ్డి డీమ్డ్ యూనివర్శిటి నిర్వాహకులు మల్‌రెడ్డి మల్లారెడ్డి కుటుంబసమేతంగా హాజరై పూజలు జరిపించుకున్నారు. ప్రత్యేక రాహుకేతుదోష నివారణ పూజలు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద జరిపించుకున్నారు. ఆలయంలో దర్శనం చేసుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. కాగా న్యాయ శాఖకు చెందిన పలు ప్రాంతాలకు చెందిన జడ్జిలు వచ్చారు.సినీ నటుడు నటకిరీటి రాజేంద్ర ప్రసాద్,సిని డైరెక్టర్ అనిల్ రావెల పూడి వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. వారికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు.కాగా గుంటూరు జిల్లా పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకటరోశయ్య,అనంతపురం జిల్లా రాప్తాడు ఎంఎల్ఏ కాపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,రాజ్యసభ సభ్యుడు మోపిదేని వెంకటరమణ,పీలేరు శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం ఏర్పాట్లు ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

**ఎటు చూసినా భక్త జనమే:** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం సాధారణంగానే భక్తులతో కిట కిట లాడుతుంది. రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది.అలాంటిది సోమవారం ముక్కోటి ఏకాదశి రావటంతో తిరుమలేశుని దర్శనానికి వచ్చిన అతిదులు ఇక్కడకు రావటంతో అతిదులతో ఆలయం కిటకిట లాడింది. ఎటు చూసినా భక్తజనమే శివనామస్మరణే అన్నట్లు మారింది. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచిఅతిథులు రావటంతో ఏర్పాట్లలోఅధికారులు సిబ్బంది సతమతమయ్యారు.ఒక దశలో మూడవకాలాభిషేకం కూడా ఆలస్యమైంది.

**గొబ్బెమ్మ దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్ పర్యవేక్షణలోగ్రామోత్సవం జరిపారు. స్థానికుల నుంచి హారతులందుకున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎపి గ్రంథాయల పరిషత్ ఛైర్మన్ శేషగిరిరావు

## పేదవాడి ప్రాణాలంటే చంద్రబాబుకి చులకన

### ఎపి గ్రంథాయలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు

**సచివాలయం, జనవరి2, ప్రభాతవార్త:** పేదవాడి ప్రాణాలంటే చంద్రబాబుకి చులకన అని ఏపీ గ్రంథాయల పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ ఇరుకు సందుల్లో చంద్రబాబు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలు ఎక్కువ మంది వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. కందుకూరు ఘటన మరువక ముందే గుంటూరులో కార్యక్రమం చేయాల్సిన అవసరం ఏముందన్నారు. అది కూడా పప్పు, బెల్లాల పంపకం కోసం చంద్రబాబు వచ్చాడంటే పలు అనమానాలు వస్తున్నాయని దీనిపై రాష్ట్రప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కానుకల పేరుతో మహిళలకు ఆశ చూపించారని, ప్రజలు ఇబ్బందులు పట్టించుకోకుండా కార్యక్రమం చేపట్టారన్నారు. చంద్రన్న కానుకల కోసం మహిళలు ఆశగా పరుగులు తీస్తుంటే డ్రోన్ ఫోటోలు బాగా వస్తాయని అక్కడే ఉన్న టీడీపీ నేతలు, నిర్వహకులు మౌనంగా ఉండిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఊపిరి ఆడక వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతం మారుమోగిందని చివరకు పోలీసులు రంగప్రవేశం చేయడం వల్ల పంపిణీని నిలిపివేసి బాధితులను ఆస్పత్రికి తరలించారన్నారు. చంద్రబాబుకు ప్రజలపై అంత ప్రేమ ఉంటే కరోనా సమయంలో బయటకి వచ్చి ఉండాల్సిందన్నారు. పక్క రాష్ట్రంలోకి వెళ్లి దాక్కుని ఇప్పుడు అధికారం కోసం ప్రజల్లో తిరుగుతూ నరమేధం సృష్టిస్తున్నారని మండిపడ్డారు.

## తొక్కిసలాట ఘటనపై సిఎం జగన్ దిగ్ర్భాంతి

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరులో ఒక రాజకీయ పార్టీ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు మహిళలు మృతి చెందిన ఘటనపై సీఎం జగన్ తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేసారు. ప్రాణాలతో చెలగాటమాడే రీతిలో ఆ రాజకీయపార్టీ అమాయక ప్రజలను నమ్మించి బలిగొనడం దారుణమన్నారు.నెల్లూరు జిల్లా కందుకూరు విషాదఘటన తరువాత కూడా ఏ మాత్రం ప్రశ్చాత్తాపంలేకుండా ఆపార్టీ నేత మళ్లీ ఇరుకైన ప్రాంతంలో కానుకల పంపిణీ పేరిట ఈ ఘోర ఘటనకు పాల్పడ్డారన్నారు.ఆయన రాక్షసత్వాన్ని చూస్తుంటే ఇలాంటి వారుకూడా ఉంటారా? అన్పిస్తోంది.పైపెచ్చు బాధితులకు సాయం అందిస్తున్న ప్రభుత్వానికి మానవత్వం లేదంటూ ఎదురు ప్రచారం చేస్తున్నాడన్నారు.ఈ ఘటన తనను కలిచివేసిందన్నారు.కాలమే అతనికి గట్టి గుణపాఠం చెబుతుందన్నారు. గుంటూరు ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.మృతుల కుటుంబాలకు రూ.రెండు లక్షలు, గాయపడిన వారి కుటుంబాలకు రూ.50వేలు అందిస్తామన్నారు. ఆ మేరకు అధికారాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



## శేషవాహనంపై స్వామి, యాళివాహనంపై దేవేరి దర్శనం

**శ్రీకాళవాస్తి,జనవరి 2 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసంలో సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పండగలకు నిలయమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఒక్కొక్క ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సంక్రాంతి పండగకు ముందు వచ్చే ఆరుద్రనక్షత్రంలో స్వామికి వేడి నీళ్ళ అభిషేకాలు, ముక్కోటి ఏకాదశి ఎంతో ప్రధానమైనది.ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి సోమవారం రావటంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జాము నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. సోమవారం కావటంతో పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు, తెలుగురాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో అతిధులు హాజరయ్యారు. అయితే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని చక్కగా ముస్తాబులు చేశారు.విద్యుత్ దీపాలతో కళ్ళు జిగేలు మనిపించే విధంగా తీర్చి దిద్దారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేశారు.బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ స్వామి వారిని బంగారు శేష వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు యాళివాహనంపై ప్రతిష్టించి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు.ఈ ఉత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. ఉత్సవాన్ని ధర్మకర్తల మండలి చైర్మెన అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. బోర్డు సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మీ, సుమతి, ప్రత్యేకాహనితులు ఎంపి శ్రీదేవి,జూలుగంటి సుబ్బారావు,నరసింహారాజు, సుబ్బరాయులు,లక్ష్మీపతి రెడ్డి వెంటరాగా టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,రాజా,శేఖర్, ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ వెంటరాగా గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎఎస్ఐ జనార్ధన్‌నాయుడు, వెంకటేశ్వర్లు బందోబస్తును పర్యవేక్షించారు.

**30వేల మంది దర్శనం:** శ్రీకాళహస్తీశ్వరాలయం వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులతో కిట కిట లాడింది. ఓ వైపు అతిధులుమరో వైపు భక్త జనంతో భోళాశంకరుడు వరాలిచ్చాడు. అధికారులు అందించిన సమాచారంమేరకు 30వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం ఈ నేపధ్యంలో దేవాదాయశాఖ కొత్తగా విధించిన నిబంధన మేరకు రూ.200, రూ.50 ప్రవేశ టిక్కెట్లును సుమారు 4వేలమంది కొనుగోలు చేసి ప్రవేశించారు. కాగా రాహుకేతుదోషనివారణ పూజలు సుమారు 2500జరిగాయి. ఇక అభిషేకాలు 45, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 16 జరిగినట్లు వివరించారు.

# చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డ కామాంధుడు

### ఉలిక్కి పడ్డ వీరఘట్టం మండలం

### రంగంలోకి దిగిన పోలీస్ బృందం

### కామాంధుడిపై పోక్సోచట్టం కింద కేసు నమోదు

**వీరఘట్టం, జనవరి 2 ప్రభాతవార్త** చట్టాలకు ఎంత పదును పెట్టినా కామాంధుల అఘాయిత్యాలకు అంతులేకుండా పోతోంది. మనుషులు మానవ మృగాలుగా మారి కర్కశకంగా వ్యవహరిస్తూ సభ్యసమాజం తలదించుకునేలా చేస్తున్న తీరు ఒళ్లు గగుర్పొడిపిస్తోంది. ఎన్నో సంఘటనలు జరుగుతున్నా శిక్షలు అనుభవిస్తున్నా చలనం లేకుండా పోతోంది. తాజాగా పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం కిమ్మి గ్రామంలో అభం శుభం తెలియని తొమ్మిదేళ్ళ మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన 49 సంవత్సరాల గురాన గౌరినాయుడు అనే కామాంధుడు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో వీరఘట్టం మండలం ఒక్క సారిగా ఉలిక్కి పడడమే కాకుండా మరో మారు వార్తపుటల్లో చోటుచేసుకుంది.. సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగి అతనిని అదుపులోకి తీసుకొని పోక్సోచట్టం కింద కేసు నమోదు చేశారు. కుటుంబీకులు అందించిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. ఆదివారం రాత్రి 7గంటల సమయంలో బాలిక గ్రామ సమీపంలో వున్న నాగావళి నది ఒడ్డుకు బహిర్భూమికి వెల్లడంతో అక్కడ మాటువేసి వున్న మానవమృగం బాలికతో మాటామంతి కలిపి, మాయమాటలు చెప్పి నది ఒడ్డున ఎవరూ లేని ప్రాంతంలో అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలికకు తీవ్ర రక్తస్రావం కావడంతో ఇంటికి వెల్లి కుటుంబీకులకు విషయం తెలపడంతో వెంటనే కుటుంభసభ్యులు 100 కాల్ చేసి విషయం తెలియపర్చి 108 వాహన సాయంతో పాలకొండ ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. బాలిక కిమ్మి గ్రామంలో ఉన్న పాఠశాలలో నాల్గోతరగతి చదువుతోంది. లైంగిక దాడికి పాల్పడ్డ కామాంధుడు ఈ బాలికకు తాత వరుస అవుతాడని గ్రామస్తులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న దిశా డిఎస్పి హర్షిత చంద్ర, పాలకొండ డిఎస్పి జివి.కృష్ణారావు, ఎస్ఐ ఎం.హరిక్రిష్ణ జరిగిన సంఘటనపై ఆరాతీస్తున్నారు. ముందుగా గ్రామస్తుల ద్వారా సమాచారాన్ని సేకరించారు. జరిగిన ప్రదేశానికి వెల్లి గాలించారు. కుటుంభసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ హరిక్రిష్ణ తెలిపారు. సంఘటనపై డిఎస్పి కృష్ణారావు సోమవారం పాలకొండ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను, వారి తల్లిదండ్రులను విచారణ చేపట్టారు. అదేవిధంగా బాలికకు మంచి వైద్యం అందివ్వాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. తప్పుచేసిన ఎంతవారినైనా వదిలేది లేదని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మహిళలను, బాలికలను ఒంటరిగా బయటకు పంపకూడదని పోలీస్ వర్గాలు సూచించారు.




స్థానికంగా విచారిస్తున్న డిఎస్పిలు హర్షితచంద్ర కృష్ణారావు, పోలీసులు

## వైఎస్సార్సీకి కన్నెగంటి రాజీనామా

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గానికి చెందిన వైకాంగ్రెస్ పార్టీ నాయకుడు కన్నెగంటి జీవరత్నం ఆ పార్టీకి రాజీనామా చేసారు.అదే పార్టీకి చెందిన నర్వనేని మురళీతో కలిసి ఆయన మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనల్లో పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్నప్పటికి స్థానిక నాయకత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని వెల్లడించారు.తమతో పనిలేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.కన్నెకంటి జీవరత్నం స్ధానికంగా వివిధ కోర్టుల న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఉన్నారు.పార్టీలో తన కన్నా వెనుక వచ్చిన వారికి ప్రాధాన్యతను ఇస్తూ తనను విస్మరిస్తున్నారని కన్నెకంటి స్థానిక నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎందరికో నామినేటెడ్ పదవులు ఇచ్చి, తన విషయంలో కనీసం ఆలోచనచేయలేదని వ్యాఖ్యానిస్తూ వచ్చారు.పార్టీ కార్యకలాపాలకు కొంతకాలం నుంచి దూరంగా ఉంటున్న కన్నెగంటి సోమవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# సిఎం జగన్ దగ్గరకు చేరిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పంచాయతీ



**విజయవాడ,జనవరి2, ప్రభాత వార్తప్రతినిధి:** నెల్లూరు రూరల్ వైకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వ్యవహారం సీఎం జగన్ కార్యాలయానికి చేరింది. ఇటీవల వివిధ సంక్షేమ కార్యక్రమాల సభలో అధికారుల అసంతృప్తి వ్యవహారం సంచలనం రేకేత్తించింది. మంత్రి పదవి దక్కని నేపథ్యంలో కొంత కాలం నుంచి కోటంరెడ్డి అసంతృప్తితో ఉన్నారు.అయితే ఇటీవల ఆయన తన అసంతృప్తిని అధికారులపై వెల్లగక్కుతున్నారు.ఆయన వ్యవహారంపై సీరియస్ అయ్యారనే ప్రచారం విస్తృతంగా వచ్చిన దశలో సోమవారం మధ్యాహ్నం ఆయన సీఎం జగన్‌ను కలిసారు.ఆయనకు పుష్పగుచ్ఛాన్ని ఉంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల జరిగిన సమావేశాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీధర్‌రెడ్డి పలు విమర్శలు చేసారు. తన నియోజకవర్గంలో పరిధిలో 2700ల పింఛన్లు తొలిగించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్ధిక కార్యదర్శి రావత్‌పైనా పలు విమర్శలు చేసారు.తన నియోజవర్గంలో రోడ్లు సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేస్తూ సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేసారు.పొట్టెపాలెం వద్ద వంతెన నిర్మాణానికి నిధుల కొరత ఉందన్నారు. మురుగు కాలవ సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసారు.ఈ నేపథ్యంలో తనతో మాట్లాడేందుకు సీఎం జగన్ ఆయన్ను పిలిపించారు. ఎందుకు విమర్శలు చేయాల్సి వచ్చిందో జగన్‌కు ఏమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వివరించారు .ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఏదీ ఆపడంగాని ఎవ్వరికి తగ్గించేది లేదని తెలిపారు.సాంకేతికంశాల కారణంగా కొందరికి నోటీసులు అధికారులు ఇచ్చారని,ఆయా అంశాలు పరిష్కారం కాగానే,తిరిగి వాటిని చెల్లిస్తున్నారని సీఎం జగన్‌కు వివరించారు.వాస్తవాలపై తేట తెల్లం చేసుకోకుండా విమర్శలు దిగడం సరికాదని కోటంరెడ్డికి సీఎం జగన్ నచ్చచెప్పారంటున్నారు.మిమ్మల్ని గడప,గడపకు ఎందుకు వెళ్ళమంటున్నాను.ఇటువంటి అంశాలను పరిష్కరించడానికే అని సీఎం జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం.



## ఎర్రచందనం అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ అరెస్టు

**తిరుపతి,జనవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** ఎర్రచందనం అక్రమరవాణా చేస్తున్న అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ మురుగన్‌తో బాటు మరో వాంటెడ్ స్మగ్లర్ మేఘవర్ణంను టాస్క్‌ఫోర్స్ అరెస్టుచేసినట్లు ఎస్పి చక్రవర్తి వెల్లడించారు. సమాచారంతో సిఐ రామకృష్ణ బృందం శ్రీకాళహస్తి మార్గంలో వాహనాలను తనిఖీ చేయగా టిఎన్‌పాళెం బీట్ కరకంబాడి అటవీపరిధిలో వాహనాల్లో వస్తున్న అంతర్‌రాష్ట్ర స్మగ్లర్ తమిళనాడు తిరువళ్లూరు జిల్లా సోలవరం పి.మురుగన్,రేణిగుంట టిఎన్‌పాళ్యెం ఎస్.మేఘవర్ణం పట్టుబడినట్లు తెలిపారు.18 ఎర్రచందనం దుంగలు, మినీ లారీ. కారు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి చక్రవర్తి తెలిపారు.

## కాఫీ టేబుల్ బుక్‌ను ఆవిష్కరించిన టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల,జనవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగవైకుంఠం తిరుమల విశేషాలు, చరిత్ర, స్వామివారికి జరిగే ఉత్సవాలు, సేవలను వివరిస్తూ ఆంగ్ల దినపత్రిక ముద్రించిన "తిరుమల దిసెవెన్ హిల్స్ ఆఫ్ సాల్వేషన్"కాఫీ టేబుల్ పుస్తకాన్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సోమవారం ఆవిష్కరించారు. తిరుమల అన్నమయ్య భవనంలో ఈ కార్యక్రమంలో ఇన్ఛార్జి అదనపు ఇఓ వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



## టిటిడి ఇఒగా ధర్మారెడ్డి పూర్తిస్థాయి బాధ్యతలు

**తిరుమల,జనవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత కారణాలతో సెలవు పై వెళ్ళిన టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి సెలవులు పూర్తికావడంతో సోమవారం సాయంత్రం తిరిగి పూర్తిస్థాయి ఇఓగా ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. టిటిడి ఇఓ(అదనపు బాధ్యతలు) అనిల్‌కుమార్‌సింఘాల్ నుంచి ధర్మారెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

## కేంద్ర సమాచార,ప్రసార మంత్రిత్వ శాఖ కాకినాడ క్షేత్ర కార్యాలయ ప్రచార అధికారిగా శ్రీరామమూర్తి కందాళ నియామకం



**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ కాకినాడ క్షేత్ర కార్యాల ప్రచార అధికారిగా ఐఐఎస్ శ్రీరామమూర్తి కందాళ నియమితులయ్యారు.ఆ మేరకు కేంద్ర సమాచార ప్రసార మంత్రి త్వశాఖ ఉత్తర్వులు జారీచేసారు. ప్రస్తుతం విజయవాడలోని సమాచార కార్యాలయంలో మీడియా అండ్ కమ్యూనికేషన్ అధికారిగా కందాళ బాధ్య తలు నిర్వహిస్తున్నారు.మూర్తి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఉభయ గోదావరి జిల్లా ప్రచార అధికారిగా ఆయన ఇకపై వ్యవహరిస్తారు. గతంలో గుంటూరు- కృష్ణా జిల్లా క్షేత్ర ప్రచార అధికారిగా ఈయన బాధ్య తలు నిర్వహించారు.భారత ప్రభుత్వ కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్(సిబిసి) పనిచేస్తుంది. ఏపీలో శ్రీకాకుళం,విశాఖపట్టణం, కాకినాడ, గుంటూరు,నెల్లూరు,కడప,కర్నూలులో ఈ కార్యాలయాలు ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అంటే మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రచారం చేసే బాధ్యతను ఈఈ కార్యాలయాలు నిర్వర్తిస్తుంటాయి. ప్రచార చిత్రాల ప్రసారం ద్వారా సమావేశాలు,ఎగ్జిబిషన్లు తదితర మార్గాల్లో గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పథకాల వివరాలను చేరవేస్తుంటారు.



గీతా సారాంశం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్

## గణనాధుని సేవలో బిజెపి ఒబిసి జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

**కాణిపాకం, జనవరి 2 ప్రభాతవార్త:** బిజెపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్ సోమవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్తూరు ఓబీసీ నాయకులు జి.షణ్ముగం తెప్పించిన గీతాసారాంశం పుస్తకాలను లక్ష్మణ్ చేతుల మీదుగా భక్తులు పంపిణీ చేశారు. ఈయన వెంట జిల్లా బిజెపీ నాయకులు రామచంద్రుడు, కెవి.చంద్రమోహన్, జగదీశ్వరనాయుడు, చిట్టిబాబు, అట్లూరి శ్రీనివాసులు, ఐరాల మండల అధ్యక్షుడు కుమార్, గోకుల్ యాదవ్, పెరుమాళ్ళ సుబ్బారెడ్డి,రామభద్ర, చందు, రవి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
నం.09/TO/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 29.12.2022
EE, (R&B) డివిజన్ పెద్దాపురం, రూ.20.80 లక్షల వెల గల 3 పనుల కొరకు నమోదిత క్లాస్ IV మరియు పై సివిల్ కాంట్రాక్టరుల నుండి టెండర్లు కోరుతున్నారు. మరియు బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ తేది: 03.01.2023 మ.3.30 గం. నుండి ప్రారంభం. వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్: 9440818526. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజన్, పెద్దాపురం
DIPR.No.7308/CL/Advt/1/1/2022-23, తేది: 02.01.2023

వార్త


ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్వెవిల్లి

# మద్యాన్ని పారద్రోలే మార్గమేలేదా?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి వంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది మద్యం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో, ఎన్ని లక్షల కుటుంబాలు మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికి పోతున్నాయో పాలకులకు తెలియందికాదు. కోట్లాది మంది ప్రజల ఆరోగ్యంపై మద్యం పంజా విసురుతుందనే విషయం తెలియనివారు లేరు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. దేశంలో పెరుగుతున్న నేరాలు, ఘోరాలకు అన్నిటికంటేముఖ్యంగా ప్రమాదాలకు మద్యం ప్రధాన కారణాల్లో ఒకటి అనేది వాస్తవం. వాస్తవంగా మానవజాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృత సందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పీకివేయాలనేదే. కానీ యేడాదికియేడాది మహాత్ముని వర్ధంతులు, జయంతులు క్రమం తప్పకుండా ఎంతో అట్టహాసంగా చేసుకునే నాయకులు మద్యాన్ని ప్రోత్సహించి పెంచి పోషిస్తున్నారంటే ఏమనుకోవాలి. మద్యం తాగండి, తాగించండి, ఆదాయాన్ని పెంచండి అంటూ ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ఆదాయం కోసమే ఇదంతా చేస్తున్నామని చెప్పొచ్చు.సంపాదనకు ఎన్నో మార్గాలు ఉంటాయి. వ్యక్తులకు కానీ, సంస్థలకు కానీ అందులో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రభుత్వాలపై మరెంతో బాధ్యత ఉంటుంది. ఒకపక్క ప్రజాసంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం ఆరోగ్యానికి ప్రజాధనాన్ని నీళ్లల్లా ఖర్చుపెడుతూ మరొక పక్క మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకునేవిధంగా పాలకులే వ్యవహరిస్తుంటే ఎవరిని నిందించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యలు, తదితర నేరాల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే అనే విషయం ప్రజలకు తెలియందికాదు. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులోకానీ,అంతకుముందు ఆ తర్వాత జరిగిన, జరుగుతున్న అత్యాచారాల్లో, హత్యల్లో కూడా నిందితులు మత్తులో తూగుతున్నవారే. ఇక ప్రమాదాల విషయాన్ని చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యంమత్తుకు సంబంధించినవే. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలితీసుకుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఆంగ్ల సంవత్సరాది రోజు వేడుకల్లో భాగంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మద్యంమత్తులో కారు అతివేగంగా నడుపుతూ అదుపుతప్పి పాదచారులపైకి దూసుకువెళ్లింది. డివైడర్‌ని ఢీకొట్టి పల్టీలు కొట్టిన సంఘటనలో ఇద్దరుపాదచారులు చనిపోయారు. ఇక ఢిల్లీలో కొత్త సంవత్సరం వేళ జరిగిన సంఘటన అందరి హృదయాలను ద్రవించివేస్తున్నది. తప్పతాగిన కొందరు ఇష్టారాజ్యంగా కారును నడుపుతూ స్కూటీపై వెళ్తున్న ఒక యువతిని ఢీకొట్టారు. ఆమె కారు కింది భాగంలో ఇరుక్కుపోయింది. కనీసం ఏం జరిగిందో చూసే పరిస్థితిలో వారు లేరు. అలాగే దాదాపు నాలుగు కిలోమీటర్లు కారు కిందనే ఆ యువతిని ఈడ్చుకుంటూ పోయారు. తీవ్రమైన గాయాలతో మధ్యలోనే ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. యువతి శరీరాన్ని ఈడ్చుకువెళ్తున్న దృశ్యాన్ని చూసిన ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం ఐదుగురిని అరెస్టు చేశారు. డిసెంబరు 31తేదీ రాత్రంతా మద్యం తాగి కారు నడిపారనే సమాచారం తమకు ఉందని పోలీసువర్గాలు వివరించాయి. మృతిచెందిన యువతికి నలుగురు చెల్లెల్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారని, తండ్రి మరణించారని, ఆ ఇంటికి ఆమెనే ఆధారమని పోలీసువర్గాలు చెబుతున్నాయి. అంతేకాదు ఆ యువతిని తమకారు ఢీకొన్న విషయం మాత్రమే తమకు తెలుసునని,కానీ ఆమె కారుకింద ఇరుక్కుపోయిందనే విషయం తమకు తెలియదని నిందితులు చెప్పున్నట్లు పోలీసువర్గాలు వివరిస్తున్నాయి.దేశంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతంకాకుండా పటిష్టమైనచర్యలు తీసుకుంటామని పాలకులు ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ప్రమాదాల్లో శాశ్వతంగా అంగవికలురై కుటుంబ సభ్యులకు భారమై,దుర్భరంగా జీవితం సాగిస్తున్న లక్షలాది మంది అభాగ్యులు ఎందరోఉన్నారు. రోడ్లు అభివృద్ధి చెందే కొద్దీ ప్రమాదాల సంఖ్య కూడా పెరిగిపోతున్నది. వాస్తవంగా చూస్తే రోడ్లతోపాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలతో కూడిన వాహనాలుకూడా కేవలం మద్యం తాగి నడపడం వల్ల మృత్యుకూపాలుగా మారుతున్నాయి.ఇన్ని అనర్థాలకు మూలమైన ఈ మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం.మద్యపాన నిషేధం అమలు, ఆచరణలో ఎన్నో కష్టనష్టాలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో నిషేధించకుండా కేవలం కొన్నిరాష్ట్రాల్లోనే నిషేధిస్తే ఆశించిన ప్రయోజనాలు చేకూరవనేది ఒక వాదన. అదివాస్తవమే కావచ్చు.అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రాలకు మద్యాన్ని తరలించవచ్చు. మొన్న మద్యనిషేధం అమలులో ఉన్న బీహార్‌లో కూడా కల్తీ మద్యం తాగి ఇరవై మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. కానీ ఈ మద్యనిషేధం అనేది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. దశలవారీగా తగ్గిస్తామని హామీలిచ్చిన పెద్దలే యేడాదికేడాది మద్యపానాన్ని పెంచిపోషిస్తూ ప్రధాన ఆదాయవనరుగా మార్చుకోవడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం.

ప్రజల భాషలో మాట్లాడాలి, మేధావుల ఒరవడిలో ఆలోచించాలి.



అరిస్టాటిల్

రాజకీయవేత్త అంటే ఉపన్యాసాలు పేదవారికి, ఉపకారాలు తనవారికి చేసేవాడు.



యస్వీజోగారావు

## ప్రజావాక్కు



### రాజకీయ ప్రలోభాలు

పార్టీ సిద్ధాంతాలను అనుసరించి ఒక పార్టీ నుంచి ఎన్నికై, ఆ తర్వాత మరో పార్టీలో చేరడం ప్రజాతీర్పును కాలరాసినట్లే అవుతుంది. అదిఅనైతికం,అప్రజాస్వామ్యం.ఒకవేళ పార్టీ మారాల్సిన పరిస్థితి వస్తే తాను గెలిచిన పార్టీకి, శాసనసభత్వానికి రాజీనామా చేయడం కనీస ధర్మం. ప్రజలు ఎంతో విశ్వాసంతో ఓటు వేస్తారు. వారిని కాదని ప్రలోభాలకు లొంగిపోయి, పార్టీలు మార్చడం ప్రజలను మోసం చేసినట్లే అవుతుంది. ఇది ఏ ఒక్క పార్టీని వేలెత్తి చూపడం కాదు. ప్రస్తుతం మనదేశంలోని రాజకీయ పార్టీలు ఇదే పద్ధతిని అనుసరించడంతో దేశంలోఅయోమయ పరిస్థితినెలకొంది.కాళ్లు నొప్పులుపుట్టే విధంగా ఊరూరు తిరిగి, వేల రూపాయలను పెట్టి ఓటర్లను కొనడం కన్నా, స్టార్ హోటల్లో కూర్చొని గెలిచిన అభ్యర్థికి లక్షలు పోసి తనవైపునకు తిప్పుకోవడం సులభమైనదని. అందుకే కొందరు ఈ పద్ధతిని ఎంచుకొంటున్నారు. అడ్డంగా దొరికిపోయినవాళ్లు దొంగలు. చాకచక్యంతో వ్యవహరించి దొరకనివాళ్లు దొరలు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఇలా ఎందుకు జరుగుతోంది?

ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉంది.కొన్నిరాష్ట్రాలలో అయితే రెండోసారి, మూడోసారి, ఏడోసారి ఇలా వరుసగా గెలుస్తూవస్తోంది.అక్కడి బిజెపి ప్రభుత్వాలు పాలనలో వైఫల్యం చెందుతున్నా ఎన్ని తప్పులు చేస్తున్నా తమను ఎన్ని తిప్పలు పెడుతున్నా ప్రజలు భరిస్తున్నారు. బిజెపికి తప్ప మరో పార్టీకి అవకాశం ఇవ్వడం లేదు. బిజెపినే నమ్ముకుంటున్నారు. పాలకులుగా మళ్లీ మళ్లీ వారినే ఎన్నుకుంటున్నారు. ఇందుకు గల కారణాలేమిటో ప్రతిపక్ష పార్టీల వారు ఆలోచించుకోవాలి.ముమ్ముందు ఇలాజరగకుండాజాగ్రత్త పడాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ఆస్పత్రుల నిర్వహణలో లోపాలు

ప్రభుత్వాలు మారినా, పథకాలు మారినా ప్రభుత్వ ఆస్పత్రుల తీరు మారడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత, మందుల కొరత, వైద్యపరికరాల కొరత, వైద్యుల్లో సమయ పాలన లేకపోవడంతో సర్కారీ ఆస్పత్రులనే నమ్ముకున్న పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలు ప్రభుత్వ వైద్యం అందక ప్రైవేట్ చికిత్స చేసుకునే ఆర్థికస్తోమత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, దేశాలు అవలంభిస్తున్న విధానాలపై అధ్యయనం చేసి ప్రభుత్వ ఆస్పత్రుల నిర్వహణపై ఒక ప్రత్యేక విధానం తీసుకు రావాలి.

-ఎస్.రామారావు, శ్రీకాకుళం జిల్లా

### ఎవరిని మభ్యపెడుతున్నారు?

రాజధాని కాకపోతే విశాఖను రాష్ట్రంగా ప్రకటించాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అంటున్నారు. మరి మూడు రాజధానుల తీర్మానాన్నిఎందుకు ఉపసంహరించుకున్నారు? అందుకు మంత్రిగా ధర్మాన కూడా బాధ్యులేకదా? అభివృద్ధి చేసిన హైదరాబాద్ వదులుకున్నాం అన్ని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. అది మీ నిర్వాకం కాదా? సుదీర్ఘకాలం మంత్రిగా ఉండి మీరు శ్రీకాకుళం జిల్లాకు ఒకపరిశ్రమనైనా ఎందుకు తీసుకు రాలేకపోతున్నారు?విశాఖరాజధాని అయితేనరసన్నపేటకు ఒరిగేదేముంది? అమరావతి రాజధానిగా వద్దు అనుకుంటే అక్కడే ఎందుకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారు? అక్కడు సచివాలయం, హైకోర్టు ఎందుకు కొనసాగుతున్నాయి? కర్నూలు న్యాయరాజధాని అనికర్నూలు ప్రజలను రెచ్చగొట్టి అభాసు పాలయ్యారు! ఇలాంటి దివాలాకోరు ఆలోచనలతో ప్రజలను మభ్యపెట్టాలనుకుంటే భంగపాటు తప్పదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ముష్కరమూకలపై ఉక్కుపాదం మోపాలి

మూడుదశాబ్దాల పాటు ఉగ్రవాదుల ఆగడాలతో రావణకాష్టంలా రగిలిన కశ్మీర్ లోయలో ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బలగాలను వెనక్కి రప్పిస్తూ త్వరలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కశ్మీరీ పండిట్ వర్గానికి చెందిన ప్రభుత్వఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని కొన్ని ఉగ్రవాద సంస్థలు దాడులు చేస్తుండడం తిరిగి పాత పరిస్థితులు పునరావృతం అవుతున్నట్లు అనిపిస్తోంది.56మంది ఉద్యోగులపేర్లతో ఈ ఉగ్రవాదసంస్థలు ఒకహిట్‌లిస్ట్‌ను విడుదల చేయగా కాశ్మీరీ పండిట్ల కుటుంబాలలో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### శంఖుస్థాపనలతో ప్రజాధనం వృథా!

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనాన్ని తరలించి, భారీ సభలు నిర్వహించి మరీ శంఖుస్థాపనలు చేస్తున్నారు. అయితే గత మూడున్నరసంవత్సరాలుగా శంఖుస్థాపనలు చేసిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా పురుడుపోసుకున్న దాఖలాలు లేవు.గత ప్రభుత్వంలో మొదలు పెట్టి తుదిదశకు వచ్చిన వాటిలో కొన్నింటిని మాత్రమే పూర్తిచేసి అదీతమ ఘనకార్యంగా ప్రచారం చేసుకుంటున్నారు. పూర్తి చేయవలసినవి చాలా ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు.ఇక బడ్జెట్ కేటాయింపులు లేకుండా శంఖుస్థాపనలుచేయడం కేవలం అప్పులు తెచ్చుకోవడానికే అంటే అతిశయోక్తికాదు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రచార ఆర్భాటాలకే ప్రభుత్వ పథకాలు పరిమితమా?

**భారతదేశంలో 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ ఉత్పత్తిలో మిల్లెట్లకు ప్రపంచ కేంద్రంగా మారడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లలో అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికిపైగా సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగిన చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుకు సరైన విత్తనం ఇవ్వడం లేదు. రైతులకు విత్తనం అందుబాటులో లేక సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం 2023 సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం అలాగే ప్రభుత్వం ఆకాంక్షించాలి.**

డా.ముచ్చుకోట సురేష్‌బాబు

ప్రపంచవ్యాప్తంగా 70 కంటే ఎక్కువ దేశాల మద్దతుతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించడానికి ప్రధాన మంత్రి దార్శనికత, చొరవ దారి తీసిందని జబ్బలు చరుచుకుంటున్నారు. సుస్థిర వ్యవసాయంలో మిల్లెట్ల ముఖ్యమైన పాత్ర, స్మార్ట్ సూపర్‌ఫుడ్‌గా, దాని ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడంలో ఇది సహాయపడుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023ని ప్రారంభించేందుకు ఐక్యరాజ్యసమితి, ఆహార, వ్యవసాయ సంస్థను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా గుర్తించడంలో సభ్య దేశాలు అందించిన మద్దతుకు కేంద్ర ప్రభుత్వం కృతజ్ఞతలు తెలిపింది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. పోషకాల ముఖ్యమైన మూలం అని తెలియచేసిన ప్రధాన మంత్రి, భవిష్యత్తు కోసం దీనిని ఆహార ఎంపికగా మార్చాలని నొక్కి చెప్పారు. ఆహార భద్రతకు సంబంధించిన సవాళ్లను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ, శతాబ్దానికి ఒకసారి వచ్చే మహమ్మారి అలాగే ప్రపంచవ్యాప్తంగా తలెత్తుతున్న సంఘర్షణలను ప్రస్తావించారు. వాతావరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ఆయన స్పష్టం చేశారు. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు అని గుర్తుచేస్తూ, చిరుధాన్యాలు సులభంగా పెరగగలవని, వాతావరణాన్ని కరవును తట్టుకోగలవని ప్రధాని మంత్రి తెలియచేశారు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం అందిస్తాయని, సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరమని అన్నారు. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేవి. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంట్రెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. దేశంలో రెండు విడతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్ కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్ష చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. పర్యావరణ వ్యవస్థ అనగా భౌతికవ్యవస్థలు లేదా జీవక్రియలకు అస్థిరత, అసమానత, హాని లేదా అసౌకర్యం కలిగించే విధంగా కలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాన్ని కాలుష్యం అంటారు. జాతీయ మట్టి సర్వే- భూ వినియోగ ప్రణాళిక సంస్థ స్థానిక సాగు భూములు, తీరుతెన్నులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలితం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్యవారు ప్రచురించిన నివేదికలో తెలుగురాష్ట్రాల్లో భూముల్లో సేంద్రియ కర్బనం



అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం, రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగు యోగ్యం కాకుండా పోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే, పంట భూములు, ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం.భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్య సూచిక. మన భూముల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులుమాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో, స్వల్పకాలంలోనే సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలున్నాయని సూచిస్తున్నారు.శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండాలని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతున్నారు.కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్టసాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటు కాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి, తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణకు ప్రత్యామ్నాయం లేక భూమి నిస్సారమైపోతుంది. వ్యవసాయం ఏక పంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచించినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. గ్రామాల్లో పాడి తక్కువై, జొన్న, సజ్జ, రాగి, కొర్ర పంట తక్కువైంది. మానవులు పండించిన తొలి పంటలలో మిల్లెట్‌లకు అద్భుతమైన చరిత్ర ఉంది. గతంలో అవి ఒక ముఖ్యమైన ఆహార వనరుగా ఉండేవి. అయితే వాటిని భవిష్యత్తు కోసం ఆహార ఎంపికగా మార్చడం ఈ కాలపు అవసరం. ఈ శతాబ్దానికి సంభవించిన మహమ్మారి సంఘర్షణ పరిస్థితులను అనుసరించి ఆహార భద్రత ఇప్పటికీ ఆందోళన కలిగిస్తుంది. వాతావరణ మార్పు, ఆహార లభ్యత కూడా ప్రభావితం చేస్తుంది. అటువంటి సమయంలో మిల్లెట్లకు సంబంధించిన ప్రపంచ ఉద్యమం ఒక ముఖ్యమైన దశ. ఎందుకంటే తృణధాన్యాలు పెరగడం సులభం. వాతావరణాన్ని తట్టుకోగలవు. కరవును తట్టుకోగలవు. చిరుధాన్యాలు వినియోగదారునికి, సాగుదారునికి, వాతావరణానికి మేలు చేస్తాయి. ప్రజలకు, వినియోగదారులకు సమతుల్య పోషణ అందిస్తాయి. ఈ పంటల సాగు ద్వారా రైతులకు భూమి సారవంతమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తాయి. ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవసాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది. వ్యవసాయం ఏక పంటగా మారితే, అది మన ఆరోగ్యం, భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశంలో 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ ఉత్పత్తిలో మిల్లెట్లకు ప్రపంచ కేంద్రంగా మారడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లలో అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికిపైగా సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగిన చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతుకు సరైన విత్తనం ఇవ్వడం లేదు. రైతులకు విత్తనం అందుబాటులో లేక సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాల్లో, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు.మిల్లెట్స్ సంవత్సరం 2023 సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం అలాగే ప్రభుత్వం ఆకాంక్షించాలి. ●

# కృష్ణా ప్రాజెక్టులపై చిన్నచూపు!

జె.వానుము

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై మరోసారి రాజకీయ దుమారం రేగుతున్నది. ప్రధానంగా కృష్ణా నదీ ప్రాంతంలో ఎపి చేపడుతున్న పలు ప్రాజెక్టుల నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ చర్చకు ఆస్కారం కలిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య ఈ పంచాయతీలు ముదురుతున్నాయి. తొలినాళ్లలో తెలుగురాష్ట్రాల్లో సిఎంల మధ్య సంబంధాలు బాగానే నడిచినా, కొంతకాలంగా సఖ్యత ఆనవాళ్లు కనిపించడం లేదు. ఇదిలావుండగా రాష్ట్రాల మధ్య వివాదాలను, తగాదాలను పరిష్కరించడంలో కేంద్రప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నది. కావాలనే రెండు రాష్ట్రాల జుట్లు ముడేసి రాజకీయ చదరంగం ఆడుతున్నది. తద్వారా రాష్ట్రాల సాగునీటి ప్రయోజనాలను దెబ్బతీస్తున్నది. ప్రధానంగా తెలంగాణ సాగునీటి అవసరాలు నెరవేర్చడం లేదు. కృష్ణా జలాల వివాదం పరిష్కారానికి బ్రిజేష్‌కుమార్ కమిషన్ వేసి 15ఏళ్లు. అయినా నేటికీ కొలిక్కి రాలేదు. ఆ కమిషన్‌ను పరిష్కారం చేయనివ్వకుండా కేంద్రప్రభుత్వం అడ్డుపడుతున్నది. స్వార్థరాజకీయాల కోసం తాత్సారం చేస్తున్నది. అపెక్స్ బోర్డులో కేంద్ర సాగునీటి శాఖమంత్రితోపాటు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, సభ్యులూ ఉండి ఒత్తిడి చేస్తున్నా, పరిష్కారాన్ని చూపడంలోకేంద్రం చొరవ అంతంతే. మరోవైపున రాష్ట్రంలోని బిజెపి తన బాధ్యతను మరిచింది. కేంద్రంపై ఒత్తిడి చేయకుండా దుందుడుకు విమర్శలుచేస్తున్నది.నాలుగేళ్లుగా కృష్ణా జలాల పంపిణీ ఆంధ్రా, తెలంగాణకు కేటాయించడానికి నిర్ణయించిన విషయం కూడా పెండింగ్‌లోనే ఉన్నది. కృష్ణా బేసిన్‌లో మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలు పూర్తిగా ఉన్నాయి.బచావత్ ట్రిబ్యునల్ 1976, మేలో చేసిన అవార్డ్ ప్రకారం తెలంగాణకు 299 టిఎంసిలు, ఆంధ్రాకు 512 టిఎంసిలు కేటాయించారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కనీసం తెలంగాణకు



300 టిఎంసిలైనా అవార్డ్ చేయాల్సిఉంది.ఏళ్లుగా తీర్పు ఇవ్వకపోవడంతో మహబూబ్‌నగర్‌లో నాలుగు ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్‌తోపాటు పాలమూరు ఎత్తిపోతల,ఆర్డీఎస్ విస్తరణ, ఆలంపూర్ లిప్టు, పులిచింతల, ఎడమ కాలువ, నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ ప్రాజెక్టుల నిర్మాణాలు మొదలెట్టారు.వీటికి ఎలాంటి ఆటంకాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం రీడిజైన్ పేరుతో కాళేశ్వరం, సీతారామసాగర్, పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టులను చేపట్టింది. కాగా సర్కారు దృష్టి గత మూడేళ్లుగా కాళేశ్వరంపైనే ఉంచి పనులు సాగిస్తున్నది. పాలమూరు ఎత్తిపోతలకు రూ.85వేల కోట్లు వ్యయం చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు రూ.6వేలకోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. దీనికితోడు డిండి ప్రాజెక్టు రూ.5,600కోట్లతో శ్రీకారంచుట్టారు. శ్రీశైలం సొరంగమార్గం ద్వారా నల్గొండకు నీరివ్వాల్సి ఉండగా, 43 కిలోమీటర్ల టన్నెల్‌కుగాను 10 కిలోమీటర్ల మేర పనులు ఇంకా పూర్తికాలేదు. ఏళ్లుగా కాలయాపన చేస్తూ అలాగే ఉంచేశారు. సొరంగమార్గం పూర్తయితే గ్రావిటి ద్వారా నల్గొండ జిల్లాకు 5.5లక్షల ఎకరాలకు నీరిచ్చేఅవకాశం ఉంది. టన్నెల్‌ను పూర్తిగా తవ్వకపోవడంతో ప్రభుత్వం రూ.10వేల కోట్లు అదనపు భారాన్ని మోయాల్సివస్తున్నది. దీంతో సొరంగాన్ని త్వరితగతిన పూర్తిచేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రైతు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పూర్తయిన ప్రాజెక్టుల బ్రాంచ్‌కెనాళ్లు, ఫీల్డ్ కెనాళ్లు తవ్వని నేపథ్యంలో పూర్తి ఆయకట్టు సాగులోకి రావడంలేదు. తద్వారా వేల కోట్ల పెట్టుబడితో ప్రాజెక్టులు కట్టినా ప్రజాప్రయోజనాలు నెరవేరడంలేదు. ఏళ్లతరబడి పెండింగ్‌లో పెట్టడం మూలంగా రాష్ట్రాల మధ్య తగాదాలు పెరుగుతున్నాయి. ఒకవైపు మెట్ట ప్రాంతాల రైతులు, ప్రజలు నీరువస్తుందనే ఆశతో ఎదురుచూస్తూ నిరాశకు గురై వలసలు పోతున్న దుస్థితి. రుణగ్రస్తులైన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి. కృష్ణానదిపై చేపట్టిన ప్రాజెక్టులు, లిఫ్టులు సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# బలహీనవర్గాల విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే

తండ సదానందం

విద్య ద్వారా సమాజంలో ఉన్న అసమానతలను చదును చేయాలని సమాజ పరివర్తనే లక్ష్యంగా, విద్య ద్వారానే బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని తలచి, 18వ శతాబ్దపు మధ్య యుగపుకాలంలోనే విద్యాప్రాముఖ్యతను గ్రహించి విద్యాభివృద్ధికోసం, సమాజం మార్పుకోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు మహాత్మాజ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతులు. ఆ రోజుల్లో విద్య నుంచి దూరం పెట్టబడిన వారు శూద్రులు, దళితులు, స్త్రీలు. వీరికి సంబంధించిన విద్యపై ఎన్నో కఠినమైన ఆంక్షలు విధించడం జరిగింది. స్త్రీల విద్యపై నిషేధం, బాల్యవివాహాలు, అంటరానితనం, మూఢనమ్మకాల వంటి సామాజిక రుగ్మతలపై ప్రజలను చైతన్యపరచడానికి, ఆ క్రమంలో బ్రాహ్మణీయ ఆధిపత్యకులాల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ధైర్యంగా ప్రాణాలను పణంగాపెట్టి నిలబడి, బలహీనవర్గాలకు ముఖ్యంగా స్త్రీలకు విద్యాప్రదాత సావిత్రిబాయి పూలే. భర్త మహాత్మ జ్యోతిబాపూలే నుండి విద్య నేర్చుకుని ఎన్నో ఆటంకాలు, అవరోధాలు హత్యాప్రయత్నాలు చేసినప్పటికీ వెనుకడుగు వేయకుండా స్త్రీల విద్య అభివృద్ధికి కృషిచేసిన దారిదీపం, విద్యాక్రాంతి రేఖ సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే 1831 జనవరి మూడో తేదీన దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయాగావ్ నీ అనే చిన్న పల్లెటూరిలో కండోజీనేవారే పాటిల్,లక్ష్మీబాయి పుణ్యదంపతులకు మాలికులంలో జన్మించారు.వారి తండ్రి కండోజీ చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన తగాదాలను పరిష్కరిస్తూ కష్టాల్లో ఉన్న నిరుపేదలకు, నిస్సహాయులకు సహాయం చేస్తూ, ప్రజలందరిచే గౌరవింపబడేవారు. నిర్భాగ్యులకు, నిస్సాయులకు సావిత్రిబాయి పూలే ఇల్లు ఆశ్రయం కల్పించేది. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్న చందంగా సావిత్రిబాయి చిన్నప్పటి నుంచి అల్లరి, చలాకీగా ఉంటూ బాల్యం నుండే సమాజసేవ, నాయకత్వ లక్షణాలు తండ్రి నుండి అలవర్చుకుంది. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులకు వారి పనులలో సహాయం చేస్తూ ధైర్యంగా, నిర్భయంగా ఉండేది. క్రీస్తు శకం 1840లో 9 సంవత్సరాల సావిత్రిబాయి పూలే వివాహం 13 సంవత్సరాల జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది. సావిత్రిబాయి మనస్తత్వం, స్నేహశీలి, కలుపుగోలు మనిషి కావడం చేత అత్తవారింట అందరి మనసులను దోచుకుంది. జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలేలు స్నేహితులుగా పెరిగారు. ఇద్దరు కూడా ఒకరి అడుగుజాడల్లో ఒకరు నడుస్తూ కష్టనష్టాలలో పలుపంచుకుంటూ ఆదర్శ భార్యభర్తలుగా నిలిచారు. బాధితులకు పీడితులకు సహాయంగా ఉంటూ ప్రజలను చైతన్యవంతులను చేసేవారు. అందరికీ చదువును అందించే దిశలో ముందుండేవారు. ఆనాడు సమాజంలోని దళితులు, పీడితుల జీవితాలలో వెలుగు నింపేందుకు అవసరమైన చదువును అందించే ఉద్యమం మొదలుపెట్టారు. అపారమైన మేధస్సు, పనిచేసే స్వభావం కలిగిన జ్యోతిబా పూలే పుస్తకాలు చదువుకోవడం అలవాటు చేసుకున్నాడు. అప్పుడే స్త్రీలకు చదువు తప్పనిసరి అన్న విషయాన్ని గుర్తించాడు. ఆయన ఆలోచనలన్నీ స్త్రీలచదువు పట్ల కొనసాగాయి. ఆక్రమంలోనేసావిత్రి ని కూడా చదివించా లని అనుకున్నారు.



నేడు సావిత్రిబాయి పూలే జయంతి

చదువుకోవాలని ఆమెతో ప్రస్తావించగా మొదట ఆమె నిరాకరించినప్పటికీ మనిషి చదువులేకపోతే అసంపూర్ణంగా ఉంటాడన్న విషయాన్ని గుర్తించింది. ప్రతి ఆడపిల్లకు చదువు అవసరం. ఆ రోజుల్లో చదువుకోడం సాధ్యమయ్యేదికాదు. ఎన్నో తర్జనభర్జనల అనంతరం ఆమె ఇంట్లోనే చదువుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. స్త్రీ విద్యా అవశ్యకతను అనుభవపూర్వకంగా గుర్తించిన పూలే 1848లో స్త్రీల కోసం పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. స్త్రీ విద్య పాపం అనుకునే బ్రాహ్మణీయ భావజాలంపై పోరాటం మొదలుపెట్టారు. ఆరోజుల్లో స్త్రీలజీవితం కష్టాల కడలి. స్త్రీల పట్ల నీచమైన అభిప్రాయాలను కలిగి ఉండేవారు. సకల అరిష్టాలకు స్త్రీ మూలం అని నమ్మేవారు. ఇలా స్త్రీల పట్ల నీచమైన అభిప్రాయాలను కలిగి ఉండటాన్ని సావిత్రిబాయి పూలే గ్రహించింది. బ్రాహ్మణీయ అగ్రకుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటానికి విద్యను ఆయుధంగా చేసుకుంది. జ్యోతిబాపూలే తోడుగా స్త్రీవిద్య కోసం, స్త్రీ సంక్షేమం కోసం,స్వేచ్ఛ,స్వాతంత్ర్యాల కోసం అడుగు ముందుకు వేసింది.చదువు నేర్చుకునే క్రమంలో ఆమె ఎన్నో పుస్తకాలు చదివి ఎంత దారుణ స్థితిలో ఉందో అర్థం చేసుకుంది. సమాజంలోని వివక్షతలకు చలించిపోయిన సావిత్రిబాయి మనసులో సమాజం కోసం ఏదో ఒకటి చేయాలన్న కోరిక దృఢంగా బలపడసాగింది. ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలి అనుకుంది. స్త్రీలకు విద్యాగ్రంథాన్ని పూయాలనుకుంది.1848లో ఒక పాఠశాల స్థాపించాక, 1851లో పూణెలో అమ్మాయిల కోసం మరో స్కూలు ప్రారంభించారు. అనతికాలంలోనే పాఠశాలలన్నీ ప్రగతి పథంలోకి రావడం వల్ల ప్రజలు నెమ్మదినెమ్మదిగా పిల్లలను పాఠశాలకు పంపించడం మొదలు పెట్టారు. ఇలా మెల్లమెల్లగా పూలేదంపతులు 18 స్కూళ్లను ప్రారంభించారు. సావిత్రిబాయి పూలే చేస్తున్నటువంటి బృహత్తర కార్యాన్ని ప్రశంసించాల్సిందిపోయి, సహించలేక బాలికలకు చదువా? కింది కులాల వారు చదువుకుంటే ఆర్థికవ్యవస్థ తారుమారు అవుతాయని, వాళ్లు జ్ఞానవంతులవుతారని భయం. ఎన్నో బాధలను, కష్టనష్టాలను ఎదుర్కొంటూ పూలే దంపతులు స్కూళ్లను కొనసాగించారు. ఆత్మహత్య చేసుకోబోతున్న కాశీబాయి అనే వితంతు మహిళను కాపాడి పురిటి నొప్పుల్లోనే యశ్వంతరావు అనే కుమారుడ్ని దత్తత తీసుకొని పెంచి పెద్దచేశారు. 1876-77లో మహారాష్ట్రలో భయంకరమైన కరవువచ్చి తిండిలేక ప్రజలంతా ఆకలితో చస్తున్న సందర్భంలో సత్యశోధక్, సమాజ్ అనే సంస్థ ద్వారా అన్నదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. సావిత్రిబాయి పూలేఒక మంచి ఉపాధ్యాయులు మాత్రమేకాకుండా, సమాజ సేవిక మాత్రమే కాదు మంచి కవయిత్రి కూడా. ఆమె రచించిన మొత్తం ఆరుపుస్తకాలు అందులో రెండు కావ్య సంగ్రహాలు. ఆమె రచించినటువంటి కావ్య పుష్పాలు అనే సంపుటి చాలా గొప్పది. కులం, మతం పేరుతో సాగించే దురాచారాలు, దళితులపై, మహిళలపై జరిపిన అవమానాలు, అత్యాచారాల నుండి పీడితులను విముక్తి చేయడం కొరకు ప్రజలకు విద్యాబోధన ప్రారంభించారు.తన సొంత జీవితాన్ని పట్టించుకోకుండా సమాజం పట్ల బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించిన వారు సావిత్రిబాయి పూలే దంపతులు. 1897లో పూణెలో ప్లేగ్‌వ్యాధి ప్రబలంగా వచ్చింది. జీవితాంతం ఇతరుల బాగుకోసం అలుపెరుగక పోరాడిన సావిత్రిబాయి పూలే ప్లేగ్ వ్యాధి సోకి మృత్యువుతో పోరాడలేక 1897 మార్చి 10వ తేదీన తుదిశ్వాస విడిచింది. ●

# కొత్త యేడాది అంత ఈజీ కాదంటున్న ఐఎంఎఫ్ ఎండి

**న్యూఢిల్లీ, జనవరి 2:** 2023 ప్రపంచ దేశాలకు టఫ్‌గానే నడుస్తుందని తెలుస్తోంది. గ్లోబల్ ఎకానమీకి గ్రోత్ ఇంజిన్లుగా ఉన్న అమెరికా, యూరప్, చైనాలకు ఇది కఠినమైన యేడాదిగా ఉండబోతోందని ఐఎంఎఫ్ ప్రతినిధి వెల్లడించారు. ఇది మనం విడిచిపెట్టిన 2022 కంటే కఠినంగా ఉంటుందని ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా 'ఫేస్ ది నేషన్' పేరుతో నిర్వహించిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ప్రపంచంలో మూడు పెద్ద ఆర్థిక వ్యవస్థలైన యుఎస్, యూరోపియన్ యూనియన్, చైనాలు ఏకకాలంలో మందగమనాన్ని చూడడం తీవ్రతకు అద్దంపడుతోందని క్రిస్టాలినా వెల్లడించారు. అందుకే అక్టోబరు నెలలో 2023 ప్రపంచ ఆర్థిక వృద్ధిపై అంచనాలను తగ్గించింది. ధరల ఒత్తిడి నుంచి రష్యా దండయాత్ర వరకు ఉన్న అనేక అంతర్జాతీయ కారణాలు ఆర్థిక వ్యవస్థలను కిందకు లాగుతూనే ఉన్నాయి. గతంలో చైనా అనుసరించిన జీరో కొవిడ్ పాలసీ వల్ల చాలా పరిశ్రమలు నష్టాల ఊబిలో కూరుకుపోయాయి. దీనికి తోడు ఉత్పత్తి మందగించడంతో అంతర్జాతీయంగా ఆ ప్రభావం పడింది. ఈ షాక్ నుంచి దిగ్గజ కంపెనీలు కోలుకోకముందే కరోనా కొత్త వేరియంట్ చైనాను అల్లాడిస్తోంది. రోజూ లక్షల్లో ప్రజలు వైరస్ బారినపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వేల సంఖ్యలో ప్రజలు మరణిస్తున్నారనే వార్తలు మళ్లీ ప్రపంచంలోని ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. యుఎస్ మార్కెట్ ప్రస్తుతం స్టేబుల్‌గా ఉందని, మాంద్యాన్ని నివారించవచ్చని ఆమె అన్నారు. దీనికి తోడు అక్కడ లేబర్ మార్కెట్ కూడా బలంగా ఉన్నట్లు చెప్పారు. ఫెడ్ చర్యలు చేపట్టినప్పటికీ 2022లో అమెరికాలో ద్రవ్యోల్బణం రేటు అమాంతం పెరిగింది. నిర్దేశిత లక్ష్యానికి మూడు రెట్లు రేటు చేరుకోవడం ఆందోళనకు దారితీసింది. ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి ఫెడ్ వడ్డీరేట్లను ఎక్కువ కాలం కఠినంగా ఉంచవలసి ఉంటుందని జార్జివా చెప్పారు. 1980 తర్వాత ఇంత దూకుడుగా రేట్లను పెంచడం ఇప్పుడు కొనసాగుతోంది. వడ్డీరేటు ఏకంగా మార్చిలో సున్నా నుంచి 4.50 శాతానికి పెంచడం జరిగింది.

# రెండు కోట్ల కుటుంబాలే లక్ష్యంగా 'దీదీ రక్షా కవచం' వినూత్న కార్యక్రమం

## ప్రారంభించిన బెంగాల్ సిఎం మమతాబెనర్జీ



**కోల్‌కతా, జనవరి 2:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో త్వరలో పంచాయతీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా టిఎంసి అధ్యక్షురాలు, ముఖ్యమంత్రి మమతాబెనర్జీ సోమవారం ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు నెలల కాలంలో రాష్ట్రంలోని రెండు కోట్ల కుటుంబాలకు చేరేలా 'దీదీ రక్షా కవచం' పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి చేరేలా దాదాపు 3.5 లక్షల మంది వలంటీర్లు కార్య క్షేత్రంలోకి దిగనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మాట్లాడుతూ.. ఇంటివద్దకే ప్రభుత్వం పేరిట ప్రజల చెంతకు ప్రభుత్వ సేవలను ఎలాగైతే చేరవేయగలిగామో అలాగే ప్రస్తుతం పార్టీ స్థాయిలో కూడా రాష్ట్రంలోని ప్రతి గడపను తట్టేలా ఓ కొత్త కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ క్రమంలో భాగంగా పార్టీ వలంటీర్లు ప్రభుత్వం చేపడుతున్న 15 ప్రధాన పథకాలను, వాటి ప్రయోజనాలను ప్రజలకు చేర్చేందుకు శ్రమిస్తారని ఆమె అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్‌యోజన కేటాయింపులకు సంబంధించి పంచాయతీ స్థాయిలో చోటుచేసుకున్న అక్రమాలపై ఇటీవల నిరసనలు తదితర కుంభకోణాలతో ప్రభుత్వం సతమతమవుతున్న తరుణంలో ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఓ కార్యక్రమం చేపట్టారు. అయితే పంచాయతీ స్థాయిలో అవినీతి అంశాన్ని ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ పంచాయతీలకు నేరుగా కేంద్రం నుంచి నిధులు అందుతాయన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానిది కేవలం ప్రేక్షక పాత్రే అని, అయితే ఆ నిధుల విషయంలో ప్రభుత్వానికి పర్యవేక్షణ ఉంటుందని, ఏదైనా అవినీతి ఆరోపణలు వస్తే వాటిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదిక పంపుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా టిఎస్‌సి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ.. స్థానిక స్థాయిలో ఓ శిక్షణా శిబిరం ఏర్పాటుచేస్తామని, అలాగే మొబైల్ అప్లికేషన్ అభివృద్ధి పరిచామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఈ నెల 11వ తేదీకన్నా ముందే ఉంటుందన్నారు. ఇదిలా ఉండగా టిఎంసి నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధ్యక్షురాలు మమతాబెనర్జీ మాట్లాడుతూ బిజెపితో తానెప్పుడూ నేరుగా సంబంధాలు నెరపలేదన్నారు. ప్రజల మధ్య విభేదాలు తలెత్తేలా బిజెపి సిద్ధాంతం, భావజాలం ఉంటుందని, పైగా ఆ పార్టీ నాయకులు దేశ చరిత్రను, సంస్కృతి సంప్రదాయాలు, చివరకు భౌగోలికంగాను మార్పులు తెచ్చేందుకు యత్నిస్తున్నారని అన్నారు. ఈ యేడాది జనవరి 1వ తేదీకి తృణమూల్ కాంగ్రెస్ పార్టీ (టిఎంసి) ఆవిర్భవించి పాతికేళ్లు పూర్తయ్యాయని పార్టీ అధ్యక్షురాలు మమతాబెనర్జీ అన్నారు. తమ పార్టీ సర్వతా దేశ ఐక్యతకు, సమాఖ్య విధానం బలోపేతానికి కృషి చేసిందన్నారు. రాష్ట్రంలో బిజెపి, వామపక్షాల మధ్య అవినాభావ సంబంధం, అవగాహన ఉందని ఆమె ఆరోపించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ కూడా విధ్వంసకర విధానాలను అవలంబించలేదన్నారు. ఇకపోతే.. మమతాబెనర్జీ తన రాజకీయ పోరాటాలు గుర్తు చేసుకుంటూ.. తాను కాంగ్రెస్ పార్టీని వీడి 1998లో ఎందుకు తృణమూల్ కాంగ్రెస్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అప్పుడు పుచ్చకాయ మారిదిగా లోపల ఎరుపుదనం, పైన మాత్రం ఆకుపచ్చదనంలా ఉండేనని ఆమె వ్యాఖ్యానించారు.



# విదేశీయులకు షాక్ ఇచ్చిన కెనడా

## నివాస స్థలాల కొనుగోలుకు రెండేళ్లపాటు నిషేధం

**కెనడా, జనవరి 2:** కెనడాలో ఉండే విదేశీయులకు ఆ దేశ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తమ దేశంలో విదేశీయులు నివాస స్థలాలు కొనుగోలు చేయకుండా రెండేళ్లపాటు నిషేధం విధించింది. ఈ నిబంధన జనవరి 1, 2023 నుంచి అమల్లోకి వచ్చింది. కెనడాలో స్థానికులకు ఇల్లు దొరకడం లేదు. దీంతో విదేశీయులు ఇళ్లు కొనకుండా ఉండేందుకు రెండేళ్లపాటు నిషేధం విధించారు. ఈ నిషేధం కేవలం గృహాలకు మాత్రం వస్తుందని తెలిపింది. వేసవి కాటేజీని వంటి వినోద ఆస్తులకు ఈ నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. 2021 ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాన మంత్రి జస్టిస్ ట్రూడో ఈ తాత్కాలిక రెండేళ్ల నిషేధాన్ని ప్రతిపాదించారు. కెనడియన్లకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగినప్పుడు ట్రూడో ఈ హామీ ఇచ్చారు.' కెనడాలో రియల్ ఎస్టేట్, గృహాల నిర్మాణం, అమ్మకం సంపన్న సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులకు లాభదాయకంగా ఉంది' అని లిబరల్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించింది. కెనడియన్లకు ఇళ్లు దొరకాలంటే తాత్కాలిక నిషేధం విధిస్తామని హామీ ఇచ్చింది. 2021 ఎన్నికల విజయం తర్వాత ఆ పార్టీ నుంచి ప్రధానిగా ఎన్నికైన ట్రూడో విదేశీయులు ఇల్లు కొనడాన్ని నిషేధించారు. కెనడాలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు బ్యాంకు ఆఫ్ కెనడా వడ్డీరేట్లను పెంచింది. దీంతో అక్కడ రియల్ ఎస్టేట్ బిజినెస్ కాస్త తగ్గింది. కెనడియన్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ప్రకారం, సగటు ఇంటి ధరలు 2022 ప్రారంభంలో 8,00,000కెనడా డాలర్ కంటే ఎక్కువ గరిష్ట స్థాయి నుంచి గత నెలలో కేవలం 6,30,000 కెనడా డాలర్‌కి పడిపోయాయి. జాతీయ గణాంక ఏజెన్సీ ప్రకారం కెనడాలో గృహ యాజమాన్యంలో ఐదు శాతం కంటే తక్కువ ఉన్న విదేశీ కొనుగోలుదారులపై నిషేధం విధించడం వల్ల గృహాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉంది. కెనడా మార్ట్‌గేజ్ అండ్ హౌసింగ్ కార్పొరేషన్, నేషనల్ హౌసింగ్ ఏజెన్సీ జూన్ నివేదికలో 2030 నాటికి దాదాపు 19 మిలియన్ హౌసింగ్ యూనిట్లు అవసరమవుతాయని పేర్కొంది.

# 66.53కోట్ల వైరస్ కేసుల్లో 63.71 కోట్లమంది రికవరీ

## ప్రపంచంలో 66.98 లక్షల మంది మృతి

**జెనీవా, జనవరి 2:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ విజృభిస్తున్నాయి. చిన్న చిన్నదేశాలకు వ్యాక్సిన్ సరఫరా అరకొరగానే ఉండటంతో ఈదేశాల్లోనే కేసులు కొత్తకేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 66.53కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 66.98 లక్షలమంది చనిపోయారు. మరో 40,732 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.15కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 24.30 కోట్లమందికి కరోనాసోకి 19.82 లక్షలమందిచనిపోయారు. మరో 7508 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.15కోట్లమందికికరోనాసోకి వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9712 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.74 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 12,179 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.21 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో కరోనాబాధితులు 6.69 కోట్లకుపెరిగారు. వారిలో 13.42 లక్షలమందిచనిపోయారు. మరో 10,344 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంటే రికవరీలు 6.43 కోట్లకుపైగా నమోదుకాగా ఇప్పటికీ 12.14 లక్షలమందికి ఆందోళనకరపరిస్థితిలో ఆరోగ్యం ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,345 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,081 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 23,389 మంది చనిపోయారు. రికవరీలు 1.33కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,66,870 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



# పార్లమెంటులో ప్రచండ విశ్వాసపరీక్ష ఈనెల 10న ప్రత్యేక సమావేశం

**ఖాట్మండు,జనవరి 2:** నేపాల్‌ప్రధానమంత్రి ప్రచండ ఈనెల పదవ తేదీ పార్లమెంటులో విశ్వాసపరీక్షను ఎదుర్కొనాల్సి ఉంది. 68 ఏళ్ల సిపిఎన్ మావోయిస్టు కేంద్రనాయకుడు ప్రధానిగా మూడోసారి గతనెల 26వ తేదీ ప్రమాణస్వీకారంచేసిన సంగతి తెలిసిందే. నేపాలి కాంగ్రెస్‌తో ఎన్నికల ముందు జరిగిన అవగాహన పొత్తులనుంచి బైటికి వచ్చి విపక్ష నాయకుడు కెపిశర్మ ఓలితో చేతులు కలిపి ఎన్నికల్లో విజయం సాధించారు. సోమవారం ప్రచండ పార్లమెంటు సెక్రటేరియట్‌కు ఈనెల పదవ తేదీ విశ్వాసపరీక్షకు అజెండా సిద్ధంచేయాలనివిజ్ఞప్తిచేసారు. ప్రధాని ఇందుకు సంబంధించి పార్లమెంటు సచివాలయానికి లేఖను కూడా రాసినట్లు సెక్రటేరియట్ ప్రతినిధి రోజనాథ్‌పాండే తెలిపారు. ప్రధానిగా ప్రమాణంచేసిన నెలరోజులలోపు ఎవ్వరైనా విశ్వాసపరీక్షను ఎదుర్కొనాల్సి ఉంటుంది. అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి కొత్తపార్లమెంటు తొలి సమావేశాన్ని ఈనెల 9వ తేదీ నిర్వహించాలని సూచించారు. గడచిన నవంబరు 20వ తేదీ ఎన్నికలు ముగిసాయి. పార్లమెంటు మొట్టమొదటిసమావేశం ప్రచండ నియామకం జరిగిన తర్వాత దవ తేదీ జరుగుతోంది. 275 మంది సభ్యులున్న పార్లమెంటులో 169 మంది మద్దతున్నదని సంతకాలతోకూడిన లేఖను ప్రచండ రాష్ట్రపతికి అందచేయడంతో ఆయన్ను నామినేట్‌చేసారు. సభలో స్పష్టమైన మెజార్టీ రావాలంటే ఆయనకు 138 మంది ఓట్లమద్దతు అవసరం అవుతుంది. అంతేకాకుండా ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏడుపార్టీల మద్దతును కూడగట్టారు. వీటిలో కెపిశర్మ ఓలి కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌నేపాల్ యూనిఫైడ్ మార్క్సిస్టు లెనినిస్ట్, కొత్తగా అవతరించిన రాష్ట్రీయ స్వతంత్రపార్టీల మద్దతు కూడా ఉన్నాయి.

# ఢిల్లీ మహిళను ఢీకొట్టి ఈడ్చుకెళ్లిన ఘటన వెలుగులోకి విస్తుపోయే నిజాలు

**న్యూఢిల్లీ, జనవరి 2:** ఢిల్లీలో 20 యేళ్ల యువతిని కారుతో ఢీ కొట్టి ఈడ్చుకెళ్లిన దారుణ ఘటన యావత్తు దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ అమానుష ఘటనపై అధికారులు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్న ఢిల్లీ పోలీసులు, విచారణలో ప్రత్యక్ష సాక్షి చెబుతున్న విషయాలను విని ఒక్కసారిగా షాక్‌కి గురయ్యారు. అలాగే సిసిఫుటేజీ దృశ్యాలు కూడా నివ్వెరపోయేలా ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ మేరకు ఈ ఘటనని చూసిన ప్రత్యక్ష సాక్షి దీపక్ దహియా మాట్లాడుతూ, ఈ ఘటన తెల్లవారుజామున 3.30 గంటలకు జరిగినట్లు తెలిపాడు. అతను తన మిఠాయి షాపు వద్ద ఉండగా, సుమారు వంద కిలోమీటర్ల దూరంలో పెద్ద శబ్దం వచ్చింది. కారు టైరు పేలిందనుకున్నా, కానీ కారు కదిలినప్పుడూ ఒక మృతదేహం కనిపించింది. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాను. తాను పెద్దగా అరుస్తూ వాహనాన్ని ఆపేందుకు మోటారు బైక్‌తో వెంబడించి యత్నించాను, కానీ వారు వాహనాన్ని ఆపలేదు. సుమారు గంటన్నర పాటు ఆ యువతి మృతదేహాన్ని 20 కిలోమీటర్ల దూరం ఈడ్చుకెళ్లారని తెలిపాడు. వారు యూటర్న్ తీసుకుని పదే పదే డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లిపోయినట్లు వెల్లడించాడు. ఇది కేవలం ప్రమాదం కాదని దహియా నొక్కి చెప్పాడు. అంతేకాకుండా సుమారు గంటన్నర తర్వాత, కంఝవాలా రోడ్డులోని జ్యోతి గ్రామ సమీపంలో కారు నుంచి మృతదేహం వేరయ్యిందని, ఆ తర్వాత నిందితులు అక్కడ నుంచి పారిపోయారని చెప్పాడు. ఈ మేరకు ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ హరేంద్ర కుమార్ సింగ్ మాట్లాడుతూ కారు ఢీ కొట్టడంతో యువతి స్కూటీ నుంచి పడిపోయిందని, ఆ తర్వాత చాలా దూరం వరకు ఈడ్చుకెళ్లినట్లు తెలిపారు. వాహనం రిజిస్టర్ నంబర్ ఆధారంగా నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే వాహనం కిటికీలు మూసి ఉన్నాయి. పైగా సంగీతం బిగ్గరగా వస్తుందున తమకు ఏం జరిగిందో తెలియలేదని నిందితులు చెబుతున్నారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసి పరారయ్యినట్లు పోలీసులకు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 173, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,78,822

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 173కేసులు నమోద య్యాయి. మృతి ఇద్దరు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,78,822కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,445మంది కోలుకోగా 2670మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,679కి చేరగా, 79,88,101మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,520కి చేరింది. అందులో 67,55,518మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,074 చేరింది. అందులో 40,31,440మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళ నాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,444కి చేరింది. అందులో 35,56.309 మంది కోలుకున్నారు.



# ఆకాశంలో ఢీకొన్న రెండు హెలికాప్టర్లు, ముగ్గురు మృతి

**బ్రిస్బెన్, జనవరి 2:** ఆకాశంలో ప్రయాణిస్తున్న రెండు హెలికాప్టర్లు ఒకదానినొకటి ఢీకొట్టుకున్న సంఘటన ఆస్ట్రేలియాలో జరిగింది. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ రాష్ట్రంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఓ హెలికాప్టర్‌లోని ముగ్గురు ప్రయాణికులు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. ఓ హెలికాప్టర్ ప్రమాదం నుంచి బయటపడి సురక్షితంగా ల్యాండింగ్ అవడంతో పెను ప్రమాదం తప్పినట్లు పేర్కొంది. రాజధాని బ్రిస్బెన్‌కు 45 కిలోమీటర్ల దూరంలోని గోల్డ్‌కోస్ట్ బీచ్ సమీపంలో రెండు హెలికాప్టర్లు ఢీకొట్టుకున్నట్లు తెలిపింది. ఆ ప్రాంతం అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక ప్రాంతంగా ఉంది. ఆస్ట్రేలియాలో సెలవు దినాలు కావడంతో జనవరిలో భారీగా జనం తరలి వస్తారు. ప్రమాదం జరిగిన క్రమంలో బీచ్‌లోని సీ-వరల్డ్ డ్రైవ్‌ను మూసివేశారు అధికారులు, వైద్య సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు క్వీన్స్‌ల్యాండ్ అంబులెన్స్ సర్వీసు తెలిపింది.



# స్పోర్ట్స్ స్టేడియంలో ఉద్యోగ పరీక్ష

## 1167 ఖాళీలకు 32 వేల మంది హాజరు

**ఇస్లామాబాద్, జనవరి 2:** సాకర్ మ్యాచ్ లేదా క్రికెట్ మ్యాచ్ చూడటం కోసం ప్రేక్షకులతో స్టేడియంలు నిండిపోవడం చూశాం..పాకిస్థాన్‌లో మాత్రం ఓ ఉద్యోగ రాతపరీక్ష కోసం ఇస్లామాబాద్‌లోని జిన్నా స్పోర్ట్స్ స్టేడియం నిండిపోయింది. 32 వేలమంది అభ్యర్థులు హాజరు కావడంతో మైదానం నిండిపోయింది. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మరోవైపు ఈ పరిస్థితి పాక్‌లో నిరుద్యోగ సమస్యకు అద్దం పడుతుంది. ఇస్లాబాబాద్ కానిస్టేబుల్ విభాగంలోని 1167 ఖాళీల భర్తీ కోసం పరీక్ష నిర్వహించారు. గత ఐదేళ్లుగా పోస్టులు భర్తీ చేయకపోవడంతో అభ్యర్థుల సంఖ్య భారీగా పెరిగిపోయింది. పాకిస్థాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ గణాంకాల ప్రకారం ఆ దేశంలో 31 శాతంమంది యువకులు నిరుద్యోగులే. పాకిస్థాన్ జనాభాలో 60 శాతంమంది 30 ఏళ్లలోపువారే. యువతను శ్రామికశక్తిలో భాగం చేయడంలో పాక్ ప్రభుత్వం విఫలమైందనేందుకు ఇది ఓ నిదర్శనం. అంతేగాక మహిళల నిరుద్యోగిత అధికంగా ఉన్నట్లు లెక్కల్లో తేలింది. వృత్తి విద్యలు పూర్తి చేసిన నిరుద్యోగుల్లో 51 శాతం మహిళలు కాగా, 16 శాతం పురుషులు. అంటే..ఆ దేశంలో లింగ వివక్ష ఏస్థాయిలో ఉందో తెలియజేస్తోంది.

పాకిస్థాన్ ద్రవ్యలోటు ఆ దేశ జిడిపిలో 5.3 శాతానికి చేరింది. పాక్‌లో వంటనూనె ధర 130 శాతం పెరిగింది. అలాగే ఇంధన ధరలు 45 శాతం పెరిగాయి. 2021 జులై నుంచి పాక్ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 12 శాతం నష్టపోయింది.

# సార్వభౌమత్వం డిమాండ్ వదులుకుంటేనే ఉల్ఫా(ఐ)తో చర్చలు

## అసోం సిఎం హిమంతబిస్వశర్మ

**గౌహతి, జనవరి 2:** యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం ఇండెపెండెంట్ సంస్థతో శాంతి చర్చల విషయంలో అసోం ముఖ్యమంత్రి హిమంతబిస్వశర్మ స్పష్టత ఇచ్చారు. అసోంకు సార్వభౌమత్వం కల్పించాలన్న డిమాండ్‌ను ఆ సంస్థ చీఫ్ పరేశ్‌బరూవా వదులుకుంటేనే చర్చలు సాధ్యమని, లేదంటే ఆ సంస్థతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని హిమంత తేల్చి చెప్పారు. ప్రభుత్వంతో శాంతి చర్చలకు తాను సిద్ధమంటూ పరేశ్ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో హిమంత వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఉంది.' చర్చలు జరపడమనేది పెద్ద విషయం కాదు. చర్చల టేబుల్ దగ్గరకు వారిని తీసుకురావడమే కష్టమైన పని. సార్వభౌమత్వం డిమాండ్ పట్టుకొని వేలాడుతున్నంతకాలం ఉల్ఫా(ఐ)తో చర్చలు జరపడం అసాధ్యం అని హిమంత అన్నారు. అయితే, సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టడానికి తన ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. అసోంలో జరిగిన ఆందోళనల వల్ల ఇప్పటికే 10వేలమంది చనిపోయారని, వారందరికీ పరేశ్ ద్రోహం చేసినట్లేనని హిమంత విమర్శించారు. పరేశ్ బరూవాకు చైనా మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఆయన చైనా, మయన్మార్ సరిహద్దు నుంచి కార్యకలాపాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

# కాంబోడియాలో 108 మీటర్ల ఎత్తయిన బుద్ధవిగ్రహం

**నాంపెన్:(కాంబోడియా), జనవరి 2:** ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన బుద్ధవిగ్రహాన్ని కాంబోడియా వాణిజ్య వేత్త ఒకరు నిర్మిస్తున్నారు. 40 మిలియన్ డాలర్ల ఖర్చుతో కూడిన ఈ విగ్రహం ఏర్పాటయితే ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన విగ్రహంగా రూపుదిద్దుకుంటుంది. నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు కానీ పర్యా వరణ మంత్రిత్వశాఖ క్లియరెన్సుల కోసం దరఖాస్తులుచేసింది. కాంబో డియా కళలు సాంస్కృతిక మంత్రిత్వ శాఖతో కలిసి ఈ విగ్రహం ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు కాంబోడియా వ్యాపారవేత్త సాక్‌కాంగ్ తెలిపారు. కాంబో డియా శిల్పకళను ఉట్టిపడేలా ఈ విగ్రహాన్ని నిర్మించేందుకు నిర్ణయిం చారు.



బుద్ధవిగ్రహాకృతి కూడా కాంబోడియా శిల్పకళా న ఐపుణ్యంతోనే తయారవుతుంది. సోఖా హోటల్‌గ్రూప్ యజమానికగా సాక్‌కాంగ్ కాంబోడియాలో అతిపెద్ద వ్యాపారవేత్తగా ఉన్నారు. ఆయనే స్వయంగా 108 మీటర్ల ఎత్తయిన బుద్ధ విగ్రహాన్ని బోకోర్ పర్వతంపై ఏర్పాటుకు ప్రతిపాదనలుచేసారు. ఈ విగ్రహం మొత్తం 500 వ్యవసాయ క్షేత్రాలను కవర్‌చేస్తుందని అంచనా. విగ్రహనిర్మాణంపూర్తిచేస్తే ప్రపంచంలో మొట్టమొదటి ఎత్తయిన బుద్ధవిగ్రహంగా కాంబోడియా విగ్రహం రికార్డవుతుంది. అయితేఈ విగ్రహ నిర్మాణం ఎప్పటిలోపు పూర్తవు తుందనేది వ్యాపారవేత్త వివరాలను వెల్లడించలేదు. ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు మాత్రమే వెల్లడించారు.

# పెద్దనోట్ల రద్దు లక్ష్యాలు నెరవేరాయని సుప్రీంకోర్టు చెప్పలేదు : కాంగ్రెస్

**న్యూఢిల్లీ, జనవరి 2:** పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించిందని చెప్పడం తప్పుదోవ పట్టించడమేనని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ మీడియాతో మాట్లాడారు. నోట్లరద్దు సమయంలో ప్రధాని మోడీ ఏ లక్ష్యాల గురించి చెప్పారో, అవి నెరవేరాయని సుప్రీంకోర్టు తన తీర్పులో చెప్పలేదని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. 2016, నవంబర్ 8న కేంద్ర ప్రభుత్వం రూ.1000, రూ.500 నోట్లను రాత్రికి రాత్రే రద్దు చేసిన విషయం తెలిసిందే. ఆ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడ్తూ.. నల్లధనం వెలికితీయడం, నకిలీ కరెన్సీని చలామణి కాకుండా చేయడం, ఉగ్రవాదులకు నిధులు అందకుండా చేయడం కోసమే పెద్ద నోట్లను రద్దు చేసినట్లు వివరించారు. నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనంలోని ఐదుగురు సభ్యుల్లో నలుగురు సభ్యులు సమర్థిస్తూ తీర్పు ఇవ్వగా, ఒకరు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని గుర్తు చేసిన జైరామ్ రమేశ్..న్యాయమూర్తుల నుంచి భిన్నాభిప్రాయాలు రావడం ప్రభుత్వానికి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. ఆకస్మికంగా నోట్ల రద్దు ప్రకటించడంతో ఆర్థిక లావాదేవీలు స్తంభించి పోయా యని, దాంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా నష్ట పోయాయని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. నోట్ల రద్దు వల్ల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయిందని, లక్షలాది కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయని ఆయన అన్నారు. అందుకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం కూడా నోట్ల రద్దుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై వ్యాఖ్యానించారు.



# మెక్సికో జైలులో డ్రగ్స్‌ముఠా కాల్పులు

## 10మంది పోలీసులు, నలుగురు ఖైదీలు మృతి

**మెక్సికన్ సిటీ, జనవరి 2:** మెక్సికోలోని ఓ జైలులోకి చొరబడిన దుండగులు ఆయుధాలతో జరిపిన కాల్పుల్లో 14మంది మృతి చెందారు. వారిలో 10మంది పోలీసులు కాగా, నలుగురు ఖైదీలని అధికారులు తెలిపారు. మరో 13మంది తీవ్రంగా గాయపడగా, 24మంది అక్కడి నుంచి తప్పించుకొని బయటపడ్డారని అధికారులు వెల్లడించారు. మెక్సికోలోని జుయారెజ్ నగరంలో ఈ ఘటన జరిగింది. ఈ దాడికి పాల్పడింది డ్రగ్స్ ముఠాగా అధికారులు భావిస్తున్నారు. ఘటన గురించి తెలియగానే ప్రభుత్వ సాయుధ బలగాలు అక్కడికి చేరుకొని జైలును తమ ఆధీనంలోకి తీసుకున్నాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామని వారు పేర్కొన్నారు.

# గుండ్లకమ్మ నదిలో ఇసుక తోడే భారీ యంత్రం

## ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్న సమీప గ్రామ ప్రజలు



**ప్రభాతవార్త ప్రతినిధి - ఒంగోలు :** ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వున్న కందుల ఓబులరెడ్డి జలాశం బ్యాక్ వాటర్‌లో ఇసుక తోడేందుకు భారీ డ్రెడ్జర్ యంత్రాన్ని మణికేశ్వర గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ బ్యాక్ వాటర్‌లో దించి వుంచారు. ఇదే యంత్రాన్ని గత నెలలో మల్లవరం సమీపంలో గుండ్లకమ్మ నదిలో దించగా, అప్పట్లో ప్రాజెక్టు అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా వుండగా అద్దంకి మండలంలోని మణికేశ్వరం సమీపంలోని గుండ్లకమ్మ బ్యాక్ వాటర్‌లో ఇసుక తోడేందుకు వినియోగించే డ్రెడ్జర్ యంత్రాన్ని నాలుగు రోజుల క్రితం దించారు. దీనిపై గుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌కు సంబంధించి గుండ్లకమ్మను ఆనుకొని వున్న మణికేశ్వరం గ్రామానికి చెందిన వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులకు గురై ప్రాజెక్టులో నీటిని పూర్తి సామార్థ్యం మేరకు నిలపలేని పరిస్థితి, గత నాలుగు నెలలుగా నెలకొని వున్నది. ప్రాజెక్టు నీటి పూర్తి సామార్థ్యం 3.859 టిఎంసిలు కాగ, మూడు గేట్లు మరమ్మత్తులకు గురి కావడంతో ప్రస్తుతం 1.71టిఎంసిల నీటిని మాత్రమే ప్రాజెక్టులో నిలువ వుంచుతున్నారు. అధికంగా వచ్చిన నీటిని కిందకు వదలివేస్తున్నారు. అయితే మూడు గేట్ల మరమ్మత్తుల విషయం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అని చందంగా మారింది. ప్రస్తుతం 6,7, గేట్ల మరమ్మత్తులకు టెండర్లు ఖరారు చేసి, మరమ్మత్తులు సాగుతున్నాయి. ప్రధానంగా దెబ్బతిన్న మూడవ గేటు మరమ్మత్తుల విషయంలో టెండరు పిలువగా ఎవరు ముందుకు రాలేదు. తిరిగి రెండవ పర్యాయం టెండరు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరిస్థితులు ఇసుకను అక్రమంగా తరలించే వారికి బాగా దోహద పడుతున్నాయి. గుండ్లకమ్మ బ్యాక్ వాటర్ పరివాహాక ప్రాంతంలో ఇసుక నిల్వాలు ఎక్కువగా వున్నాయని గ్రహించిన అక్రమార్కులు పెద్ద పెద్ద యంత్రాలను వినియోగించి నదీ గర్భం నుండి అక్రమంగా ఇసుకను తరలించి సొమ్ము చేసుకునే ప్రయత్నంలో అక్రమార్కులు నిమగ్నమై వున్నారు. గత నాలుగు రోజుల నుండి డ్రెడ్జర్ ద్వారా ఇసుకను తోడి పైపుల ద్వారా బయటకు తరలించేందుకు చాపకింద నీరులా తమ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈవిషయాన్ని పసిగట్టిన పరిసర గ్రామాల వారు కూడ ఇసుక అక్రమ రవాణాకు జరుగుతున్న ఏర్పాట్లును నిసితంగా గమనిస్తున్నారు. ఇసుక తవ్వటం కొరకు గతంలో జెసిబిలను వాడే పరిస్థితి నుండి గుండ్లకమ్మ నది నీటి మధ్య నుండి ఇసుకను తోడే యంత్రాలను దించడంను ఆయా గ్రామ పరిధిలోని ప్రజలు ఈ పనులు సామాన్యులు చేసేవి కావని, వీటి వెనుక బలమైన వారి ప్రోత్సహం వుండి వుంటుందని, చర్చించుకుంటున్నారు. ఈ విషయమై ఇటు బాపట్ల, అటు ప్రకాశం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు కొందరు సిద్ధపడుతున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం :: ప్రాజెక్టు ఎ.ఇ. రామాంజనేయులుగుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో డ్రెడ్జర్ ద్వారా ఇసుక త్రవ్వకాలను అనుమతులు లేకుండా త్రవ్వి తరలిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రాజెక్టు ఎ.ఇ. రామాంజనేయులు ప్రభాతవార్త ప్రశ్నంగా వివరణ ఇచ్చారు. మణికేశ్వరం వద్ద డ్రెడ్జర్ యంత్రాన్ని గుండ్లకమ్మ నదిలో దించిన విషయాన్ని కూడ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఇసుక త్రవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు :: అద్దంకి తహాశీల్దార్ అద్దంకి మండలంలోని మణికేశ్వరం సమీపంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌లో ఇసుక త్రవ్వకాల కొరకు డ్రెడ్జర్ యంత్రాన్ని దించిన విషయం తన దృష్టిలోలేదని అద్దంకి తహాశీల్దార్ జి.వి. సుబ్బారెడ్డి ప్రభాతవార్త వివరణ కోరగా వెల్లడించారు. ఉన్నతాధికారులనుండి ఇసుక త్రవ్వకాల కొరకు ఎటువంటి అనుమతులు లేవుని ఆయన వివరించారు.

# డిజిపి పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్న ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి

## నాకు నా అనుచరులకు ఏమైనా జరిగితే మొదటి ముద్దాయి ఎమ్మెల్యేనే!

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వెల్లడి

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో:** ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వ్యవహారం చూస్తే ధర్మవరం దావూద్ ఇబ్రహీంలా తయారయ్యాడని డిజిపి పేరుతో దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, గుడ్ మార్నింగ్ పేరుతో భూదందా చేస్తున్నాడని, బిజెపి నేత ధర్మవరం మాజీఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ ఆరోపించారు. సోమవారం అనంతపురంలోని తన స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి తన బంధువు అని చెబుతూ ధర్మవరం ప్రాంతంలో బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆయన విమర్శించారు. రిపోర్టర్లు వార్తలు రాస్తే.. బండ బూతులు తిడుతున్నాడని, పాత్రికేయులు చెప్పు కోలేని భాషలో తిడుతున్నారని ఆయన విమర్శించారు. ధర్మవరం ప్రాంతంలో ఎమ్మెల్యే , వారి అనుచరులు చేసిన అక్రమాలు, అవినీతిపై, దౌర్జన్యాలపై హై కోర్టులో ఎన్నోకేసులు వేశారని, అందులో 22 కేసులు ప్రజలకు అనుకూలంగా వచ్చాయన్నారు. మరో నాలుగు కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నాలుగు ఎకరాల స్థలాన్ని చేజిక్కించుకునేందుకు సబ్‌రిజిస్ట్రర్ హరికృష్ణపై ఒత్తిడి తెచ్చారని ఆయన చేయలేదన్న ఉద్దేశ్యంతో ఏదో విధంగా అతనిపై యాక్షన్ తీసుకునే విధంగా చర్యలకు పాల్పడ్డారన్నారు. ధర్మవరం ప్రాంతంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆకృత్యాలు ఎక్కువయ్యాయని, చంపుతానని బెదిరిస్తున్నాడని ఇదేనా నీ సంస్కృతి, ఇదేనా నీ భాష, ఎక్కడ చదువుకున్నావ్ అంటూ ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ధర్మవరం ఎమ్మెల్యే, వారి అనుచరులు దాడులకు పాల్పడితే నాకు గానీ, నా అనుచరులకు ఏమైనా జరిగితే మొదటి ముద్దాయి ఎమ్మెల్యేనే అవుతాడని ఆయన విమర్శించారు. నా అనుచరులు ఆరు మందిపై విచక్షణ రహితంగా దాడులు చేసిన 30 మందికి ధర్మవరం చెరువు లోతట్టుప్రాంతంలో ఒక్కొక్కరికి 2 సెంట్ల చొప్పున విలువైన భూమి ఇవ్వడంతోపాటు ఒక్కొక్కరికీ లక్ష నజరానా ఇచ్చాడని ఆయన విమర్శించారు. మా అనుచరులపై దాడులకు పాల్పడుతున్న వారిపై ధర్మవరం పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ధర్మవరం ఎక్సైజ్ సిఐ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన ఎమ్మెల్యే అనుచరులను పట్టుకుని స్టేషన్‌లోకి వేస్తే స్టేషన్‌పై దాడి చేసి విడిపించుకు వెళ్లారన్నారు. ధర్మవరం వాళ్లంతా తింగరోళ్లని ఎమ్మెల్యే అంటుంటారని, అయితే ధర్మవరం ఎమ్మెల్యే మాత్రం వలస పక్ష అని ఆయన శింగనమల నియోజకవర్గం నుంచి వచ్చాడని ఆయన విమర్శించారు. గుడ్ మార్నింగ్ పేరుతో రోజు ఉదయాన్నే ధర్మవరంలో తిరుగుతూ ప్రైవేట్ భూములపై కన్నేసి నయానా భయాన పద్ధతులతో బెదిరించి ఆక్రమించుకుంటున్నారన్నారు. గుడ్‌మార్నింగ్ పేరుతో ప్రజా సమస్యలను గుర్తించి ఎక్కడైనారోడ్లు వేశావా, ఎక్కడైనా డ్రైనేజీలునిర్మించావా అంటూ ఆయన నిలదీశారు. ధర్మవరం నియోజకవర్గంలో 20, 30వేల ఇళ్లపట్టాలు ఇచ్చామని ఎమ్మెల్యే చెప్పుకుంటున్నారని, అయితే ఎక్కడ భూ సేకరణ చేశాడో.. ఎక్కడ భూములు కొన్నాడో.. చెప్పాలన్నారు. నేను ఇళ్లపట్టాలు ఇచ్చిన దాన్ని, నేను భూసేకరణ చేసిన దాన్ని కూడా తాను చేసినట్లు చెప్పుకుంటున్నాడని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే సోదరుడు కంకర మిషన్ పెట్టుకున్నాడని ఆ కంకరే ప్రజలందరూ కొనాలని ఎమ్మెల్యే హుకుం జారీ చేశాడన్నారు. అనంతపురం చుట్టు పక్కల టిప్పర్ కంకర 9వేలు ఉంటే, ధర్మవరంలో టిప్పర్ కంకర 15వేలు నడుస్తోందన్నారు. రెండింతల రేట్లతో ఆ కంకరే కొనాలని అందరిపైనా అజమాయిషీ చేయడం ఎంత వరకు సబబు అన్నారు. దీనికి కూడాపోలీసుల అండదండలు ఉన్నాయన్నారు. ఇసుక రీచ్‌లకు ప్రభుత్వం ఒకప్రాంతంలోఅనుమతులు ఇస్తే, మరొక ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలించి భారీ డబ్బులు ఆర్జించుకుంటున్నారన్నారు. జగనన్న లే ఔట్లలో సెంటు 3 లక్షలప్రకారం పెట్టాడని, ఎవరూ కొనుగోలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ధర్మవరంలో జగనన్న లే ఔట్లపక్కన ప్రవేట్ ప్లాట్లు వేసి బలవతంగా ప్లాట్లను ధర్మవరంలోని వారికి విక్రయిస్తున్నారని ఇది 75 కోట్ల స్కామని, ఆ ప్రైవేట్ స్థలాలకు 1బిలు కూడా లేవని అహుడ ఎలా అనుమతి ఇచ్చిందో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. జగనన్న లే ట్ల పక్కన ప్రైవేట్ స్థలాల్లో బలవంతంగా కొనుగోలు చేశారని, ఆ కొనుగోలు చేసిన వారందరూ నువ్వుమనస్ఫూర్తిగా ఆ స్థలాలు కొనుగోలు చేశామని కాణిపాకం వినాయక స్వామి వద్ద ప్రమాణం చేస్తేరాజకీయాల నుంచి తప్పుకుంటానని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వెల్లడించారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా॥మేరుగ నాగార్జున

# దళితులకు అన్ని విధాలా ప్రభుత్వం అండ!

## - రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా॥మేరుగ నాగార్జున

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 2 ప్రభాతవార్త:** వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి దళితులకు అన్ని విధాలా అండగా ఉంటోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా॥మేరుగ నాగార్జున హర్షం వ్యక్తంచేశారు.సోమవారం తిరుపతి సమీపంలోని తొండవాడ కేశవరెడ్డి స్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జేపిసి చైర్మన్ అధ్యక్షతన జిల్లాలోని దళిత నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు.రాష్ట్రంలోని దళితులకు స్మశాన స్థలాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం అభినందనీయమన్నారు.రాజధాని అమరావతిలో 127 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించడం దళితుల ఆత్మగౌరవానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందనడానికి నిదర్శనమన్నారు.దళితులతో పాటు దళిత క్రిస్టియన్లకు స్మశాన స్థలాలను ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.విదేశీ విద్యకు గత ప్రభుత్వం 10 లక్షలు కేటాయిస్తే,ఈ ప్రభుత్వం టాప్ 20 యూనివర్సిటీల్లో చదివే విద్యార్థులకు కోటి రూ॥ల దాకా ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయమన్నారు.గత ప్రభుత్వంలో విదేశీ విద్య అవినీతిపై విజిలెన్స్ ఎంక్వయిరీ నడుస్తోందన్నారు.గత టిడిపి పాలనలో దళితులపై ఎన్నో దాడులు జరిగాయి.దళితులను అవమానించిన చంద్రబాబుకు ఈసారి రాబోవు ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత లేదన్నారు.ఈ సమావేశంలో దళిత నాయకులు పలు అంశాలపై ప్రతిపాదనలు చేశారు.దీనికి స్పందించిన మంత్రి డా॥మేరుగ నాగార్జున..ఖచ్చితంగా వీటన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో దళిత నాయకులు ఎస్వీయూ పాలకమండలి సభ్యుడు మల్లారపు మధు,హరిచౌహాన్ నాయక్,రాజేష్,కుసుమకుమారి,రంగయ్య,ప్రవీణ్, డా॥పి.కళ్యాణ్, సురేష్,సిఎస్ఐ విజయ్,బిషప్ రాబర్ట్,బిషప్ యోబు దేవదానం,రేణిగుంట బాల పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కాపు సంక్షేమసేన ప్రతినిధులు

# హరిరామజోగయ్యకు ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత!

## కాపులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే

## - కాపు సంక్షేమసేన డిమాండ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జనవరి 2 ప్రభాతవార్త:** ప్రభుత్వం కాపులకు ఇస్తామన్న 10 శాతం రిజర్వేషన్ ఇప్పటికీ ఇవ్వనందున దానిని సాధించడం కోసం శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న"కాపు సంక్షేమసేన" రాష్ట్ర అధ్యక్షుడు హరిరామజోగయ్యను అక్రమంగా అరెస్ట్ చేసి ఎక్కడికి తీసుకెళ్లారో కూడా ఈ పోలీసులు చెప్పడం లేదు.ఆయనకు జరగరానిది ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిదని కాపు సంక్షేమసేన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్,కాపు సంక్షేమసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు నేతలతో కలిసి "బలిజల్లారా ఏకం కండి" అనే కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఆర్కాట్ మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం కాపులకు ఇచ్చిన 5 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా ఈ వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు.ఈ ప్రభుత్వ తీరును నిరసిస్తూ జోగయ్య ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే ఆ దీక్షను భగ్నం చేసి ఆయనను ఏలూరు ఆసుపత్రిలో నిర్భందించి హేయమైన చర్యకు దిగిన ప్రభుత్వ తీరును తప్పుపట్టారు.ఇదేవిధంగా నిరంకుశంగా వ్యవహరిస్తే,రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని కాపులంతా ఏకమయ్యి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో డా॥కరుణానిధి,రాజు రాయల్,రాజు రాయల్,హిమవంత్,కలప రవి,హేమ రాయల్,మోహన్,కృష్ణయ్య, ఆనంద్,ఈశ్వర్ రాయల్,రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# జగన్ నాయకత్వంలో కాపులకు సంపూర్ణ న్యాయం

## ఉప ముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,జనవరి02,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో కాపు సామాజిక వర్గానికి సంపూర్ణ న్యాయం జరుగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ తో జోగయ్య ఆమరణ దీక్షకు దిగడం సరైనది కాదన్నారు. కాపు సంక్షేమ సేన పేరుతో ఒక సంఘాన్ని స్థాపించి జనసేనతో అంటకాగుతున్నారని విమర్శించారు. మరోవైపు వంగవీటి మోహనరంగా హత్యకు తెలుగుదేశం, చంద్రబాబు కారణమని జోగయ్య రాసిన పుస్తకంలోనే చెప్పారనే విషయాన్ని గుర్తించాలన్నారు. అటువంటి తెలుగుదేశంతో జత కట్టాలని ప్రయత్నిస్తున్న జనసేనకు కాపు సంక్షేమ సేన వత్తాసు పలకడం దారుణమని మంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. జగన్ నాయకత్వంలో కాపు సామాజిక వర్గానికి సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. కాపులకు ఐదు శాతం రిజర్వేషన్లు అనేదా ఆచరణ సాధ్యం కాదని తెలిసినా తెలుగుదేశం, జనసేనలు కుయుక్తులు పన్నుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ప్రవేశపెట్టిన ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో కాపు సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పటిష్టమైన చర్యలు తీసుకున్నారన్నారు. ప్రత్యేకంగా ఒక కమిటీని వేసి దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, 9 కేంద్ర పాలిత ప్రాంతాలలో ఈ కమిటీ పర్యటించి ఇచ్చిన నివేదిక ప్రకారం ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కు అర్హత కోసం ఆదాయ పరిమితిని రూ.8 లక్షలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. ఫలితంగా 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో 6 నుంచి 7 శాతం వరకూ జనాభా ప్రాతిపదికన కాపు సామాజిక వర్గానికి లబ్ది చేకూరుతోందన్నారు. లేనిపక్షంలో ఇది ఐదు శాతానికే పరిమితం అయ్యేదన్నారు. ఈ విధంగా కాపు సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రయోజనం కల్పించారన్నారు. జోగయ్యతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని, ఆయన గురించి పూర్తిగా తెలుసునని అంత పెద్దాయనను విమర్శించాలనుకోవడం తన ఉద్దేశ్యం కాదన్నారు. ఆయన వాస్తవాలని గ్రహించాలని కోరారు. తెలుగుదేశం, జనసేన పార్టీలకు రాజ కీయ ప్రయోజనం చేకూరేలా వ్యవహరించా లను కోవడం అటువంటి సీనియర్ నాయకుడికి తగదని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ హితవు పలికారు.

# దేశ వ్యాప్తంగా 83 శాతం రైల్వే విద్యుదీకరణ పూర్తి

**గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త:** కంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్బన్ ఫ్రీ ప్లాన్-2030 నాటికి, జీరో స్థాయికి సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగిన రైల్వే మంత్రిత్వ శఖ, జాతీయ స్థాయిలో ఇప్పటి వరకు 83 శాతం మేర విద్యుదీకరణ ప్రాజెక్టు నులనుపూర్తి చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రపంచ రవాణా వ్యవస్థలో 68వేల 103 రూట్‌కిలోమీటర్లు కలిగి నాల్గవస్థానంలో ఉన్న భారతీయ రైల్వే, గత ఏడాది డిసెంబర్‌నాటికి గరిష్టంగా 54వేల220 రూట్‌కిలోమీటర్ల (ఆర్‌కెఎం)రైలు మార్గాన్ని విద్యుదీకరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది డిసెంబర్ 30 నాటికి 7వేల కిలోమీటర్ల రైలు మార్గాన్ని విద్యుదీకరించడం రైల్వే విద్యుత్ శాఖ నిబద్ధతకు నిదర్శనం. దేశంలో స్వాతంత్ర్యానంతరం, 1951 నాటికి కేవలం 388 ఆర్‌కెఎంలు కలిగి ఉన్న భారతీయ రైల్వే, ఏడు దశాబ్దాల కాలంలో 83 శాతానికి చేరుకోవడం విశేషం. దేశ వ్యాప్తంగా 1951 నుంచి దశాబ్దాల వారీగా ఇప్పటి వరకు పూర్తి అయిన రైలుమార్గం వివరాలు ఇలా ఉన్నాయి. 1951-61 దశాబ్దకాలంలో 360 రూట్ కిలోమీటర్లు, 1961-71ల మధ్య 2,958 ఆర్‌కెఎంలను, 1971-81 దశాబ్దంలో 1,639 ఆర్‌కెఎంలను, 1981-91 దశాబ్దంలో 4,623 ఆర్‌కెఎంలను, 1991-2001లో 4,888 ఆర్‌కెఎంలను, 2001-11లో 4,751 ఆర్‌కెఎంలు, 2011-22 దశాబ్దంలో అత్యధికంగా 34,613 ఆర్‌కెఎంలను పూర్తి చేయడం గమనార్హం. దేశంలో తొలి నాలుగు దశాబ్దాలలో 1951-61 నుంచి 1971-81ల మధ్య నత్తనడకన జరిగిన విద్యుత్ రైలు మార్గం పనుల కారంగాకేవలం 5,345 ఆర్‌కెఎంలను మాత్రమే విద్యుదీకరించగా, దేశంలోరాబోయే భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ, కేంద్ర ప్రభుత్వం విద్యుదీకరణపై ప్రత్యేక దృష్టిసారించడంతో 1981-91 దశాబ్దం నుంచి విద్యుదీకరణ పనులు వేగం పుంజుకున్నాయి.

దీంతో 1981-91 నుంచి 2011-22 దశాబ్దాల మధ్య ఏకంగా 48, 87 ఆర్‌కెఎం విద్యుదీకరించడం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 68,103 రూట్ కలోమీటర్ల రైలు మార్గంలో ఇప్పటి వరకు మొత్తం 54,220 రూట్ కిలోమీటర్లను విద్యుదీకరించి గత ఏడాది డిసెంబర్ నాటికి గరిష్టంగా 83 శాతం మేర విద్యుత్ రైలు మార్గం పనులను పూర్తి చేసింది.

# శ్రీ సీతాసమేత కోదండ రామస్వామి ఉత్తర ద్వార దర్శనం



ఇంద్రకీలాద్రి ఉపాలయం సీతారామచంద్ర స్వామి ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటున్న ఆలయ ఇవో, అధికారులు

**ఇంద్రకీలాద్రి, జవనరి 2, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి ఉపాలయమైన గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, సీతానగరంలో వెలసిన శ్రీ సీతాసమేత కోదండ రామస్వామి ఉత్తర ద్వార దర్శనం ఇంద్రకీలాద్రి ఆలయ ఇవో డి.భ్రమరాంబ శ్రీ సీతా సమేత కోదండరామస్వామి వార్లను ఉత్తర ద్వారం నుండి దర్శించుకున్నారు. ఈ క్రమంలో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, తీర్థప్రసాదములు అందచేశారు. సోమవారం ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

# పురుగుమందు పిచికారితో మృతి చెందిన గొర్రెపిల్లలు

## గొర్రెపిల్లల మృతికి కారకులైన వారిపై కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేస్తున్న స్థానికులు



**జగ్గయ్యపేట, జనవరి 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి గ్రామంలో నిర్లక్ష్యంగా పురుగుమందును పిచికారిచేయటం వలన తమకు చెందిన రెండు గొర్రెపిల్లలు మృతి చెందాయని, చిల్లకల్లు పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోలేదని, గొర్రెల మృతికి కారకులైన వారు తమను బెదిరిస్తున్నారని పేర్కొంటూ పసుమర్తి విజయలక్ష్మి అనే మహిళ విజయవాడ సిటి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. ఈమేరకు సోమవారం స్థానిక విలేకరులకు తన గోడు వెల్లబోసుకున్నారు. ఎస్‌బిఐ నుండి గొర్రెల పెంపకానికి రూ.1.60 లక్షలు రుణం పొంది 15 గొర్రెపిల్లలను కొనుగోలుచేసి వాటిని తాము పెంచుకుంటున్నామని, తమ గొర్రెల దొడ్డికి సమీపంలోగల జామ తోటకు తెగులు వచ్చిందని తోట యజమాని జి రామకృష్ణ ప్రమాదకరమైన క్రిమి సంహారక మందును పిచికారీ చేయిస్తూ తన తోటను దాటి బయటి గడ్డిపై కూడా పిచికారి చేయించిన కారణంగా వాటిని తిన్న గొర్రెపిల్లల్లో రెండు మృతి చెందాయని వివరించారు. జరిగిన సంఘటనపై తాము ప్రశ్నిస్తే తోట యజమాని దురుసుగా ప్రవర్తించారని, దిక్కున్నచోట చెప్పుకోండంటూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

# 12న యువశక్తి బహిరంగ సభ

## - జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న యువశక్తి పేరిట భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వెల్లడించారు. రాష్ట్రంలోని యువత గళం వినిపించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ శ్రీకాకుళం జిల్లా రణస్థలం వేదికగా యువశక్తి సభను విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు యువశక్తి ప్రచారాన్ని అలవాటు పవన్ కల్యాణ్ సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద వారి స్ఫూర్తితో రణస్థలంలో యువశక్తి తమ తడాఖా చూపించబోతోంది. జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరం సభకు యువతీ,యువకులు అందరు ఆహ్వానితులేనన్నారు.ఉత్తరాంధ్రవాసుల వలసలు,ఉపాధి లేమి, విద్యావకాశాలు,వ్యాపార అవకాశాలుచ ఇతర సమస్యలపై సమగ్రంగా యువత అభిప్రాయాలు తెలియజేసేందుకు ఈ యువశక్తి కార్యక్రమం వేదిక కానుంది.ఉత్తరాంధ్ర పరిస్థితులు, సమస్యలతో పాటు కష్టాల నుంచి విజయాలు సాధించిన వారి గొప్ప స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా ఈ కార్యక్రమం ఉంటుంది."మన యువత,మన భవిత" అనేదే యువశక్తి ప్రధాన నినాదం,ఈ యువశక్తి భారీ బహిరంగ సభను విజయవంతంగా చేద్దాం. అని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్(పీఏసీ) నాదెండ్ల మనోహార్,పీఏసీ సభ్యులు నాగబాబు, పొలిట బ్యూరో సభ్యులు అర్హం ఖాన్,ఉపాధ్యక్షుడు బి.మహేందర్‌రెడ్డి పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.





యువశక్తి పోస్టర్ ఆవిష్కరిస్తున్న పవన్

# కెసిఆర్ పార్టీ ఆంధ్రాలోకి వస్తే అభాసుపాలు కాక తప్పదు: పేర్ని నాని



**విజయవాడ.జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కేసీఆర్ పార్టీ ఆంధ్రాలోకి వస్తే అభాసుపాలు కావడం ఖాయమని ఏపీ సమాచార ప్రసారశాఖ పూర్వపు మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) జోస్యం చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ ఆంధ్రాలో పోటీ చేయడానికి వస్తే ఒరిగేదేమి ఉండదన్నారు.రాష్ట్రంలో ప్రజాశాంతి పార్టీ నాయకుడు కేఏ పాల్‌కుడా 175 స్థానాల్లో పోటీ చేసాడన్నారు.ప్రజలు ఎటువంటి తీర్పు ఇచ్చారో తెలిసిందేనన్నారు.కరెంటు దొంగ కేసీఆర్ రాష్ట్రంలోని వస్తే ప్రజలు అంత అమాయకులు కాదన్నారు.ఎలా గుణపాఠం చెబుతారో ఎదురు చూడమనండి వ్యాఖ్యానించారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు,మంత్రులపై విరుచుకుని పడ్డారు. తెలంగాణా మంత్రులు ఏపీని ఏం ఉద్దరిస్తారని ప్రశ్నించారు.శ్రీశైలం.నాగార్జునసాగర్‌ల నుంచి దొంగ కరెంట్ తీసుకుంటున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ ఏపీలో పోటీ చేయడంలో తప్పు లేదన్నారు. కేఏపాల్ కుడా ఏపీలో పోటీ చేసారు.చాలా కలలు కన్నారు.ఏమైంది.అంత కన్నా ఘోరంగా బిఆర్ఎస్ పరిస్థితి ఉంటుందన్నారు.తెలంగాణా మంత్రులు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారన్నారు.మోడీ.అమిత్‌షా ఎప్పుడొస్తారోనన్నారు. తెలంగాణా మంత్రులు భయంతో ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేసారు.ఏపీకి ద్రోహం చేసింది తెలంగాణా నేతలేనన్నారు.ఏపీని తెలంగాణా నేతలే వెన్నుపోటు పొడుతున్నారని ఆరోపించారు.ఏపీ చెందిన ఆస్తులు పంచారా?,డబ్బులిచ్చారా? విద్యుత్తు బకాయిలు చెల్లించారా? అని పలు ప్రశ్నలు సంధించారు.రాష్ట్రంపై విషం కక్కుతున్న బీఆర్ఎస్‌లోకి వెళ్ళాలనుకునే నేత ఏలాంటి గతి పడుతుందో చూడండన్నారు.తెలంగాణా మంత్రి మల్లారెడ్డికి పిచ్చిపట్టిందన్నారు.ఆయన పార్టీ ఏపీలో 175 స్థానాల్లో పోటీ చేసి గెలుస్తామని కోతలు కోస్తున్నాడన్నారు.పనిపాటా లేని అయిదారుగురు కేసిఆర్‌ను కలిసి రాగానే ఆ పార్టీ ఇక్కడ బలపడుతుందా అన్నారు.ఆ పార్టీలోకి చేరతారని ప్రచారం జరుగుతున్న నాయకులు పరిస్థితి అందరికి తెలుసునన్నారు.రాష్ట్రంలో కందుకూరు పరిణామంతో చంద్రబాబు మారలేదన్నారు.గుంటూరు ముగ్గురు మహిళలను ఆశ చూపించి మీటింగ్ రప్పించి చనిపోవడానికి కారణంగా మారాడన్నారు.ఇప్పుడు అతని అనుకూల మీడియా చంద్రబాబును పక్కకు తప్పించి ఇదంతా ఎన్ఆర్ఐ సంస్థ పని ప్రచారం చేస్తున్నాయన్నారు.చంద్రబాబుకు 2024 చివరి ఎన్నికలన్నారు,తమ పార్టీ ఏపీ సంక్షేమానికి శ్రమిస్తుందని,రాష్ట్రానికే పరిమితమై పనిచేస్తోందన్నారు.

# దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా ఉదయ్‌కుమార్‌రెడ్డి



**గుంతకల్లు రైల్వే, జనవరి 2 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరనల్ మేనేజర్‌గా పి.ఉదయ్‌కుమార్‌రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న అరుణ్‌కుమార్ జైన్‌కు పూర్తి స్థాయి జనరల్ మేనేజర్‌గా పదోన్నతి రైల్వే బోర్డు కల్పించిన విషయం విధితమే. దీంతో గత కొన్నిరోజులుగా ఖాళీగాఉన్న దక్షిణ మధ్య రైల్వే అదనపు జిఎంగా ఉదయ్‌కుమార్ రెడ్డిని నియమిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఉదయ్‌కుమార్‌రెడ్డి నేపథ్యం : యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ 1983లో నిర్వహించిన స్పెషల్ క్లాస్ రైల్వేఅప్రెంటీస్ ద్వారా రైల్వేలో ప్రవేశం పొందిన ఆయన బీహార్‌లోని జమల్పూర్‌లో ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌మెకానికల్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (ఇర్మీ)లో తన శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని 1986లో ఐఆర్ఎస్ఎంఈ క్యాడర్‌లో ఆగ్నేయ రైల్వే జోన్‌లో ఎఎంఈగా తన కెరీర్‌ను ప్రారంభించారు. బెంగుళూరు రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు చైర్మన్‌గా, దక్షిణ మధ్య రైల్వే లాలాగూడ వర్క్‌షాప్ చీఫ్ వర్క్‌షాపు మేనేజర్‌గా, సదరన్ రైల్వే, తిరుచిరాపల్లి డిఆర్ఎంగా, చీఫ్‌వర్క్‌షాప్ ఇంజినీర్‌గా, చీఫ్ మెకానికల్ ఇంజినీర్‌గా, ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చీఫ్ ప్లానింగ్ ఇంజినీర్‌గా, ముఖ్య పరిపాలన అధికారిగా వివిధ హోదాల్లో పనిచేశారు. దేశ విదేశాల్లో నాయకత్వ, స్ట్రాటజిక్ తదితర అంశాలపై శిక్షణపొందిన విశేషం, నైపుణ్యం, అనుభవంగల అధికారిగా గుర్తింపు పొందారు.

# దిశ ఎన్‌కౌంటర్ కేసుపై హైకోర్టులో విచారణ

## ● నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని హతుల తరపు న్యాయవాది వాదనలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన దిశ హత్యాచార కేసులో నిందితుల ఎన్‌కౌంటర్‌పై జస్టిస్ సిర్పూర్‌కర్ కమిషన్ ఇచ్చిన నివేదికపై హైకోర్టులో సోమవారం విచారణ సాగింది. ఈ విచారణలో ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన నిందితుల తరపున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ వృందా గ్రోవత్ తన వాదనలు వినిపించారు. నలుగురు నిందితుల ఎన్‌కౌంటర్ బూటకమని ఆమె వాదించారు. ఈ ఎన్‌కౌంటర్ బూటకమని, పోలీసులు కావాలనే కాల్చిచంపి, కట్టుకథ అల్లారని ఆమె హైకోర్టుకు తెలిపారు. పోలీసు కస్టడీలో వున్న నలుగురు నిందితులను సీన్ రీ కన్‌స్ట్రక్షన్ పేరిట షాద్‌నగర్‌కు సమీపంలోని చటాన్‌పల్లికి తీసుకువెళ్లి అక్కడ కాల్చి చంపారని ఆమె వాదించారు. నిందితుల విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అభ్యంతకరంగా, అమాననీయంగా వుందని కార్వేల్ తెలిపారు. సిసిటివిలో లారీని చూసిన లారీ యజమాని శ్రీనివాస్ రెడ్డి మొదట నిందితులను గుర్తు పట్టారని పోలీసులు తెలిపారని, కానీ కమిషన్ విచారణ స మయంలో దీనికి విరుద్ధంగా పోలీసు లు వాంగ్మూలం ఇచ్చారని ఆమె హైకోర్టు దృష్టికి తెచ్చారు. కీలకమైన విషయంలో పోలీసులు పరస్పరభిన్నంగా వాంగ్మూలాలు ఇవ్వడం గమనించాలని ఆమె తెలిపారు.
నిందితులను పోలీసులు కోర్టుకు అప్పగించాల్సి వుండగా ఏకపక్షంగా అన్యాయంగా కాల్చి చంపడం దారుణమని, ఈ విషయంలో పోలీసులపై చర్యలు తీసుకోవాలని, ఇ ందులో పాల్గొన్న పది మంది పోలీసులపై హత్యానేరం కింద కేసులు నమోదు చేయాలని ఇదే సమయంలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నలుగురి కుటుంబాలను ఆదుకోవాలని ఆమె కోరారు. నిందితుల తరపున ఆమె వాదనలు సోమవారం ముగిశాయి.
ఈ విషయంలో ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించాల్సి వుంది.
ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలను ఈ నెల 23వ తేదీన వినిపించ నున్నారు.
దీంతో ఈ కేసును హైకోర్టు జనవరి 23వ తేదీకి వాయిదా వేసింది.

# గుంటూరు తొక్కిసలాట ఘటనలో ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాసరావుపై కేసు నమోదు

**విజయవాడ,జనవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు తొక్కిసలాట ఘటనలో ఎన్ఆర్ఐఉయ్యూరు శ్రీనివాసరావుపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుసుకున్నట్లు సమాచారం. ప్రవాస భారతీయుడు ఉయ్యూరు శ్రీనివాస్ నేతృత్వంలోని ఉయ్యూరు ఫౌండేషన్ గుంటూరు సదాశివ నగర్‌లోని వికాస్ హాస్టల్ మైదానంలో చీరల పంపిణీ, చంద్రన్న సంక్రాంతి కిట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఆదివారం టీడీపీ అదినేత చంద్రబాబు రాక సందర్భంగా భారీగా జనాన్ని ఆకర్పించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.అయితే చంద్రబాబు ఆలస్యంగా ఈ కార్యక్రమానికి రావడంతో పాటుగా పంపిణీని ఓ వాహనంపై నుంచి ఇచ్చే ఏర్పాట్లు చేసారు.చీరలు పంపిణీ ఆరంభమవుతుందనే హడావిడితో మహిళలు ముందుకు తోసుకుని రావడంతో అక్కడ కొందరు కిందపడటం వారిపై వెనుకవారు దూసుకుని నడవడంతో ముగ్గురు మహిళలు మరణించారు.పలువురు స్త్రీలు గాయపడ్డారు.ముందు పార్టీ కార్యక్రమంగా ఈ పంపిణీ వ్యవహారంపై ప్రచారం జరిగినా దుర్ఘటన అనంతం వ్యవహారం ఎన్ఆర్ఐ సంస్థకు సంబంధించిందిగా టీడీపీ నేతలు వెల్లడించారు.దీంతో పోలీసులు ఉయ్యూరు శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# రైతుల ఖాతాల్లో రూ.265.18 కోట్లు

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** రైతు బంధు కింద 265.18 కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో ఐదవ రోజు సోమవారం రాష్ట్రంలోని 1,51,468 మంది రైతులకు చెందిన 5,30,371.31 ఎకరాలకు సంబంధించి నిధులు విడుదల చేశామన్నారు. రైతుల కళ్లలో ఆనందమే కేసీఆర్ లక్ష్యమని చెప్పారు. ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో వ్యవసాయ రంగ స్వరూపమే మారిపోయిందని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలు చారిత్రాత్మక మైనవన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు చూసి దేశంలోని యావత్తు రైతాంగం భారతీయ రాష్ట్ర సమతి వైపు చూస్తోందన్నారు.



# స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ అంజనేయగౌడ్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా డాక్టర్ ఈడిగ ఆంజనేయగౌడ్‌ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. సిఎం కెసిఆర్ నిర్ణయం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని సోమవారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్ చేతుల మీదుగా డాక్టర్ ఆంజనేయగౌడ్ అందుకున్నారు. తనను చైర్మన్‌గా నియమించినందుకు ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎపి, టిఎస్ మధ్య మరో వివాదం

## సంగమేశ్వరం టూర్‌కు బ్రేక్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** విద్యుత్ బకాయిలు, పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామా లు, శ్రీశైలం విద్యుత్ ఉత్పత్తి, కృష్ణా జలాల నీటి కేటాయింపులు, ఉమ్మడి ఆస్తుల విభజన తదతర అంశాలపై ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వివాదాలు నడుస్తుండగా, తాజాగా మరో వివాదం తెరముందుకు వచ్చింది. కృష్ణా నదిలో ప్రయాణీకులను సంగమేశ్వరానికి తరలించే విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన బోటు నిర్వాహకుల మధ్య ఈ తాజా వివాదం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూలు జిల్లా సోమశిల దగ్గర కృష్ణా నది మధ్యలోనే ఇరు రాష్ట్రాల బోటు నిర్వాహకుల వివాదం చెలరేగి పడవలపై కొట్టుకోవడానికి సిద్ధం కావడంతో ఉద్రిక్త పరిస్థితుల చోటు చేసుకున్నాయి. తెలంగాణ బోట్లను సోమశిల నుండి సిద్ధేశ్వరం వరకే నడపాలని ఆంధ్రప్రదేశ్ బోటు నిర్వాహకులు, సంగమేశ్వరం గుడికి రావద్దని తెలంగాణ బోటు నిర్వాహకులకు సూచించారు. దీనిపై తెలంగాణ బోటు నిర్వాహకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ అందుకు ససేమిరా అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఇరు రాష్ట్రాలకు చెందిన బోట్ల యజమానులు గొడవకు దిగారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలకు సర్దిచెప్పి అక్కడ నుండి పంపించివేశారు. ఈ వివాదం సమసే వరకూ ఇరు రాష్ట్రాల బోట నిర్వాహకులు ఎవరూ పడవలను తిప్పకూడదని పోలీసులు వార్నింగ్ ఇచ్చారు.

# బిఆర్ఎస్‌లోకి మరికొందరు!

≫చేస్తే నిలిపివేస్తామని, మోడీకి ఈ వేదిక మీద నుంచి చెప్తున్నా, విశాఖ ఉక్కును మోడీ అమ్మినా మళ్లీ బిఆర్ఎస్ తిరిగి తీసుకుంటుందని,పబ్లిక్ సెక్టార్‌లో పెట్టుకుంటామని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు.
బిఆర్ఎస్ ఒక భాషకో,ప్రాంతానికో వ్యక్తికో కాదని, ఇది ఒక యజ్ఞమని,కష్టాలు,నష్టాలు రావచ్చని, ఏ గొప్ప పని ప్రారంభించినా అవహేళనలు ఎదురవుతాయని,మనం ప్రారంభించిన తర్వాత హేళన చేయడం ప్రారంభిస్తారని ఆ తర్వాత మన మీద దాడి చేస్తారని,చివరకు మనకు విజయం చేకూరుతుందన్నారు. మనకు భవిష్యత్తులో శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, ఎందుకు బిఆర్ఎస్ అనేది లెక్చరర్లు చెబుతారన్నారు. సంక్రాంతి పండుగ మరుసటి రోజు నుంచి పార్టీ కార్యకలాపాలను విస్తృతి చేస్తామన్నారు. ఏపీ నుంచి వచ్చిన నేతలందరికీ స్వాగతం చెప్పడంతో పాటు చాలా పెద్ద బాధ్యత పెట్టబోతున్నాని తెలిపారు. ఒకప్పుడు స్వాతంత్ర్యానికి పూర్వం రాజకీయాలంటే త్యాగం, జీవితాలను ఆస్తులను,కుటుంబాలను అవసరమైతే ప్రాణ త్యాగం చేసేటటువంటి రాజకీయాలు ఉండేవని పేర్కొన్నారు. ఆ తర్వాత స్వాతంత్ర్యం సిద్ధించిన తొలినాళ్లలో నాటి ప్రధాని నెహ్రూ అధ్వర్యంలో,అంబేద్కర్ మార్గదర్శనంలో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టామన్నాని,చక్కటి ప్రయాణాన్ని మొదలు పెట్టామని కెసిఆర్ గుర్తు చేశారు. వార్షిక ప్రణాళికలు,ఒక విజన్,డైరెక్షన్ ఏ పద్ధతిలో ఈ దేశం ముందుకు పోవాలని చాలా ప్రయత్నాలు జరిగాయి. కొన్ని బాటలు వేయబడ్డాయని. తర్వాత రాజకీయాలు,ప్రజా జీవితంలో అనేక మార్పులు సంభవించాయని తెలిపారు. గత 50 ఏండ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాకు అవగాహన కలిగినటు వంటి భారత దేశం ఏ దశకు చేరుకోవాల్నో చేరుకోలేదని, ప్రజల కోరికలు,స్వాతంత్ర్య ఫలాలు సిద్ధంచలేదని తెలిపారు. మన కంటే అమెరికా,చైనా ముందున్నవని పేర్కొన్నారు. అమెరికా భూభాగంలో 29శాతం మాత్రమే వ్యవసాయ భూములు ఉన్నాయని, 16శాతం మాత్రమే సాగు యోగ్యమైన భూమి చైనాలో ఉందని, కానీ మన దేశంలో 50శాతం భూమి సాగుకు అనుకూలంగా ఉందని, 83 కోట్ల ఎకరాల భూమి ఉంటే అందులో దాదాపు 40కోట్ల ఎకరాల భూమి వ్యవసాయానికి అనుకూలంగా ఉందని కెసిఆర్ తెలిపారు. వ్యవసాయం బాగా,అద్భుతంగా జరగాలంటే సూర్యకాంతి ఉండాలని, అప్పుడే పంటలు పండుతాయన్నారు. సూర్యకాంతి కూడా అపారంగా ఉందని, మన వద్ద మూడు రకాల పర్యావరణ మండలాలు ఉంటాయని, సముద్ర తీర ప్రాంతాల్లో ఉండే వాతావరణం పలు రాష్ట్రాల్లో ఉందని, అతిశీతలంగా ఉండే హిమాలయాలు కూడా ఉన్నాయని, అగ్రో క్లైమాటిక్ కండిషన్‌లో యాపిల్,మామిడి పండుతాయన్నారు. మన దేశంలో ప్రతి ఏడాది ఒక లక్షా 40వేల టిఎంసీల వర్షం కురుస్తోందని, ఇది కేంద్రం చెబుతున్న లెక్క అని, 70వేల టిఎంసీల నీరు పుష్కలంగా ఉందని, పనిచేసేటటువంటి మనుషులు ఉన్నారని తెలిపారు. తగిన పద్ధతిలో ముందుకె వెళ్తే ప్రపంచంలోనే ఉండియా బెస్ట్ ఫుడ్ చైన్ కలిగి ఉంటే కంట్రీగా ఉండాలని తెలిపారు. మన రైతు లోకమంతా బ్రహ్మాండంగా ఉండాలని,కానీ 13 నెలల పాటు రైతులు ధర్నాలు చేసి,ప్రాణాలు కోల్పోయారని కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయాల విలువైన పామాయిల్, కందిపప్పును దిగుమతి చేసుకుంటున్నామని, ఎందుకు ఈ దేశం వంచించబడుతున్నది ఈ దుస్థితి కొనసాగాల్నా లేదు నివారించబడాల్నా.. ప్రజా జీవితంలో ఉండే ప్రతి వ్యక్తి ఆలోచించాలి. మహోజ్వలమైన భారత నిర్మాణం కోసమే బిఆర్ఎస్ మన దేశంలో స్థాపిత విద్యుత్ శక్తి 4 లక్షల మెగావాట్లు, కానీ దేశం ఏనాడూ కూడా రెండు లక్షల 10వేల మెగావాట్లకు మించి వాడలేదన్నారు.

## అడవుల రక్షణ, పచ్చదనం

# పెంపునకు మొదటి ప్రాధాన్యత

**● అరణ్యభవన్‌లో కొత్త సంవత్సర సంబురాలు**

**● పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్**

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** అడవులు రక్షణ, పచ్చదనం పెంపు మొదటి ప్రాధాన్యత అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పనిచేయాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. విధుల్లో క్రమశిక్షణ, వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించా లన్నారు. పచ్చ దనం పెంపునకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం, దేశంలో మరే ఇతర రాష్ట్రం ఇవ్వడం లేదని గుర్తించాలన్నారు. ఈ మేరకు కొత్త సంవత్సరంలో అందరూ పున:రంకితం కావాలన్నారు. అటవీశాఖ ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో ఉద్యోగులు, సిబ్బందితో కలిసి ఉన్నతాధికారులతో కేట్‌కట్ చేశారు. అటవీ అధికారుల సంఘం రూపొందించిన కేలండర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ జాయింట్ సెక్రటరీ ఎం.ప్రశాంతి, పిసిసిఎఫ్‌లు లోకేష్ జైస్వాల్, ఎలూసింగ్ మేర, ఎంపి పర్గెయిస్, అదనపు పిసిసిఎఫ్‌లు వినయ్, హైదరాబాద్ డిఎఫ్ఓ జోజితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసిన అటవీశాఖ అధికారులు**

అటవీ, పర్యావరణ,న్యాయ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని పిసిసిఎఫ్ ఆర్ఎం. డోబ్రియాల్‌తోపాటు పలువురు అధికారులు కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



## ఢిల్లీ లిక్కర్ స్కాం..

# నిందితుల రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నలుగురు నిందితుల రిమాండును ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు మ రోమారు పొడిగించింది. ఈ మేరకు సోమవారం నాడు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో నిందితులుగా వున్న అరబిందో ఫార్మ డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డి, బినోయ్‌బాబు, విజయ్‌నాయర్, బోయినపల్లి అభిషేక్‌రావుల రిమాండు సోమవారంతో ముగియడంతో నలుగురిని ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన కోర్టు ఈడీ విజ్ఞప్తి మేరకు నలుగురి రిమాండును ఈ నెల ఐదవ తేదీ వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ కేసులో జనవరి ఐదవ తేదీన ఇడి మరో ఛార్జిషీట్ దాఖలు చేయనుండడంతో అప్పటి వరకు నిందితులను రిమాండులో వుంచాలని ఈడీ తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ కేసులో ఇడి ఇప్పటికే 181 పేజీలతో కూడిన ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. ఇందులో ఇండో స్పిరిట్ నిర్వాహకుడు సమీర్ మహేంద్రు పాత్రపై ఎక్కువ వివరాలను ఇడి పొందుపరిచింది. ఇదే సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్‌ఎ, కెసిఆర్ తనయ కవితతోపాటు ఎపిలోని వైసిపి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన సమీపబంధువు మాగుంట రాఘవరెడ్డి, హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లై, ఇండియా హెడ్ అధినేత ముత్తా గౌతం, బోయినపల్లి అభిషేక్‌రావుల పేర్లను కూడా పొందుపరిచింది. ఛార్జిషీట్ లోని 95, 96, 125 పేజీలలో కవిత పేరును ఇడి ప్రస్తావించింది.

# ఎసిబి కోర్టును సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ఎమ్మెల్యేలకు ఎర కేసులో సిట్ దాఖలు చేసిన మెమోను ఎసిబి కోర్టు కొట్టివేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి తెలంగాణ రాష్ట్ర శాఖ స్వాగతిస్తుందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం 10గంల నుంచి 2 గంటల వరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించిన తలపెట్టిన బిజెపి పోలింగ్ బూత్ సభ్యుల సమ్మేళనం సన్నాహకాల కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్సు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్‌లు ఢిల్లీ నుంచి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగిస్తూ శ్రేణులకు మార్గనిర్దేశనం చేశారు.
ఈ సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, తమిళ నాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి,మాజీ ఎంపి బూరనర్సయ్య, దుగ్యాల ప్రదీప్‌కుమార్, బంగారు శృతి పాల్గొన్నారు. ఎమ్మెల్యేలకు ఎర కేసులో బిజెపిని బదనాం చేసేందుకు సిఎం కెసిఆర్ పన్నిన కుట్ర ఈ ఎమ్మెల్యేల కేసు మరోసారి నిరూపితమైందన్నారు.

# డ్రగ్స్ కేసులో దూకుడు పెంచిన పోలీసులు

## స్పెషల్ ఆపరేషన్‌లో ఇద్దరు నిందితులు అరెస్ట్

## న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా మాదకద్రవ్యాల సరఫరా

## 3 గ్రాముల కొకైన్, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 2, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో డ్రగ్స్ కేసులో ఇప్పటి వరకు పరారీలో ఉన్న ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. రాంగోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో గడచిన ఏడాది నవంబరు 3న నమోదైన కేసులో మోహిత్ అగర్వాల్(30)అలియాస్ మైరాన్ మోహిత్,మన్యం కృష్ణ కిషోర్ రెడ్డి(59) నింది తులుగా ఉన్నారు.వీరిద్దరూ కేసు నమోదైనప్పటి నుంచి పరారీలో ఉన్నారు.తాజాగా హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులతో కల్సి రాంగోపాల్‌పేట పోలీసులు ఇద్దరినీ అరెస్ట్ చేసారు.వారి వద్ద నుంచి 3 గ్రాముల కొకైన్,రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు హైదరా బాద్ సిటీ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ చక్రవర్తి ఆధ్వర్యంలో హెచ్ న్యూ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.రాజేష్,హెచ్ న్యూ ఎస్సై జీఎస్ డానియల్,వారి సిబ్బంది రాంగోపాల్‌పేట ఇన్స్‌పెక్టర్ జి.లింగేశ్వర్ మరియూ వారి సిబ్బంది నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిని అరెస్ట్ చేసారు.నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఆపరేషన్ లో వీరిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసారు.కవాడీగూడా కు చెందిన మోహిత్ అగర్వాల్ అలియాస్ మైరాన్ మోహిత్ గడచిన 12 సంవత్సరాల క్రితం ముంబైకి వెళ్లాడు.అక్కడ ఓ పబ్‌లో వెయిటర్ గా పనిచేస్తూ డ్రగ్స్ సప్లయర్ గా మారాడు.ఈ క్రమంలో 100మంది డిజేలను తన గుప్పిట్లో పెట్టుకున్నాడు.అంతర్జాతీయ స్థాయి లో డీజే ఈవెంట్లు నిర్వహించే స్థాయికి ఎదిగాడు మోహిత అగర్వాల్.,ది అన్ స్క్రిప్ట్,పేరుతో తన వ్యాపారాన్ని ప్రారంభించాడు.ఇది డిజేలను అందించే ఈవెంట్ మేనేజ్ మెంట్ కంపెనీ.దీని ప్రకారం అతను కొన్ని అంతర్జాతీయ ప్రసిద్ధ డిజే ప్లేయర్ల పరిచయాలను సేకరించాడు. ముంబయ్, గోవా, హైదరాబాద్,బెంగుళూరులో పెద్ద పెద్ద పార్టీలు నిర్వహించడం ప్రారంభించాడు.పబ్ ఓనర్లతో పాటు అంతర్జాతీయ డిజేలకు అతను ప్రోత్సహకాలు ఇవ్వడం ద్వారా వారితో చాలా సన్నిహిత సంబంధాలను పెంచుకున్నాడు.హైదరాబాద్‌లోని పబ్‌లలో సైతం ప్రైవేట్ పార్టీలు నిర్వహించేవాడు.డ్రగ్ పెడ్లర్లు,వినియోగదారులతో 50కి పైగా ఇతను లింకులను కలిగి ఉన్నాడు.క్రమం తప్పకుండా గోవాకి వెళ్లి వచ్చేవాడు.హైదరాబాద్‌లోని వివిధ క్లబ్‌లకు తన సేవలను అందించేవాడు.కొకైన్ వినియోగానికి బానిసయ్యాడు.డ్రగ్స్‌లో కీలక నిందితుడు ఎడ్విన్‌తో కూడా మోహిత్ కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. నిర్వహిస్తున్నాడు.పార్టీలు నిర్వహిస్తూ కొకైన్‌కు బానిసగా మారిన మోహిత్ పలువురికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.
మరో నిందితుడైన హైదరాబాద్‌లో కేఎంసీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నడుపుతున్న మన్యం కృష్ణకిషోర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్ట్ చేసారు.ఇతను పబ్బుల్లో స్నేహితులకు పార్టీలు ఇస్తూ తను కూడా స్నేహితులతో కల్సి డ్రగ్స్ తీసుకోవడం ప్రారంభించాడు.డ్రగ్స్ సేవించేందుకు తరచూ గోవా వెళ్లి వస్తుంటాడని చెప్పారు.ఎడ్విన్‌తో కూడా ఇతనికి పరిచయాలు ఉన్నాయన్నారు.అతనితో పాటు బెంగుళూరు లోని మరో వ్యక్తితో కిషోర్‌కు పరిచయం ఏర్పడింది.బెంగుళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్‌ను ఆ వ్యక్తి ట్రావెల్స్ బస్సుల్లో పంపుతుండగా అతనికి కృష్ణకిషోర్‌రెడ్డి గూగుల్‌పే ద్వారా డబ్బులను పంపి డ్రగ్స్ తీసుకుంటున్నాడని,పోలీసులు వివరించారు.వీరిద్దరూ వాట్సప్ కాల్స్ మాట్లాడుకునే వారన్నారు. ప్రత్యేక ఆపరేషన్ లో ఆదివారం రోజున నిందితుడు మన్యం కృష్ణకిషోర్ రెడ్డి తన నివాసంలో ఉండగా హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) రాం గోపాల్‌పేట పోలీసులు అతన్ని అరెస్ట్ చేసామన్నారు.నిందితుడు మోహిత్ అగర్వాల్ భార్య సినీనటీ నేహాదేశ్ పాండే పలు తెలుగు సినిమాల్లో నటించారు.

**సామాన్య ప్రజలకు విజ్ఞప్తి**

ఇటీవల కాలంలో అనేకమంది యువకులు, విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడటం,నేరాలు చేయడం, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం మనం చూస్తున్నామని,ఈ ఘటనలకు అనేక కుటుంబాలు బలి అయ్యాయని పోలీసులు తెలిపారు.యువత,విధ్యార్థులు డ్రగ్స్‌కు బారిన పడవద్దని తల్లి దండ్రులు,తమ పిల్లల కార్యకలాపాలపై నిఘా ఉంచాలని,పోలీసులను సంప్రదించాలని,లేదా 8712661601 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని,హైదరాబాద్ సిటీ పోలీసులు యువతకు విజ్ఞప్తి చేసారు.సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలని,మాదక ద్రవ్యాల రహిత నగరానికి కృషి చేయాలని వారు కోరారు.

వార్త మంగళవారం 3, జనవరి 2023

# 'శాకుంతలం'...వచ్చేనెల్లో రిలీజ్

అద్భుతమైన విజువల్స్, భారీ బడ్జెట్‌తోసినిమాలను రూపొందించే ఎపిక్ ఫిల్మ్ మేకర్ గుణశేఖర్ వెండితెరపై ఆవిష్కరిస్తున్న అద్భుత పౌరాణిక దృశ్యకావ్యం శాకుంతలం.. ఇండియన్ సినీ ప్రేక్షకులు 2023లో చూడాలనుకుని ఆసక్తిగా ఎదురుచూసుతన్న విజువల్ వండర్‌గా ఈచిత్రం తనదైన ప్రత్యేకతను సంపాదించుకుంది.. అందాల సుందరి సమంత ఇందులో టైటిల్ పాత్రలో నటించారు.. ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటి వరకు రాని విధంగా ఈ పౌరాణిక ప్రేమగాథను భారీ



బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా గుణశేఖర్ రూపొందిస్తున్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సమర్పణలో నీలిమ గుణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కవి కాళిదాసు రచించిన సంస్కృత నాటకం అభిజ్ఞాన శాకుంతలం ఆధారంగా చేసుకుని ,శాకుంతలం చిత్రాన్ని గుణశేఖర్ తెరకెకి ్కంచారు.. శకుంతల, దుష్యంత మహారాజు అజరామరమైన ప్రేమ కథ ఇది.. ఇందులో శకుంతలగా సమంత, దుష్యంతుడిగా దేవ్ మోహన్ నటించారు.. చిత్రీకరణ పూర్తిచేసుకున్న శాకుంతలం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకునే పనిలోఉంది.. ఈచిత్రంఫస్ట్‌లుక్‌కు అద్భుతమైన స ్పందన వచ్చింది. ఇపుడు నిర్మాతలు ఈసినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఈ ఏడాది ఫిబ్రవరి 17న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించటానికి ఈసినిమాను 3డిలో రూపొందిస్తున్నారు. సమంత టైటిల్ పాత్రధారిగా నటించిన శాకుంతలం చిత్రంలో డాక్టర్ ఎం. మోహన్‌బాబు, ప్రకాష్‌రాజ్, మధుబాల, గౌతమి, ఆదితి బాలన్, అనన్య నాగళ్ల, జిస్సు సేన్ గుప్తా కీలకపాత్రలను పోషించారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కుమార్తె అల్లు అర్హ యువరాజు భరతుడి పాత్రలో నటించటం ప్రధాన ఆకర్షణ కానుంది.. ప్రముఖ నిర్మాత దిల్ రాజపు సమర్ప ణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, గుణ టీమ్ వర్క్ ్స పతాకాలపై నీలిమ గుణ నిర్మాతగా శాకుంతలం సినిమారూపొందుతోంది.. సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు..

# పంజా వైష్ణవ్ చిత్రం రిలీజ్ డేట్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్ సంయుక్త నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం షూటింగ్‌కార్య క్రమాలు శరవేగంగా జరుగుతు న్నాయి.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడిగా ఈచిత్రం ద్వారా పరిచయం అవుతున్నారు.. కథానాయిక ్గా శ్రీలీల నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్. నాగవ ంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకరస్టూడియోస్ చిత్ర సమర్ప కులుగా వ్యవహరిస్తోంది.. ఆంగ్ల సంవత్స రాది శుభవేళ ఈచిత్రానికి సంబం ధించిన ఓ ప్రచార చిత్రాన్ని సోమవారం విడుదలచేశారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈ ప్రచారచిత్రంలో తీగల కంచె అవతల అస్పష్టంగా కన్పిస్తున్న హీరోనిల్చున్న తీరు, మరోవైపు కంచె తగలబడుతున్న వైనం, ఆసక్తి రేకెత్తిస్తోంది..తొలి చిత్రంతోనే స్టార్‌గా ప్రేక్షక హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకున్న వైష్ణవ్‌తేజ్ మాస్ అవతారం ఈచిత్రంలో కన్పిస్తోంది.. ఈ విషయాన్ని గతంలోపౌరుషానికి ప్రతీకగా విడుదల అయిన ప్రచార చిత్రం నిరూపించింది.. అంతే కాదు భారీస్థాయిలో చిత్ర నిర్మాణం జరుగుతోంది. ఇది పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అని మేకర్స్ తెలిపారు.. ఇప్పటికే చిత్రం చాలా భాగం షూటింగ్ పూర్తిచేసుకుంది.. టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామని తెలిపారు.



## అందాల ఆరబోత


టాలీవుడ్ ముద్దుగుమ్మ నిక్కీ తంబోలీ.. 'చీకటి గదిలో చితక్కొట్టుడు'మూవీతోప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అందాల ఆరబోత మరో లెవల్ అన్నట్టుగా యువతను ఆకట్టుకుంది.. ఒకవైపు హీరోయిన్‌గా కాంచన 3, తిప్పరా మీసం.. నటిం చింది..అంతేకాదు బిగ్‌బాస్‌లో వరు సగా రెండు సార్లు చాన్స్ దక్కించుకుని హిందీ ప్రేక్షకులకు కూడ చేరువైంది.. బుల్లితెర, వెండితెర, ఓటిటి ఇలా ఏ ప్లాట్‌ఫామ్ అయినా సరే చాన్స్ వస్తే సందడి చేసింది.. సోషల్ మీడియాలో ఆమెషేర్ చేసిన ఫొటోలు కుర్రకారు మతి పోగొడుతూ ఉంటుందనే కామెంట్లు కూడ ఉన్నాయి.. అందాల ఆరబోతలో హద్దులు ఉండవు అనేలా ఆమె ఫొటోషూట్స్ ఉంటాయనే టాక్ తెచ్చుకుంది భామ.,



# వాల్తేరు వీరయ్య..సెన్సార్ కంప్లీట్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య,, అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగాఉంది.. ఈచిత్రంలోరవితేజ నటిస్తున్నారు.. ఇద్దరూ కలిసి అలరించిన పూనకాలు లోడింగ్ సాంగ్‌కుమంచి స్పందన వచ్చింది. ఇక ఆల్బమ్ లోని బాస్ పార్టీ, నువ్వు శ్రీదేవి, నేను చిరంజీవి.. వాల్తేరు వీరయ్య టైటిల్‌ట్రాక్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్స్‌గా నిలిచాయి... ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న వాల్తేరు వీరయ్య తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. పాటలు, ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్ సీక్వెన్స్,ఎమోషన్స్ అద్భుతంగా ఉన్నాయని, చిరంజీవి,రవితేజలను కలిసి తెరపూ చూడటం పండగలా ఉందని సెన్సార్ బోర్డుసభ్యులు యూనిట్‌ను అభినందించారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచ్త్రితాన్నిమైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు.. ఈచిత్రం జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా సంక్రాతి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'వీరసింహారెడ్డి' విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది



**గాడ్ ఆఫ్ మాసస్ 'నట సింహ' నందమూరి బాలకృష్ణ హీరోగా బ్లాక్ బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం వీరసింహారెడ్డి.. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.. ఈనెల 12న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో సినిమాటోగ్రాఫర్ రిషి పంజాబీ మీడియాతో మాట్లాడారు..**

**కెమెరామెన్‌గా సినిమాకు మొదటి ప్రేక్షకుడు మీరు. ఈచిత్రం ఎలా ఉండబోతోంది?**

వీరసింహారెడ్డి లార్జన్ దెన్ లైఫ్ మూవీ.. యాక్షన్, ఎమోషన్స్, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లోఉంటాయి.. ప్రేక్షకులకు సినిమా విజువల్ ఫీస్ట్‌లా ఉంటుంది.. సినిమాచూస్తున్నపుడు చాలా చోట్ల గూస్ బంప్స్ వస్తాయి. వీరసింహారెడ్డి బిగ్ బ్లాస్టింగ్ ఎంటర్‌టైనర్.

**బాలకృష్ణతోపనిచేయటం ఎలా అన్పించింది?**

బాలకృష్ణగారితో పనిచేయటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.. టెక్నీషియన్లను చాలా గొప్పగా అర్ధంచేసుకుంటారు. చాలా గౌరవిస్తారు. బాలయ్యగారికి ప్రతి డిపార్ట్‌మెంట్‌పై గొప్పఅవగాహన ఉంది.. చాలా ఫ్రీడమ్ ఇస్తూ టెక్నీషియన్లను మంచి కంఫర్ట్‌జోన్‌లో ఉంచుతారు.. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్ అవుట్ స్టాండింగ్.

**ఈచిత్రం కోసం ఎన్ని లొకేషన్స్‌లో షూట్ చేశారు. షూటింగ్ పరంగా కష్టమైన లొకేషన్ ఏది?**

ఈచిత్రంకోసం ఏడాది పాటు షూట్ చేశాం.. దాదాపు అన్ని రుతువుల్లో షూటింగ్ జరిగింది. సిరిసిల్లలో షూట్ చేస్తున్నపుడు తీవ్రమైన ఏవడ ఇఉండేది. అలాగే టర్కీ, ఇస్తాంబుల్, అంటాల్యాలో కూడ షూట్‌చేశాం.. అక్కడ కూడ చాలా వేడి ఉంటుంది.ఈసినిమాలో రగ్గడ నెస కావాలి.. దాని కోసం టీం అంతా చాలా హార్డ్‌వర్క్ చేసి దాన్నిఎచీవ్ చేశాం..

**టెక్నికల్‌గా ఈ సినిమా కోసం ఏమైనా ప్రయోగాలుచేశారా?**

బాలకృష్ణగారి పర్సోనా లార్జర్ దెన్ లైఫ్.. దాన్ని తెరపై ఎంత గొప్పగా ఆవిష్కరించాలనే దానిపైప్రత్యేకమైన దృష్టిపెట్టాం.. లండన్ నుంచి తీసుకొచ్చిన న్యూసెటప్ లెన్స్‌లు వాడాం.. కలర్స్ అద్భుతంగా ఉంటాయి.. సినిమా విజువల్‌ఫీస్ట్‌లా ఉంటుంది.


**దర్శకుడు గోపీచంద్ మలినేనితో పనిచేయటం ఎలా అన్పించింది?**

గోపీచంద్ డైనమిక్ వండర్‌ఫుల్ డైరెక్టర్.. తనకి చాలా మంచి భవిష్యత్ ఉంటుంది.. ఆలోచనలు పంచుకోవటం పట్ల చాలా ఓపెన్‌గా ఉంటారు. తనతో పనిచేయటం మంచి అనుభూతి.. తన గతచిత్రం క్రాక్ చూశాను. నిజానికి మేం కలిసి ప్రాజెక్టుచేయాల్సి ఉంది.. వేర్వేరుప్రాజెక్టులు ఉండటం వలన కుదరలేదు.. ఇపుడు తనతో కలిసి పనిచేయటం ఆనందాన్ని ఇచ్చింది.

**మైత్రీ మూవీస్ నిర్మాతల గురించి?**

రవిగారు, నవీన్‌గారు చాలా అద్భుతమైన నిర్మాతలు.. వారి సపోర్ట్‌మర్చిపోలేను.. ఇంత గొప్ప నిర్మాతలను నేను చూడలేదు.. వారికి సినిమా పట్ల గొప ్ప ప్యాషన్ ఉంది.. సినిమాను చాలా చక్కగా అర్ధంచేసుకుంటారు. సినిమాకు ఏం కావాలంటే అది సమకూరుస్తారు. మైత్రీమూవీ మేకర్స్‌తోమళ్లీమళ్లీ కలిసి పనిచేయాలని ఉంది.

# మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ 'చక్రవ్యూహం'



సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్న చిత్రం చక్రవ్యూ హం.. ఈ చిత్రంలో ఎన్నో సినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన విలక్షణ నటుడు అజయ్ ప్రధానపాత్రలోనటిస్తున్నారు.. ఈసినిమాకు చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. తెలుగు సినిమా ఖ్యాతిని, తెలుగు సినిమా స్థాయిని పెంచిన స్వర్గీయ సూపర్‌స్టార్ కృష్ణ గారి చేతులమీదుగా గతంలో ఈసినిమా పోస్టర్‌ను లాంచ్ చేసినట్టు మేకర్స్ గుర్తుచేసుకున్నారు. ఈ పోస్టర్‌ను లాంచ్ చేసిన కృష్ణగారు ఈచిత్రం యూనిట్‌కు ఆశీస్సు లు అందజేసినట్టు మేకర్స్ తెలిపారు.. ఈచిత్రం మర్డర్ మిస్టరీ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఉంటుందని తెలుస్తోంది.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని శ్రీమతి సావిత్రి నిర్మాతగా, వెంకటేష్,అనూష సహ నిర్మాతలుగా వ్యహరిస్తున్నారు.భరత్ మంచిరాజు సంగీతం అందిస్తున్నారు..

# 8 ప్యాక్ బాడీకి సోషల్ మీడియా షేక్!



బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ పరిచయం అక్కర్లేని పేరు.. తన ఫిజిక్‌తో, లుక్‌తోఅమ్మాయిల కంటిమీద నిద్ర లేకుండా చేశారాయన..50ఏళ్లకు చేరువకాబోతున్న ఈ సూపర్‌స్టార్ తాజాగా తన చిత్రం కోసం ఏకంగా 8 ప్యాక్స్‌బాడీని చూపించటంతో అభిమానులు ఫిదా అవుతున్నారు. యాక్షన్ చిత్రాలను ఇష్టపడే వారి కోసం అన్నట్టుగా తాజాగా సిద్ధార్ధ్ ఆనంద్ దర్శకత్వంలోఫైటర్ అనే మూవీ రూపొందుతోంది..ఇందులోదీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తున్నట్టు ఇప్పటికే ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే.. ఈమూవీలో హృతిక్ ఎలా కన్పించబోతున్నాడో ఈ ఫొటోలోని ఆయన 8ప్యాక్ బాడీ లుక్ చూస్తే అర్ధమైపోతుంది.. కాగా తన అభిమానులకు న్యూఇయర్‌కానుకగా ఈఫొటోను ఆయన పోస్ట్‌చేశారు. కాగా ఫైటర్ చిత్రంలో ఆయన బాడీ లాంగ్వేజ్ మరోస్థాయిలోఉంటుందని

# శ్రీసింహా 'భాగ్ సాలే' పాట



నేటితరం యువతను ఆకట్టుకునే సరికొత్త కథతోదర్శకుడు ప్రణీత్ సాయి నేతృత్వంలో యువ నటుడు శ్రీ సింహా హీరోగా రూపొందుతున్నచిత్రం భాగ్ సాలే.. ఫస్ట్‌లుక్ నుంచే ఈచిత్రం పై ఆసక్తి పెంచుతోంది సినిమా.. ఒక్కో లిరికల్ సాంగ్ రిలీజ్ చేస్తూ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుం టోంది.. ఈచిత్రం నుంచి తాజాగా ప్రేమకోసం.. అనే మాస్ నెంబర్‌ను విడుదల చేశారు.. సెన్సే షనల్ మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవ స్వర కల్పనలో కాసర్లశ్యామ్ సాహిత్యాన్ని అందించిన ఈ పాటను మంగ్లీ ఎనర్జిటిక్‌గా పాడింది.. నందినీ రాయ్ తన డ్యాన్సు లతో పాటకుజోష్ తీసుకొచ్చింది.. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కళ్యాణ్ సింగనమల ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. నేహాసోలంకి హీరోయిన్‌గా నటిసోత ంది.. జాన్ విజయ్, నందిని రాయ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఆద్యంతం థ్రిల్ చేసే ఈ కథలో రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదితరులు నటిస్తున్నారు. త్వరలో ఈచిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.


# 'ఫలానా అబ్బాయి 'ఫలానా అమ్మాయి'

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ రొమాంటిక్ మూవీ 'ఫలానా అమ్మాయి' . శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. హిట్ పెయిర్ నాగశౌర్య, మాళవిక నాయర్ జోడీగా నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 2022లో ధమాకా, కార్తికేయ2 చిత్రాలతో భారీ హిట్స్ అందుకుంది... నటుడు నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస అవసరాల కలిసి గతంలో ఊహలు గుసగుసలాడే., జ్యోఅచ్యుతానంద అనే రెండు గుర్తుండిపోయే చిత్రాను అందించారు. ఈరెండూ వారిలోని ఉత్తమ ప్రతిభను బయటకు తీసుకొచ్చాయి... థియేటర్లలో ఎంతగానో ఆకట్టుకున్న ఈచిత్రాలు బుల్లితెర, ఓటిటిలో ఇప్పటికీ ఆదరణ పొందుతున్నాయి.. ఇపుడు ఈ కొత్తచిత్రంతో హ్యాట్రిక్ విజయాన్ని అందుకోవటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ మూవీ



ఫస్ట్‌లుక్‌ను సోమవారం విడుదల చేశారు. నాగశౌర్య, మాళవిక నాయర్ ఇద్దరూ ఫార్మల్ వింటర్ వేర్ ధరించి , ప్రయాణంలో ఒకరిపై ఒకరు వాలిపోయి సంగీతం వింటూ కన్పించారు.. పోస్టర్‌లో అందమైన వస్త్రధారణతో, అంతకంటే అందంగా ఉన్న ఆ జంటను చూస్తుంటే ఈ ఫీల్ గుడ్‌ఫిల్మ్ ఎపుడు రిలీజ్ అవుతుందా అనే ఆసక్తి కలుగుతోంది.. ఈచిత్రం ఒక దశాబ్దం పాటు ఓ జంట మధ్య సాగే ప్రేమ ప్రయాణం , హెచ్చుతగ్గులతో కూడిన ఆ ప్రయాణం ఎంతో ఆసక్తికరంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం 18 సంవత్స రాల నుంచి 28 సంవత్స రాల వయసు వరకు సాగే వారి ప్రయాణంలోకి ప్రేక్షకులను తీసుకెళ్తుందన్నారు. ఇందులో ప్రేమసన్నివేశాలు చాలా సహజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉంటాయన్నారు. ఈచిత్రంలో ప్రేమను ఇంద్ర ధనుస్సు లాగా ఏడు విభిన్న రంగుల్లో ప్రదర్శించబోతున్నట్టు దర్శకుడు అవసరాల శ్రీనివాస్ తెలిపారు.. ఆయన సంభాషణలు ఈచిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి..కళ్యాణ్ మాలిక్ సంగీతం అందిస్తున్నారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'ప్రత్యర్థి' ఈనెల 6న విడుదల



తెలుగు సినీ ప్రేక్షకుల అభిరుచి మారుతోంది.. రొటీన్ మాస్ మసాలా చిత్రాల ను అంతంగా ఇష్టపడటం లేదు. కొత్త కథలను, ఎగ్జయిటింగ్ అన్పించే కథనంతో వచ్చే చిత్రాలను ఆదరిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యర్థి అంటూ ఓ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తెలుగు ప్రేక్షకులకు అందించబోతున్నారు.. రవి వర్మ, రోహిత్ బెహల్, అక్షత సోనవానె ప్రముఖ పాత్రల్లో నటించారు. యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ శంకర్ ముడావత్ దర్శకత్వం వహిస్తున్నారు.. గాలుపాలు డ్రీమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సంజయ్ సాహ నిర్మించారు. జవనరి 6న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈచిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను సోమవారం విడుదల చేశారు. ఈ ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు సానా విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. నగరంలో జరిగిన మిస్సి ంగ్ కేసును ఇన్వెస్టిగేట్ చేసే ఎస్‌ఐ చనిపోవటం, ఆ కేసును పరిష్కరించేందుకు పోలీసులు రంగంలోకి దిగటం వంటివిచూపించటం వల్ల మొదటల్లోనే కట్టిపడే సినట్టు అయింది ట్రైలర్.ట్విస్టులు ఉన్నాయని తెలుస్తోంది.. ట్రైలర్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది..

# మట్టిలోని మాణిక్యాలు

వివక్ష, యుద్ధం, హింస, పరిస్థితులు.. వాళ్లలోని నాయకత్వ లక్షణాలని వెలికితీశాయి. మట్టిలోని మాణిక్యాల్లా మరుగున పడ్డ వాళ్లని సానబెట్టి వజ్రాల్లా తయారుచేశాయి. ప్రపంచం మెచ్చిన మహిళా నాయకురాళ్లలో వీళ్లూ కొందరు..


రోజా సలీమ్.

**అందమైన** బొలివియాకి ఆకర్షణ మల్ల యుద్ధాలే. అక్కడి చోలిటా రెజ్లింగ్'.. గృహహింస నుంచి స్వీయ రక్షణ కోసం మొదలైంది. దీనిలో..ఎంతటి మగాడినైనా మహిళా యోధులు ఎత్తి పారేయగలరు. ఆ ప్రాంత మేయర్‌గా పగ్గాలు చేపట్టి ఆ దేశ రాజకీయాల్లో సంచలనంగా మారి 34 ఏళ్ల మోనికా ఇవాకోపా యుర్గా. లింగ వివక్షపై


మోనికా

పోరాడి విద్యార్థి నాయకురాలిగా ఎదిగింది. ఆ తెగువే. ఆమెకి సెనెటర్‌గా, మేయర్‌గా గెలిచే ఆత్మ విశ్వాసాన్ని ఇచ్చింది. అంతర్గత విభేదాల కారణంగా తలెత్తిన హింసని తట్టుకోలేక ఉన్న మేయర్ నగరం విడిచి పారిపోతే మోనీ మాత్రం 'ఆడవాళ్లు వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడాలి. మోకాళ్ల మీద కాదు. నాకు పారిపోవడం చేతకాదు గెలుపైనా ఓటమైనా ఇక్కడే' అంటూ మరింత మంది స్త్రీలు రాజకీయాల్లో రావడానికి స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ ఏడాది టైమ్ గుర్తించిన 100మందిమహిళల్లో మోని ఒకరు.

**ఏడేళ్ల** వయసులో ఇరాక్‌లోని కుర్దిస్థాన్ నుంచి శరణార్థిగా స్కాట్లాండ్ చేరుకుంది. రోజా సలీమ్. అక్కడా వాళ్ల పరిస్థితి బాగాలేదు. శరణార్థులకు ఇచ్చే ఫుడ్ వోచర్స్ తీసుకుని ఆకలితో దుకాణానికి వెళ్తే, అక్కడి వాళ్లు తన తల్లి తానియాని చూసిన తీరుని రోజా ఎప్పటికి మర్చిపోదు. తండ్రికి ఉపాధిలేదు. తన మాతృభాషని మాట్లాడ కూడదు. చేతిలో ఎప్పుడూ రేప్ అలారమ్ పెట్టుకోవాల్సిందే. 'శరణార్థులయితే ఇంత దయనీయంగా బతకాలా?' అంటూ స్నేహితురాళ్లతో కలిసి.. 15 ఏళ్లకే 'గ్లాస్‌గో గర్ల్స్' పేరుతో శరణార్థి హక్కుతల కోసం పోరాడుతోంది. దాని ఫలితంగానే.. మైనారిటీలు అధికంగా ఉండే పొలాక్ ప్రాంతం నుంచి కౌన్సెలర్‌గా ఎదిగింది. ఇలా ఒక శరణార్థి ఆ దేశంలో కౌన్సెలర్‌గా విజయం సాధించడం ఇదే మెదటిసారి.

**సౌకర్యాలు** అంతంత మాత్రంగా ఉండే బడి అది. కనీసం బోర్డు తుడవడానికి దస్టర్లకూ కొరతే. అది గమనించిన ఓ చిన్నారి. వృథా దుస్తులతో డస్టర్లు చేసి పట్టుకొచ్చింది. మరికొన్నాళ్ల వరకూ ఆ స్కూల్‌కి


ద్రౌపదిముర్ము

దస్టర్ల అవసరం రాలేదు. 'ఆరోపణలు ఎవరైనా చేస్తారు. పరిష్కారం వెతికే వాళ్లే గొప్ప. అది నాకు ఆ చిన్నారిలో కనిపించింది' అంటారు ప్రస్తుతం రాష్ట్రపతిగా పగ్గాలు చేపట్టిన ద్రౌపదిముర్మును తలుచుకున్న ఆమె మాస్టారు వసంత్‌కుమార్ గిరి. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా బైడపోసి గ్రామంలో జన్మించిన ముర్ము తర్వాత అధ్యాపక వృత్తిలోనూ కొనసాగారు. 'ఆమె కొట్టి.. తిట్టి చెప్పిన సందర్భంరం ఒక్కటీ లేదంటారు ఆమె శిష్యులు. రాజకీయాల్లోనూ ఆమె మౌనంగానే ఎదిగారు. ఇద్దరు బిడ్డల్నీ, భర్తనీ కోల్పోయినా.. ధైర్యంగా జీవితాన్ని ఎదురీది దేశ అత్యున్నత స్థానానికి చేరారు. రాష్ట్రపతి అయిన గిరిజన మహిళగా చరిత్ర సృష్టించారు. సౌకర్యాలు అంతంత మాత్రంగా ఉండే బడి అది. కనీసం బోర్డు తుడవడానికి డస్టర్లకూ కొరతే. అది గమనించిన ఓ చిన్నారి. వృథా దుస్తులతో డస్టర్లు చేసి పట్టుకొచ్చింది. మరికొన్నాళ్ల వరకూ ఆ స్కూల్‌కి డస్టర్ల అవసరం రాలేదు. 'ఆరోపణలు ఎవరైనా చేస్తారు. పరిష్కారం వెతికే వాళ్లే గొప్ప. అది నాకు ఆ చిన్నారిలో కనిపించింది' అంటారు ప్రస్తుతం రాష్ట్రపతిగా పగ్గాలు చేపట్టిన ద్రౌపదిముర్మును తలుచుకున్న ఆమె మాస్టారు

వసంత్‌కుమార్ గిరి. ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లా బైడపోసి గ్రామంలో జన్మించిన ముర్ము తర్వాత అధ్యాపక వృత్తిలోనూ కొనసాగారు. 'ఆమె కొట్టి.. తిట్టి చెప్పిన సందర్భంరం ఒక్కటీ లేదంటారు. ఆమె శిష్యులు. రాజకీయాల్లోనూ ఆమె మౌనంగానే ఎదిగారు. ఇద్దరు బిడ్డల్నీ, భర్తనీ కోల్పోయినా. ధైర్యంగా జీవితాన్ని ఎదురీది దేశ అత్యున్నత స్థానానికి చేరారు. రాష్ట్రపతి అయిన గిరిజన మహిళగా చరిత్ర సృష్టించారు.


యానాజికోవిచ్

**యానాజికోవిచ్** మెడికల్ విద్యార్థిని. తన మాతృభూమి ఉక్రెయిన్ కోసం పోరాడుతున్న సైనికులకు వైద్యసాయం చేయడం కోసం 19 ఏళ్లకే యుద్ధభూమిలో అడుగుపెట్టింది. 'హాస్పిటలర్స్ బెటాలియన్' పేరుతో మెడికల్ వాలంటీర్లని అందించే స్వచ్ఛంద సంస్థను స్థాపించి వందలమంది సైనికులని కాపాడింది. ఈ క్రమంలోనే యాక్సిడెంట్‌కి గురై ఆరునెల్లు మంచానికే పరిమితం అయ్యింది. ఆ సమయంలో ఆమె గర్భవతి. వైద్యులు ప్రమాదం అని వారించినా ధైర్యంగా బిడ్డకు జన్మనిచ్చింది. ఆర్డర్ ఆఫ్ మెరిట్ సహా ఉక్రెయిన్ ప్రభుత్వం ఇచ్చే నాలుగు పురస్కారాలు అందుకుని.. ఉక్రెయిన్ పార్లమెంట్‌లో ఎంపిగా అడుగుపెట్టింది. రణరంగంలో ఏ సైనికుడూ గాయాల కారణంగా మరణించకూడదని ఈ ఏడాది తన సేవని మరింత విస్తృతం చేసి ఉత్త నాయకురాలిగా అందరి ప్రశంసలు అందుకుంది.

**అమెరికాలో** విచ్చలవిడి ఆయుధ వినియోగంపై నియంత్రణ, పర్యావరణ పాలసీలకోసం పోరాడిన కాట్రగడ్డ అరుణామిల్లర్.. ఇంజినీర్‌గా కెరియర్‌ని మొదలుపెట్టారు. సామాజిక సేవపై ఆసక్తికొద్దీ రాజకీయాల బాట పట్టారు. పాఠశాలలు, ఉపాధి, కమ్యూనిటీ కేంద్రాలు అందరికీ అందుబాటులో ఉండేలా చూశారు. పాదచారులు, సైకిల్ నడిపేవారు. వికలాంగు


అరుణామిల్లర్..

లకు అనువుగా కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందిన అరుణ మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా గెలిచి భారతకీర్తిని విస్తరింపచేశారు.

చెన్నైకి చెందిన ప్రమీలా జయపాల్, డాక్టర్ వందనాస్లాటర్, నబీలాసయ్యద్, మేఘన్‌శ్రీనివాస్ వంటివారు తమ నాయకత్వ లక్షణాలతో ఈ సారిత అమెరికా రాజకీయాల్లో మెరిశారు. ❑

# 19వ పాశురం

కుత్తువిళక్కెరియ క్కోట్టుక్కాల్ కట్టిన్మేల్
మెత్తెన్ర పఞ్చశయనత్తిన్ మేలేఱి,
కొత్తలర్ పూంగుళల్ నప్పిన్నై కొంగైమేల్
వైత్తుక్కిడన్ద మలర్‌మార్ పా! వాయ్ తిరవాయ్!
మైత్తడం కణ్ణినాయ్! నీ ఉన్ మణాళనై
ఎత్తనైపోదుమ్ తుయిలెళ వొట్టాయ్‌కాణ్,
ఎత్తనై యేలుమ్ పిరివాత్త కిల్లాయాల్,
తత్తువమన్రు తగవేలో రెమ్బావాయ్॥

పంతొమ్మిదవ పాట



## తిరుప్పావై

నలుదెసల దీపములు వెలుగుచుండ
దంత నిర్మితమైన ధవళ మంచముపైన
ఎత్తైన ఒత్తైన పట్టుపరుపుపైన
శేషతల్పము పోలు శయ్యపైన
నీలలోచన హృదయాన నిదురించు స్వామి
నీల సుమ కురులతో మునిగినావేమి?
పరవశమ్మున సోలి పలుకవా ఏమి?
కల్కి! కాటుక కంట బంధింతువా ఏమి?
ఒక్క క్షణము మాధవుని వదలవా ఏమి?
సర్వజనులకు స్వామి ఐన వాని
కట్టి ఉంచుట నీకు తగదు గాని
కరుణించి, స్వామి కృప కలుగచేయుమమ్మ!

**భావం:** ఆ గదిలో గుత్తిదీపములు వెలుగుచున్నవి. అందులో దంతకోళ్లు గల మంచము. వేసవిలో చల్లదనము శీతాకాలములో వెచ్చదనము ఇవ్వగల, తెల్లదనము, మెత్తదనము, పరిమళము గల విశాలమైన పడక ఉన్నది. కాటుకను విశాలమైన కనులకు అలంకరించుకొన్న నీలాదేవి పడుకొని యున్నది. ఆమె స్థనములపై, విశాల వక్షము గల కృష్ణుడు తన శరీరమును ఆనించినాడు. ఒక క్షణమైన కృష్ణుని నీ నుండి ఎడ బాటు చేయనా? అది నీ స్వభావమునకు తగదమ్మా! అని నీలాదేవితోను, ఒక మారైనా పలకవా అని కృష్ణునితోను, వెలుపలి గోపికలు అంటున్నారు **ఫలం:** పరమాత్మతత్వం. ❑

## చెలి చిట్కా

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.



# ఈ గింజలతో వెచ్చదనం

ఈ కాలంలో శరీరానికి వెచ్చ దనాన్ని అందించడానికి ఎన్నో జాగ్రత్తలు తీసు కుంటుంటాం కదా! ఆ జాబితాలోకి కొన్ని రకాల గింజలనూ చేర్చేయుండి. వీటిల్లోని ఆరోగ్యకర ఫ్యాట్, ప్రొటీన్లు, ఫైబర్ వంటివి.. ఒంట్లో ఉష్ణాగ్రతను ఉత్పత్తి చేస్తాయుట. ఇంకా బోలెడు ప్రయోజనాలూ ఇస్తాయి.

**నువ్వుల్లో..** జింక్, కాపర్ క్యాల్షియం, విటమిన్లు, మిరకల్స్ ఎక్కువ. దీనిలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఈ కాలంలో జలుబు సహా అనేక ఇబ్బందులను దూరం చేస్తాయి.



**ఊసుపోక:** ఏదైనా తినాలని పిస్తే చియా విత్తనాలు ప్రయత్నించండి. ఆరోగ్యానికి మేలు చేసే న్యూట్రియెంట్లు దీనిలో ఎక్కువ పైగా బరువునీ తగ్గిస్తాయి.



**వేరుశెనగ** విత్తనాలు శరీరానికి ప్యూయల్‌లా పనిచేస్తాయి. దీనిలో జింక్, ఫైబర్ ప్రొటీన్‌తో పాటు మిన రల్స్ ఎక్కువ. బరువు తగ్గడానికే కాకుండా హృద్రోగాలనూ దూరంగా ఉంచు తాయి.

**బాదంలో** విటమిన్ ఇ, మెగ్నీ షియం, ఫాస్ఫ రస్, మోనో శాచ్చు రేటెడ్ ఫ్యాటీ ఆసిడ్లుఉం టాయి. ఇవి గుండె ఆరోగ్యా నికి మంచిది.

**అవిసెలోనూ** క్యాల్షియం, ఐరన్, ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్లు ఉంటాయి. ఇవి మధు మేహం, కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పనిచేస్తాయి. ❑

# మనస్సు తెలుసుకోని వ్యవహరించాలి!


ఏ ఒత్తిళ్లయినా ఎక్కువ కాలం కొనసాగితే మనసు సున్నితంగా మారి పోతుంది. సున్నితంగ మార డం అంటే, ఒకరకంగా చిన్న చిన్న విషయానికే అతిగా స్పందించే స్థితికి చేరుకోవడం. పెద్దవాళ్ల విషయంలోనే ఇలా ఉంటే, ఇక చిన్న పిల్లల పరిస్థితి ఏమిటి? వార్షిక పరీక్షల సమయంలో దాదాపు రెండు మాసాల పాటు పిల్లలు విపరీతమైన ఒత్తిడికి గురికావడం చూసున్నాం. ఆ ఒత్తిళ్లతో సహజంగానే వారి మనసు బాగా సున్నితంగా మారిపోతుంది. ఫలితంగా పిల్లలు చిన్న చిన్న విషయాలకే అతిగా స్పందిస్తుం టారు. ఏ కాస్త కోపగించుకున్నా ఏడుస్తారు.. లేదా అసహనానికి గురవుతుంటారు. ఒక దశలో టైమ్‌కు అన్నం తిన మన్నా టైమ్‌కు పాలు తాగమన్నా కూడా ఏడుపు వచ్చే స్తుంది. అర్థంపర్థం లేనట్లు అనిపించే వాళ్ల ఏడుపు చూసి పెద్దవాళ్లకు అసహనం, ఆగ్రహం పెరిగిపోతుంది. తల్లితండ్రుల కసుర్లూ, విసుర్లూ ఎక్కువై పోతాయి. ఈ చర్యతో పిల్లలు మానసికంగా మరింత కుంగిపోయేలా చేస్తాయి. దీనికంతా పిల్లల నాడీ వ్యవస్థ మరీ సున్నితంగా మారడమే ప్రధాన కారణం. ఒకసారి చిన్ని చిన్న విషయాలకే అసహనానికి, ఆవేదనకూ గురయ్యే స్థితి ఏర్పడింది అంటే, ఆ తర్వాత పుస్తకాల పైకి మనసు పోదు. రోజులు గడుస్తూ, పరీక్షలు దగ్గరయ్యే కొద్దీ పిల్లల్లో ఈ తత్వం పెరిగిపోతుంది. ఆకారణంగా ప్రతి దానికీ వారి మనసు కల్లోలమై, అయిదానికీ కానిదానికీ



కంటతడ పెడుతుంటారు. వాస్తవానికి, ఈ పరిస్థితులు తల్లి దండ్రులకు కూడా పరీక్షల్లాంటివే అందుకే తల్లిదండ్రులు కోపతాపాలకు గురి కాకుండా జాగ్రత్త పడాలి. పరీక్షల వేళ పిల్లల మనసెరిగి వ్యవహరిస్తూ వాళ్లు నిశ్చలంగా ఉండేలా చూడాలి. ❑

# జిడ్డులేని ముఖం కోసం

పసుపు కావలసిన నీళ్లతో ముద్దగా నూరండి. దీన్ని ముఖంపైన సమంగా పట్టించండి. 20 నిమిషాల తర్వాత కడిగేయండి.



▸ గోరింటాకు పువ్వులను స్నానం నీటిలో వేసి స్నానం చేస్తే మంచి నిద్ర పడ్తుంది. ▸ గోరింటాకులో తెల్లగుగ్గిలం నూనె కలిపి నుదుటికి పట్టిస్తే ఎప్పటి తలపోటు అయినా ఇట్టే పోతుంది.

చర్మరోగాలు మాయం చేసే శక్తి గోరింటాకు లో ఉంది. ▸ నిమ్మరసం వల్ల అయిన తెల్లమరకలను, దోసకాయ లేక గుమ్మడి ముక్కల తో


సౌమ్యమైన సబ్బుతో 4-5 సార్లు కడుక్కోండి. ఒక చెమ్చాడు చౌటమన్ను, చిటికెడు

అయినా రుద్దితే పోతాయి. ▸ ఏవైనాసరే కాయ కూరలు కోయ గానే వం డాలి. పళ్లరసాలు పిండగానే తాగాలి.

▸ బిస్కెట్స్ బియ్యం డబ్బాలో ఉంచితే మెత్త పడవు ▸ ఆలుగడ్డలు తొడిమలు తీసి సీసాలో పెట్టి గట్టిగా మూతపెట్టే గారెల మూకుడు నూనెలో కొంచెం ఉప్పు వేస్తే గారెలు నూనె పీల్చవు. ఆలుగడ్డలు మెత్తగా అయితే ఓ అరగంట ఫ్రిజ్‌లో పెట్టే గట్టిగా అవు తాయి. ▸ పచ్చి మిర్చి తొడమలు తీసి సీసాలోపెట్టి గట్టిగా మూత పెడితే పాడవవు. ▸ డైనింగ్ టేబుల్‌మీద పుదీనా ఉంచితే ఈగలు దోమలు రావు. ▸ రాత్రి తులసి ఆకులు వేసి పెట్టిన నీరు పొద్దున పరగడుపున తాగితే మలబద్ధకం ఉండదు. ❑

# సెల్ఫీకేకులు ఆమె ప్రత్యేకం

కేకుల్ని భిన్నంగా తయారుచేస్తూ వాహ్ అనిపించుకుం టున్నవాళ్లు చాలామందే ఉన్నారు. అయితే నటాలీ మారి సైడ్‌సెర్ఫ్ వీళ్లదరిలోనూ మరికాస్త భిన్నం. ఎందుకంటే సెల్ఫీణ కేకులని తయారుచేయడంలో నటాలీని మించిన వాళ్లు లేరు కాబట్టి. ఆమె తయారుచేసిన సెల్ఫీకేకుని, సెల్ఫీని పక్కపక్కన పెడితే ఏది కేకో ఏది కాదో తెల్చుకోవడానికి మనకైతే కొన్ని క్షణాలు పడుతుంది. ఇలా సెల్ఫీకేకుల తయారీతో సోషల్‌మీడియాలో లక్షలాదిమంది అభిమానులని సంపాదించుకంఉటూ శెభాష్ అనిపించుకుంటోంది నటాలీ. ❑



# ముత్యాల ముగ్గు



11 చుక్కలు
6 వచ్చే వరకు
మధ్య చుక్కలు



అడపాల మహాలక్ష్మి
టాటానగర్
బెంగుళూరు



9 చుక్కలు
మధ్య చుక్క
3 వచ్చే వరకు

పి.ఎస్. లక్ష్మి
యూసుఫ్‌గూడ
హైదరాబాద్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com

# నేటినుంచి భారత్ శ్రీలంక సిరీస్ షురూ



## వాంఖడే వేదికగా తొలి టి20 మ్యాచ్

**ముంబయి:** స్వదేశంలో శ్రీలంకతోజరిగే టి20 సిరీస్‌తో టీమిండియా కొత్త ఏడాదిలో బిజీ అవుతోంది. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా మంగళవారం వాంఖడే వేదికగా తొలిమ్యాచ్ ప్రారంభం అవుతోంది. శ్రీలంకతో ఈ మ్యాచ్‌తోనే అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. సీనియర్ ఆటగాళ్ల రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్; విరాట్‌కోహ్లీ ఈసిరీస్‌కు దూరంగా ఉండగా హార్దిక్ పాండ్యా సారథ్యంలో యువజట్టు ఈమ్యాచ్‌బరిలోకి దిగనుంది. టి20 ప్రపంచకప్ 2024కోసం ఈ సిరీస్‌తోనే సన్నాహకాలు మొదలుపెట్టింది. సీనియర్ల గైర్హాజరీలో యువ ఆటగాళ్లకు ఛాన్స్‌లు వస్తున్నాయి.

పర్యటనలో శ్రీలంక భారత్‌తోమొత్తం మూడు టి20లు, మూడు వన్డేలు ఆడుతుంది. వన్డేసిరీస్‌తో రోహిత్,కోహ్లీ, కెఎల్‌రాహుల్‌లు రీఎంట్రీ ఇస్తారు. మూడు టి20ల సిరీస్ మంగళవారంనుంచి ఏడో తేదీవరకూ జరుగుతాయి. పూణెవేదికగా గురువారం ఒకటి, శనివారం రాజ్‌కోట్‌లో మూడోటి20 జరుగుతుంది. రాత్రి ఏడు గంటలకే ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత జనవరి 10నుంచి 15 వరకూ మూడు వన్డేలసిరీస్ ఉంటుంది. పదిన గువాహతి, 12నకోల్‌కత్తా ఈడెన్‌గార్డెన్స్, తిరువనంతపురంలో 15న మూడో వన్డేలు జరుగతాయి. వన్డేలు మధ్యాహ్నం 1.30గంటలకే ప్రారంభం అవుతాయి. భారత్‌జట్టులో టి20కి కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్‌యాదవ్ వైస్‌గా ఉంటారు. ఇషాన్ కిషన్, రుతురాజ్ గైక్వాడ్, గిల్, దీపక్‌హుడా, రాహుల్‌త్రిపాఠి, సంజుశాంసన్, వాషింగ్టన్‌సుందర్, యుజువేంద్ర చాహల్, లక్షర్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్, హర్షల్‌పటేల్, ఉమ్రాన్‌మాలిక్, శివమ్‌మావి, ముకేష్‌కుమార్‌లుంటారు.

వన్డేటీమ్‌లో రోహిత్‌శర్మ హార్దిక్ పాండ్యా, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్, రాహుల్ ఇషాన్‌కిషన్, సుందర్, చాహల్, కుల్దీప్ అక్షర్‌షమీ, సిరాజ్, ఉమ్రాన్, అర్ష్‌దీప్‌సింగ్‌లుంటారు. ఇక శ్రీంక జట్టులో కెప్టెన్‌గా దసున్‌షనక, పాతుమ్‌నిసాంక, అవిష్కఫెర్నాండో, సదీర సమరవిక్రమ, కుశాల్‌మెండిస్, చరిత్ అసలంక, ధనంజయ డిసిల్వా, వనిందు హసరంగా, ఆషేన్ బండార, మహీశ్‌తీక్షణ, జెఫ్రీ వాండర్సే, చమికా కరుణరత్నే, దిల్షాన్ మధుశంక, కసున్ రజిత, నువానీదు ఫెర్నాండో, దునిత్ వెల్లలగే, ప్రమోద్ మధుషన్, లాహిరుకుమార, నువాన్ తుషారలు ఉంటారు. వీరిలో కొందరు టి20లకు మరికొందరు వన్డేలకు ప్రాతినిధ్యం వహిస్తారు.



## వన్డే వరల్డ్‌కప్‌కోసం 20మందితో జాబితా

### ఇప్పటినుంచే కసరత్తు ప్రారంభించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** గతసిరీస్‌లలో ఆటగాళ్ల ఎంపికలో చోటుచేసుకున్న తప్పిదాలు, లోపాలు పునరావృతం కాకుండా ఈసారి రోజర్‌బిన్నీ నేతృత్వంలోని బిసిసిఐ ఖచ్చితమైన విధానాలను అవలంభిస్తోంది ఈ ఏడాది చివరిలోజరిగే వన్డే వరల్డ్ కప్‌కోసం ఇప్పడే ఒక జట్టును ఎంపికచేసింది. మొత్తం 20 మంది ప్రాబబుల్స్‌ను ఎంపికచేసి వారిని వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్ధంగా ఉంచాలనినిర్ణయించింది. ప్రపంచకప్ కోసం ప్రకటించే జట్టు వీరిలోనే ఉంటుందని దాదాపుగా నిర్ధారించింది. వీరికోసం ఐపిఎల్ ఫ్రాంఛాయిజీలతో కూడా మాట్లాడి సదరు ఆటగాళ్లవర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ పరంగా కలుగచేసుకోవాలని నిర్ణయించింది. ఇక బిసిసిఐ ఎంపికచేసిన ఆ 20 మందగురించే ఇప్పుడు చర్చ జరుగుతోంది. కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్ హార్దిక్‌పాండ్యా ఈజట్టులో ఖరారయ్యారు. అలాగే ఓపెనర్లుగా ఇషాన్‌కిషన్, బ్యాటర్‌గా శుభమన్‌గిల్ లేదా శిఖర్‌ధావన్‌ను తీసుకున్నట్లు చెపుతున్నారు. విరాట్‌కోహ్లీతోపాటు మిడిలార్డర్‌కోసం కెఎల్‌రాహుల్, సూర్యకుమార్‌యాదవ్, శ్రేయస్ అయ్యర్, సంజూశాంసన్, రిషబ్ పంత్ లున్నారు. ఆల్‌రౌండర్లకోటాలో రవీంద్రజడేజా, వాషింగ్టన్‌సుందర్‌లు ఎంపికయ్యారు. పేస్‌బౌలింగ్ యూనిట్‌లో జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, భువనేశ్వర్‌కుమార్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్‌లే ఫోకస్‌పెట్టారు. స్పిన్నర్లుగా కుల్దీప్‌యాదవ్, యుజ్వేంద్రచాహల్‌ను తీసుకున్నట్లు సమాచారం. వీరిని వన్డే వరల్డ్‌కోసం సిద్ధంచేయాలని, చివరిలో ఆటతీరును బట్టి జట్టునుప్రకటిస్తారని చెపుతున్నారు.

# టీమిండియా హెడ్‌కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్!



**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి క్రికెట్ రంగంలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్‌స్థానంలో కొత్త కోచ్‌ను ఎంపికచేయనున్నది. చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మను కూడా తప్పించనున్నది. 2022లో చేదు అనుభవాల నేపథ్యంలో ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. ద్రవిడ్‌స్థానంలో వివిఎస్ లక్ష్మణ్‌ను హెడ్‌కోచ్‌గా నియ మించే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబరులో వన్డేప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్టు ముగుస్తుంది. ద్రవిడ్ పదవీకాలాన్ని పొడిగించకూడ దని బిసిసిఐ భావిస్తే ఆయన స్థానంలో మాజీక్రికెటర్, ప్రస్తుత ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్ బాధ్యతలు స్వీకరిస్తారనిఅంచనా. గతంలో కూడా ద్రావిడ్ ఎన్‌సిఎ డైరెక్టర్‌గా ఉంటూనే హెడ్‌కోచ్ అయ్యారు. అదేక్ర మంలో ఇప్పుడు లక్ష్మణ్‌పేరు పరిశీలనకు వచ్చినట్టు చెపుతున్నారు. ఒకటవ తేదీ జరిగిన సమీక్షకు హెడ్‌కోచ్ ద్రవిడ్, చీఫ్‌సెలక్టర్ చేతన్‌శర్మలను పిలవలేదు. 2023 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని భారత క్రికెట్‌కు సంబంధించిన రోడ్‌మ్యాప్‌ను ఈసమావేశంలో చర్చించారు. ద్రావిడ్ లేనిసమయంలో లక్ష్మణ్ ఇప్ప టికే టీమ్ ఇండియాతో పలుకోచింగ్ అసైన్‌మెంట్లు నిర్వహించారు. ఆసియాకప్ 2022 సమయంలో ద్రవిడ్‌కు కోవిడ్ పాజిటివ్‌గా రావడంతో వివిఎస్ లక్ష్మణ్ కోచ్ బాధ్యతలునిర్వహించారు. ద్రావిడ్‌లేకుండ జట్టుతో కలవడంతో తర్వాత తిరిగి ఐండియాకు వచ్చేసారు. జింబాబ్వేతోజరిగిన మూడు వన్డేలసిరీస్‌కు పూర్తిస్థాయికోచ్‌గా పనిచేసారు. ఐర్లాండ్‌లోని రెండుమ్యాచ్‌ల టి20 సిరీస్‌లో లక్ష్మణ్ తొలిసారిగా టీమిండియా కోచ్‌గా పనిచేసారు. తర్వాత ఇంగ్లండ్‌తోజరిగిన తొలి టి20కి కూడా ఇన్‌ఛార్జికోచ్‌గా వ్యవహరించారు.

# పంత్‌కు రెస్ట్ ముఖ్యం

### ప్లీజ్ అర్థంచేసుకోండి.. ఫ్యామిలీ విజ్ఞప్తి



**డెహ్రాడూన్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన భారత క్రికెటర్ రిషబ్‌పంత్ మాక్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నసంగతి తెలిసిందే. పంత్‌ను పరామర్శించేందుకుభారీ సంఖ్యలో ఆసుపత్రికి సందర్శకులు వస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు, అధికారులు, సినీయాక్టర్లు ఇలా ఒకరితర్వాత మరొకరు ఆసుపత్రికి వస్తున్నారు. సందర్శకుల సమయానికి మించి వస్తున్నారని, దీనివలన పంత్‌కు విశ్రాంతి ఉండటంలేదని కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంటవరకూ తిరిగి సాయంత్రం నాలుగునుంచి ఐదు గంటలవరకూ ఆసుపత్రి విజిటింగ్ అవర్స్‌లోనే రావాలని ఒక్కొక్కరుమాత్రమే పేషెంట్‌ను కలవాలని రిషబ్‌పంత్ హైప్రొఫైల్ వ్యక్తి కావడంతో మరిన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుందని, ప్రస్తుతం పంత్‌కు విశ్రాంతి అవసరమని అందుకు అందరూ సహకరించాలని కుటుంబసభ్యులు విజ్ఞప్తిచేసారు. ఇప్పటికే నటులు అనుపమ్‌ఖేర్, అనిల్‌కపూర్, క్రికెటర్ నితీష్‌రాణా, ఖాన్పూర్ ఎమ్మెల్యే ఉమేష్‌కుమార్, స్థానిక అధికారులు పరామర్శించారు ఉన్నా పంత్‌ను కలిసారు. ఢిల్లీడిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ శామ్‌శర్మ అధ్వర్యంలోని టీమ్ పంత్‌ను కలిసింది. ఆదివారం రాత్రే పంత్‌సెంసియునుంచి ప్రైవేటువార్డు తరలించినట్లు ఆసుపత్రి ప్రకటించింది.

# అక్తర్ రికార్డు బ్రేక్‌చేస్తా!


### కశ్మీర్ ఎక్స్‌ప్రెస్ పేసర్ ఉమ్రాన్ మాలిక్



**ముంబయి:** రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్‌పేరిట ఉన్న రికార్డును బ్రేక్‌చేస్తానని టీమిండియా యువపేసర్ ఉమ్రాన్‌మాలిక్ అన్నాడు. అత్యంత వేగంతో బంతిని విసిరి అక్తర్‌ను అధిగమిస్తానని ఈ కశ్మీర్‌ఎక్స్‌ప్రెస్ ధీమాగా ఉన్నాడు. వ్యక్తిగత రికార్డులకంటే జట్టుప్రయోజనాలే తనకు మరింత ముఖ్యమని చెప్పాడు. శ్రీలంకతో స్వదేశంలో సిరీస్ నేపథ్యంలో ఉమ్రాన్‌మాలిక్ టి20, వన్డేజట్టుకు ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో మాట్లాడిన 23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్‌కు అక్తర్ రికార్డుగురించి ఎదురయిన ప్రశ్నలపై స్పందించాడు. నాప్రదర్శన అంతా బాగుంటే షోయబ్ అక్తర్‌పేరిట ఉన్న రికార్డు బద్దలు కొడతాను. అయితే రికార్డుగురించి ఆలోచించడంలేదు. జట్టుప్రయోజనాలే నాకు మొదటి ప్రాధాన్యం. దేశం కోసం ఆడటమే. నిజానికి మ్యాచ్ జరుగుతున్న సమయంలో మనమెంతవేగంగా బంతిని విసిరామన్న సంగతి కూడా తెలియదన్నాడు. మ్యాచ్ తర్వాతనే ఈ విషయాలు తెలుస్తాయని సరైన ఏరియాలో బంతి పడుతుందాలేదా అంచనావేసి విసరడం మీదనే నాధ్యాస అంతా ఉంటుందని ఉమ్రాన్ చెప్పాడు. అత్యంత వేగంగా బంతిని విసిరిన రికార్డు పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్‌పేరిట ఉంది. 2003 ప్రపంచకప్ టోర్నీలో ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఆతడు గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసాడు. ఇక ఉమ్రాన్‌సాధారణంగా సుమారుగంటకు 150 కిలోమీటర్లకుపైబడిన వేగంతో బంతిని విసురుతున్న సంగతి తెలిసిందే.

# భారత్‌లోనే ఆపిల్ మాక్ బుక్స్ తయారీ !

**న్యూఢిల్లీ, జనవరి 2:** ప్రపంచ ప్రఖ్యాత ఐఫోన్ తయారీ చైనా నుంచి ఇండియాకు మారిన విషయం విదితమే. తమిళనాడు కేంద్రంగా ఉత్పత్తికి కసరత్తు జరుగుతున్న వేళ త్వరలోనే మరిన్ని ఆపిల్ ఉత్పత్తులు ఇండియాలో తయారయ్యేలా చూడాలని తన తయారీ పర్యావరణ వ్యవస్థను పెంచాలని ప్రభుత్వం కోరుకుంటోంది. ఫాక్స్‌కాన్, విస్ట్రాన్, పెగాట్రాన్ కంపెనీలు ప్రస్తుతం దేశంలో బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను తయారు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఆపిల్‌కు చెందిన మాక్ బుక్, ఐప్యాడ్ వంటి ఇతర ఉత్పత్తులను రెండవ దశలో దేశానికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఇందుకోసం పీఎల్ఐ పథకాన్ని మెరుగుపరచాలని కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రతిపాదనను పంపింది. 2021లో స్మార్ట్‌ఫోన్ల కోసం పిఎల్ఐ పథకాన్ని నాలుగేళ్ల కాలానికి తీసుకొచ్చిన విషయంవిదితమే. చైనా ఇండియాకు పరిమితవివాదాలు ఉన్నాయి. అయితే ఈ క్రమంలో పూర్తిగా ఆపిల్ ఉత్పత్తుల



కేంద్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఐటి హార్డ్‌వేర్ కోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకం పరిధిని పెంచాలని కేంద్రం యోచిస్తోంది. గతంలో ఉన్న ప్రోత్సాహకాలను రూ.7,380 కోట్ల నుంచి దాదాపు రూ.20వేల కోట్లకు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగా ఆపిల్ తన మాక్ బుక్స్, ఐప్యాడ్ తయారీని భారత్ కేంద్రంగా నిర్వహించవచ్చని తెలుస్తోంది.' చైనా ప్లస్ వన్ స్ట్రాటజీని దృష్టిలో పెట్టుకుని భారత్‌లో ఆపిల్ తయారీని ఇండియాకు మార్చడానికి ఇబ్బందులు ఉన్నాయి. ఎందుకంటే తయారీకి అవసరమైన విడిభాగాల కోసం కంపెనీ ఎక్కువగా చైనాపై ఆధారపడి ఉండడమే కారణం. దీనికి తోడు ఆపిల్ ఉత్పత్తుల విక్రయానికి చైనా పెద్ద మార్కెట్లలో ఒకటి కావడంతో టెక్ దిగ్గజానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. పైగా భారత్‌లో చైనా పెట్టుబడులను అనుమతించడం కోసం తనిఖీలను సులభతరం చేయాలని టెక్ కంపెనీలు నిరంతరం ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నాయి.

# నోట్ల రద్దు తర్వాత పెరిగిన నగదు చలామణి

**న్యూఢిల్లీ, జనవరి 2:** దేశంలో చలామణిలో ఉన్న నగదుపై పెద్దనోట్ల రద్దు ఎలాంటి స్పష్టమైన ప్రభావం చూపలేదని ఆర్‌బిఐ గణాంకాల ద్వారా తెలుస్తోంది. 2016, నవంబరు 8న కేంద్ర ప్రభుత్వం అప్పటి రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన విషయం విదితమే.



అప్పటి నుంచి డిసెంబరు 23, 2022 నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ 83శాతం పెరగడం విశేషం. నోట్ల రద్దు సమయానికి ప్రజల వద్ద చలామణిలో ఉన్న నగదు విలువ రూ.17.7 లక్షల కోట్లు. రద్దు ప్రభావంతో 2017 జనవరి 6 నాటికి అది గణనీయంగా తగ్గి రూ.9 లక్షల కోట్లకు చేరింది. తిరిగి 2022 డిసెంబరు 22 నాటికి ఆ విలువ రూ.32.42 లక్షల కోట్లకు పెరిగింది. 2017 జనవరి 6 నాటితో పోలిస్తే 260 శాతం, 2016 నవంబరు 4తో పోలిస్తే చలామణిలో ఉన్న నగదు విలువ 83శాతం పెరిగింది. రద్దు వెంటనే 2017 జనవరి 6 నాటికి చలామణిలో ఉన్న నగదు విలువ రూ.8,99,700 కోట్ల మేర తగ్గింది. దీంతో బ్యాంకుల్లో ద్రవ్య లభ్యత, 'క్యాష్ రిజర్వ్ రేషియో' 9శాతానికి తగ్గించడం వల్ల వచ్చే నగదుకు సమానంగా పెరిగింది. ఇది రిజర్వ్ ద్వారా ద్రవ్య నిర్వహణ కార్యకలాపాలకు సవాల్‌గా నిలిచింది. బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్న మిగులు వల్ల తలెత్తే ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడం కోసం ఆర్‌బిఐ రివర్స్ రెపో ఆక్షన్స్ వంటి ద్రవ్య సర్దుబాటు సదుపాయాలను ఉపయోగించింది. 2016 నుంచి ఒక్క నోట్ల రద్దయిన ఆ సంవత్సరం తప్ప చలామణిలో ఉన్న నగదు విలువ యేటా పెరుగుతూనే ఉంది. 2016లో సిఐసి 20.18 శాతం తగ్గి రూ.13.10 లక్షల కోట్లకు చేరింది. 2017లో 37.67 శాతం పెరిగి రూ.18.03 లక్షల కోట్లుగా నమోదైంది. అది 2019 చివర నాటికి రూ.24.20 లక్షల కోట్లకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సుప్రీం కోర్టు సోమవారం సమర్థించిన విషయం విదితమే. ఐదుగురు సభ్యుల ధర్మాసనం 4:1 మెజార్టీతో ఈ తీర్పును వెలువరించింది.

# వాణిజ్యం

## 13 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, జనవరి 2:** డిసెంబరులో తయారీ రంగ కార్యకలాపాలు 13నెలల గరిష్టానికి చేరాయి. అధిక గిరాకీ, కొత్త వ్యాపారాల రాక అందుకు దోహదం చేసినట్లు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ నివేదికలో తెలిపింది. తయారీ కార్యకలాపాలను సూచించే పిఎంఐ సూచీ గత నెలలో 57.8గా నమోదైంది. క్రితం నెల ఇది 55.7 శాతంగా ఉంది. గత రెండేళ్ల వ్యాపార కార్యకలాపాలు గణనీయంగా పుంజు కున్నాయని తెలిపింది. పిఎంఐ సూచీ 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగా, అంతకంటే తక్కువగా నమోదైతే క్షీణత కింద పరిగణిస్తారు. 2022ని ఆశాజన కంగా ప్రారంభించిన తయారీ రంగం ఏడాదంతా బల మైన ఫలితాలను కనబర్చింది. 2021 నవంబరు నుంచి ప్రారంభమైన తయారీ కార్యకలాపాల విస్తరణ సంవత్సరం పొడవునా కొనసాగింది అంతే బలంగా డిసెంబరుతో ముగిసింది అని ఎస్అండ్‌పి ప్రతినిధి తెలిపారు. డిసెంబరులోనూ తయారీదారులలో ఉద్యోగ నియామకాలు పెరిగాయని పేర్కొన్నారు. ఉత్పత్తిని పెంచిన కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. గిరాకీ పుంజుకోవడంతో విక్రయాలు కూడా పెరిగాయని తెలిపారు.

## 11వేల కోట్ల ఎఫ్‌పిఐ పెట్టుబడులు

**ముంబయి, జనవరి 2:** మరోసారి అంతర్జాతీయంగా కరోనా ఆందోళనలు మొదలవడంతో విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు సానుకూలంగా మారుతున్నారు. దీంతో గతేడాది డిసెంబరు నెలలో విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు రూ.11,119కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఇది వరుసగా రెండవనెల ఎఫ్‌పిఐల సానుకూల పెట్టుబడులు నమోదయ్యాయని గణాంకాలు పేర్కొన్నాయి. స్టాక్ మార్కెట్లు ఒత్తిడిలో ఉండడం, అంతర్జాతీయ మరోసారి కరోనా భయాలు ఉన్నప్పటికీ ఎఫ్‌పిఐలు భారీ మార్కెట్లపైవిశ్వాసాన్ని కొనసాగించారని మార్నింగ్ స్టార్ ఇండియా రీ సెర్చ్ మేనేజర్ హిమాన్షు శ్రీవాస్తవ అన్నారు. అదే సమయంలో భారత మార్కెట్లు జీవితకాల గరిష్టాలకు తాకడంతో చాలా మంది ఇన్వెస్టర్లకు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారని, దాని వల్ల పెట్టుబడులు తగ్గాయని హిమాన్షు అభిప్రాయపడ్డారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, 2022 యేడాది మొత్తం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముడి చమురు ధరలు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీరేట్ల పెంపు వంటి పరిణామాల మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీ మార్కెట్లలో రూ.1.21 లక్షల కోట్ల విలువైన నిధులను వెనక్కి తీసుకున్నారు.

# కొత్త యేడాదిలో లాభాల బోణి

**ముంబై, జనవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త సంవత్సరంలో తొలి ట్రేడింగ్ సెషన్‌ను లాభాలతో ముగించాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ఇంట్రాడేలో గరిష్టానికి చేరుకున్నాయి.



మెటల్, మౌలిక రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు జీఎస్‌టీ వసూళ్లు పెరగడం, 2022లో వాహనవిక్రయాలు రికార్డుస్థాయికి చేరడం, ఆదివిధంగా పిఎంఐ 13 నెలల గరిష్టానికి చేరడం వంటి అంశాలు కూడా మార్కెట్లకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 327.05 పాయింట్లు పెరిగి 61,167.79 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.15 పాయింట్లు పెరిగి 18,197.45 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకం రూపాయి విలువ రూ.82.75 వద్ద స్థిరపడింది. టాటాస్టీల్, టాటా మోటార్స్, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండ ట్రీస్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, టైటాన్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా, హిందుస్థాన్‌యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టాటా స్టీల్ షేర్లు సోమవారం 5.73శాతం పెరిగి 119.10 రూపాయల వద్ద నిలిచింది. వార్షిక ప్రాతిపదికన 2022లో టాటా మోటార్స్ విక్రయాల్లో 10 శాతం వృద్ధి నమోదైంది. ఈ నేపథ్యంలో సంస్థ షేర్లు లాభపడ్డాయి.

# పెరిగిన యుపిఐ లావాదేవీలు!

**న్యూఢిల్లీ, జనవరి 2:** యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ)లావాదేవీలు గత నెల రికార్డుస్థాయిలో నమోదయ్యాయి. 2022 యేడాదికి చివరి డిసెంబర్ నెలలో మొత్తం 782 కోట్ల లావాదేవీలు జరిగాయని, వాటి విలువ రూ.12.82 లక్షల కోట్లుగా ఉన్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) ఒక ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు నవంబర్ కంటే గత నెల లావాదేవీలు 7.12 శాతం, విలువపరంగా 7.73శాతం పెరిగాయని ఎన్‌పిసిఐ తెలిపింది. వార్షిక ప్రాతిపదికన లావాదేవీల సంఖ్యలో 71శాతం, విలువ 55శాతం పెరిగింది. గతరెండేళ్ల నుంచి యుపిఐ లావాదేవీలు గణనీయంగా పెరుగుతున్నాయి. కరోనా మహమ్మారి కారణంగా మధ్యలో కొన్ని నెలలు మినహాయిస్తే ప్రతినెలా వృద్ధి నమోదవుతూనే ఉంది. 2022 కేలండర్ యేడాదిలో మొత్తం 7,400 కోట్ల యుపిఐ లావాదేవీలు జర్గగా, వాటి విలువ రూ.125.94 లక్షల కోట్లని ఎన్‌పిసిఐ పేర్కొంది. అంతకుముందు 2021లో 3800 కోట్ల లావాదేవీలు నమోదవగా, విలువపరంగా రూ.71.54 లక్షల కోట్లు. అంటే ఒక యేడాది యుపిఐ లావాదేవీలు 90శాతానికిపైగా పెరిగాయి. విలువపరంగా 76శాతం పెరగడం విశేషం.





# ఝున్‌ఝున్‌వాలా షేర్లు రికార్డుల మోత

**ముంబై, జనవరి 2:** దివంగత ప్రఖ్యాత ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా షేర్లు ఆయన లేకున్నా సంచలనాలను సృష్టిస్తూనే ఉన్నాయి. గడచిన కొన్ని త్రైమాసికాలుగా దేశంలోని ప్రభుత్వ బ్యాంకులు మంచి లాభాలను ఆర్జించాయి దీంతో వాటా షేర్లు విలువ పెరిగి ఇన్వెస్టర్లకు సంపదను అందించాయి. ఈ క్రమంలోనే కెనరా బ్యాంకు కూడా మంచి రాబడులను అందించింది. 6 నెలలుగా 80శాతం పెరిగిన స్టాక్ సోమవారం సరికొత్త గరిష్టానికి చేరి దాదాపు 2శాతం పెరిగి రూ.340.40కి చేరింది. కెనరా బ్యాంకు షేర్లు దాదాపు 5యేళ్ల గరిష్టానికి చేరింది. ప్రస్తుతం బ్యాంకు



బ్యాంకు షేర్లు రానున్న కాలంలో రూ.380 వరకు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

యేడాది కనిష్ట ధర రూ.171.75వద్ద ఉంది. కెనరా రూ.315 స్థాయి షేర్ల కొనుగోలుకు ఉత్తమమైనదని వారు అభిప్రాయపడుతున్నారు. స్టాక్ ధర రూ.370-380 స్థాయికి వెళ్లవచ్చని జిసిఎల్ సెక్యూరిటీస్‌కు చెందిన రవిసింఘాల్ తెలిపారు. ఇది మార్చి 2023 చివరి నాటికి ఇన్వెస్టర్లకు రెండంకెల రాబడిని అందించగలదని ఆయన అన్నారు. పైగా రూ.297 ను స్టాప్ లాస్‌గా ఉంచుకోవాలని సూచించారు. జులై-సెప్టెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించిన షేర్‌హోల్డింగ్ సరళి ప్రకారం, వెటరన్ ఇన్వెస్టర్ రాకేష్ ఝున్‌ఝున్‌వాలా కెనరా బ్యాంకులో 2,68,47,400 షేర్లు లేదా 1.48శాతం వాటాను కలిగి ఉన్నారు. అక్టోబరు-డిసెంబరు 2022 త్రైమాసికానికి సంబంధించిన కెనరా బ్యాంకు షేర్ హోల్డింగ్ విధానం ఇంకా రాలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.